
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



చిత్తూరు

ఆదివారం, 6 ఆగస్టు 2017 | 16

అతివేగానికి బలైపోయిన నలుగురు స్పెయిన్ వాసులు

ఈడిగపల్లె దర్గా వద్ద టెంపోను ఢీకొట్టిన స్పేర్ పార్ట్స్ కంటైనర్

- గాయపడ్డ 9మంది విదేశీయులకు బెంగళూరు కొలంబియాలో చికిత్సలు
- సహాయక కార్యక్రమాలపై సీఎం వాకబు

పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటు సేవా కార్యక్రమాల పరిశీలనార్థం వచ్చిన స్పెయిన్ దేశీయుల యాత్ర విషాదాంతమైంది. అనంతపురం ఆర్డీటీ సేవా కార్యక్రమాలను పరిశీలించి పుదుచ్చేరి సైట్‌సీయింగుకు మినీబస్సులో వెళుతున్న విదేశీయులబృందంలో నలుగురిని రోడ్డుప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. మరో తొమ్మిదిమంది బెంగళూరు కొలంబియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రమాద కారకుడైన కంటైనర్ డ్రైవర్ పారిపోగా మినీబస్సు డ్రైవర్ సంఘటనా స్థలిలోనే ప్రాణాలు విడిచాడు.

వివరాలు మెయిన్‌లో

విహారయాత్రలో విషాదం



ప్రమాదస్థలంలో స్పెయిన్ దేశీయుల అవస్థలు



కాలేనాయక్ అరెస్టు

- టపాసుల అక్రమ తయారీ కేసులో భార్య సహా పట్టుబడ్డ ప్రధాన నిందితుడు
- రౌడీషీట్ ఓపెన్ చేయనున్నట్లు ప్రకటించిన ఏఎస్పీ స్వామి
- మరికొందరిపైనా కేసు నమోదు

3


తండ్రితో షకీర్

వివరాలు మెయిన్‌లో

ఆరేళ్ల కిందట చెన్నైలో తప్పిపోయిన పలమనేరు కుర్రాడు షకీర్ శనివారం అమ్మానాన్నల చెంతకు చేరాడు.బళ్లారిలోని బుద్ధిమాంద్య బాల మందిరంలో ఆశ్రయం పొందుతోన్న షకీర్‌కు ఆధార్‌కార్డు తీసే ప్రయత్నంలో అసలు వివరాలు లభించడంతో కుటుంబసభ్యుల చెంతకు చేర్చారు.

ఆరేళ్ల తరువాత అమ్మఒడికి!

కన్నవారి వద్దకు చేర్చిన ఆధార్ వివరాలు



శ్రీవారిపై నమ్మకమే నా సక్సెస్ సీక్రెట్

తెలుగు సంస్కృతికి సినీ సొబగు లద్దిన కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్‌కు తిరుపతిలో శనివారం ఘన సత్కారాలు జరిగాయి.

16

ఎక్కడో పుట్టి.. ఇక్కడ తనువు చాలించి

- పుంగనూరులో అసువులుబాసిన స్పెయిన్ వాసులు
- సందర్శనలు పూర్తికాకనే తీరని లోకాలకు
- అందరి స్పందన అభినందనీయమే



ప్రమాదంలో దెబ్బతిన్న వ్యాన్ లో మృతదేహాలు




రోడ్డుపై పడివున్న మృతదేహాలు



పుంగనూరు: మనదేశంలో నిర్వహించే సేవా కార్యక్రమాలతో పాటు పుణ్యక్షేత్రాలను దర్శించాలని ఎంతో ఆశగా వచ్చిన విదేశీయులను రోడ్డుప్రమాద రూపంలో మృత్యువు కబళించింది.ఈ నెల 1వ తేదీ ఇండియాకు స్పెయిన్ దేశానికి చెందిన ఫెరోజ్ మోరినా వీసెంటే ఆధ్వర్యంలో 13మంది వచ్చారు. అనంతపురం జిల్లా బత్తలపల్లెలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్యశాలలను, విద్యాలయాలను, వికలాంగులకు విద్యా, వైద్య వసతులను, పేద ప్రజలను ఆదుకోవడానికి సంస్థ చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. శుక్రవారం రాత్రి ఆర్డీటీ కార్యాలయంలో బస చేసిన విదేశీ బృందం అనంతపురంలో ట్రావెల్ టెంపోను అద్దెకు తీసుకుని శనివారం తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో పుదుచ్చేరికి పయనమయ్యారు.మదనపల్లె దాటగానే పుంగనూరు మండలం ఈడిగపల్లె సమీపంలోని దర్గా(యాతాలవంక) మలుపు వద్దకు రాగానే కంటైనర్ లారీ వేగంగా వచ్చి ఢీ కొంది.మలుపుతో పాటు రోడ్డుకిరువైపులా చెట్లుండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం ప్రమాద కారణమైంది. చెన్నై నుంచి ముంబై వెళ్తున్న కంటైనర్ అతి వేగంతో వస్తూ మలుపులో కట్ చేయలేక రోడ్డుకు కుడివైపు వెళ్లబోయి ఎదురుగా వస్తున్న టెంపో ట్రావెలర్‌ను ఢీ కొనడంతో ఘోర ప్రమాదం సంభవిం చింది.ఈ ప్రమాదంలో వాహనం నుజ్జునుజ్జు కావడంతో టెంపో ట్రావెలర్ తలుపులు లాక్ అయిపోయాయి.విదేశీయుల్లో కొందరు తీవ్రంగా గాయపడి సీట్లలోనే చెల్లాచెదరుగా పడి ఇరుక్కుపోయారు. మరికొందరు అపస్మారక స్థితిలోకి చేరుకోగా ఇద్దరు విదేశీయులు,టెంపో డ్రైవర్ తీవ్ర రక్తస్రావంతో దుర్మరణం పాలయ్యారు. ప్రమాదస్థలంలో దర్గా ఎదురుగా విద్యుత్ స్తంభం ఉండడంతో టెంపో స్తంభానికి ఆనుకుని ఆగిపోయింది. స్తంభం లేకపోయి ఉంటే వాహనాన్ని ఢీ కొన్న వేగానికి ట్రావెల్ టెంపో పక్కనే లోతుగా ఉన్న పొలంలోకి బోల్తాపడి మరింత ఘోరం జరిగేదని భావిస్తున్నారు. కంటైనర్ భారీగా ఉండటంతో వేగం నియంత్రించి కట్ చేయలేక టెంపోను ఢీకొనడం వల్ల లారీ కుడివైపు దెబ్బతింది. ప్రమాదం జరగ్గానే కంటైనర్ డ్రైవర్ పరారయ్యాడు. పెద్దగా శబ్దం రావడంతో యాతాలవంక, ఈడిగపల్లె ప్రాంతాలవారితో బాటు పొలాల్లోని రైతులు, కూలీలు సంఘటనా స్థలానికి పరుగులుతీశారు.టెంపో నుంచి రక్తం రోడ్డుపై కారుతుండడం గమనించి వాహనంలోని క్షతగాత్రులను కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించారు.అయితే తలుపులు తెరుచుకోలేదు. ప్రమాద సమాచారమందుకుని పుంగనూరు సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ హరిప్రసాద్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. టెంపోపైనున్న లగేజీని కిందకు దించి భద్రపరిచారు. గునపాలు, రాడ్లతో స్థానికులతో కలసి పోలీసులు టెంపో అద్దాలను, టాప్, డోర్లను బద్దలకొట్టి క్షతగాత్రులను బయటకు తీశారు. 108, పోలీసు వాహనాల్లో చికిత్స నిమిత్తం మదనపల్లె ఏరియా ఆస్పత్రికి తరలించారు.అనంతపురానికి చెందిన టెంపో డ్రైవర్ సాదిక్‌అలీ(40)తో పాటు స్పెయిన్‌కు చెందిన ఇద్దరు వ్యాన్ లోనే చనిపోయారు. ముగ్గురి మృతదేహాలను పుంగనూరు వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులను మదనపల్లెకు తరలించగా అక్కడి వైద్యశాలలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు.మృతుల్లో స్పెయిన్ కు చెందిన మహిళలు లోఫెజ్‌నె వోరో మరియా నైవ్స్(62), మొరాన్ మొలినిల్లో జోస్ఫా(65), ఇద్దరు పురుషులు ఫెరజ్ మరోనా విసెంట్(50), ఫెడ్‌రోసా గిజోన్ ఫ్రాంచిస్కో(31)వున్నారు. ప్రమాద విషయాన్ని కలెక్టర్ ప్రద్యుమ్న,ఎస్పీ రాజశేఖరబాబుల దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. అలాగే అమరావతిలో ఉన్న సీఎం చంద్రబాబుకు ప్రమాద విషయం తెలియగానే యుద్ధప్రాతిపదికన సహాయక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించారు.దీంతో ఆయన పూతలపట్టు, తిరుపతి పర్యటనలను రద్దు చేసుకుని హుటాహుటిన ఈడిగపల్లె చేరుకున్నారు. అప్పటికే ఎస్పీ రాజశేఖరబాబు, డీఎస్పీలు శంకర్, నారాయణస్వామిరెడ్డి, పలువురు ఎస్ఐలు సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్ కావడంతో మదనపల్లె, చిత్తూరు మార్గంలో పలు వాహనాలు ఆగిపోయాయి. పోలీసులు ఎక్సకవేటర్ సాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రమాద వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని సీఎం ఆదేశించడంతో వారిని బెంగళూరు కొలంబియో వైద్యశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వ ఉన్నతాధికారులతో, ఆర్డీటీ అధికారులతో, స్పెయిన్ ఎంబసీ అధికారులతో కలెక్టర్ ప్రద్యుమ్న చర్చించారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అనుమతి దొరికేవరకూ బెంగళూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మృతదేహాలను భద్రపరిచేందుకు చర్యలు తీసుకున్నారు.కాగా ప్రమాద ప్రాంతాన్ని మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తినాని, డీఎస్పీలు నారాయణస్వామిరెడ్డి, శంకర్, శ్రీకాంత్, డీటీసీ ప్రతాప్, ఎంవీఐ రామబ్రహ్మం, రాజగోపాల్, బీజేపీ నాయకుడు అయూబ్‌ఖాన్, బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, సీఐలు చంద్రశేఖర్, రవీంద్ర, మురళి, సురేంద్రరెడ్డి, నిరంజన్‌కుమార్, శ్రీధర్‌నాయుడు తదితరులు సందర్శించడంతో పాటు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



ప్రమాదానికి కారణమైన కంటైనర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

మదనపల్లెలో మృతదేహాలకు పోస్టుమార్టం

బెంగళూరుకు క్షతగాత్రుల తరలింపు



మృతదేహాలను వాహనంలోకి ఎక్కిస్తున్న పోలీసులు

మదనపల్లె అర్బన్: మదనపల్లె-పుంగనూరు మార్గంలోని యాతాలవంక వద్ద శనివారం జరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో మృతి చెందిన ఐదుగురి శవాలకు మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి గురైన టెంపో ట్రావెలర్‌లో డ్రైవర్‌తో కలిపి 13మంది ఉండగా అందులో డ్రైవర్‌తో కలిపి ఐదుగురు మృత్యువాత పడ్డారు. సంఘటనా స్థలంలో ముగ్గురు మృతి చెందగా గాయపడిన ఎనిమిది మందిని 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు వదిలారు. ప్రమాద సమాచారం అందుకున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి, డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి హుటాహుటీన ఆసుపత్రికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. దీంతో డీఎస్పీ తమ సిబ్బందితో కలసి ప్రత్యేక అంబులెన్స్ వాహనాల్లో బాధితులిద్దరిని బెంగళూరు ఏషియన్ కొలంబియో ఆసుపత్రికి రెఫర్ చేశారు. మిగిలిన ఆరుగురిని ఇతర ఆసుపత్రుల్లో చేర్పించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖరబాబులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనంతరం ఘటనపై సిబ్బందిని విచారించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా బత్తలపల్లెలోని రూరల్ డెవలెఫ్‌మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ)ను సందర్శించేందుకు వచ్చి..తిరుగు ప్రయాణంలో నలుగురు స్పెయిన్ దేశస్థులు, ఒక టెంపో ట్రావెలర్ డ్రైవర్ మృతిచెందడం బాధాకరమన్నారు. ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. రోడ్డు వెడల్పుగా ఉన్నా..ఘటన చోటు చేసుకోవడం దారుణమని ఆయన సానుభూతి వ్యక్తం చేశారు.




గాయపడిన బాధితులు



ఆర్డీటీ సిబ్బందితో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

అతివేగంతోనే ప్రమాదం

ఎస్పీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ అతివేగం వల్లే ప్రమాదం జరిగిందని చెప్పారు. జిల్లాలో వందకు పైగా ప్రమాదకర మలుపులు, డేంజర్ జోన్లు ఉన్నాయన్నారు. ప్రతిచోటా హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా..వాహనదారులకు కనీస అవగాహన లేక రోడ్డుప్రమాదాలకు గురవుతున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు వేగం తగ్గించే డ్రైవ్ చేయాలని, అతివేగం అనర్థానికి చేటన్నారు.

పోస్టుమార్టానికి వీడియోకవరేజి

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన వారి మృతదేహాలకు ప్రత్యేక వైద్యబృందం, పోలీస్, రెవెన్యూ అధికారులతో పాటు వీడియో సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించాలని కలెక్టర్, ఎస్పీలు కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అయితే పుంగనూరు ఆసుపత్రిలో వసతులు, డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఆ మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డీఎస్పీ, నలుగురు సీఐలు, ఎస్ఐ, తహసీల్దార్, ఐదుగురు ఆర్ఐలు, ఐదుగురు వీఆర్వోలు, ఐదుగురు డాక్టర్లు, ఒక వీడియోమెన్ సమక్షంలో డాక్టర్లు ఐదు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం కదిరి నుంచి వచ్చిన ఆర్డీటీ సిబ్బంది మృతదేహాలను ప్రత్యేక అంబులెన్స్ వాహనాల్లో ఇక్కడి నుంచి అనంతపురం, బెంగళూరుకు తీసుకెళ్లారు.




విషమ పరిస్థితిలో వున్న స్పెయిన్ దేశస్థులు

తొలుత ఇబ్బందిపడ్డ డాక్టర్లు, అధికారులు...

గాయపడిన వారంతా స్పెయిన్ దేశస్థులు కావడంతో బాష తెలియక తొలుత డాక్టర్లు, అధికారులు ఇబ్బంది పడ్డారు. కాగా స్పెయిన్ దేశబాష అచ్చం ఇంగ్లీష్ కాకపోవడంతో పాటు బాషలో చాలా తేడా ఉండటంతో క్షతగాత్రులను పలుకరించి వారి పరిస్థితిని తెలుసుకునేందుకు అందరూ ఇబ్బంది పడాల్సి వచ్చింది. హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడినా వారికి ఏమాత్రం అర్థం కాలేదు. వారు మాట్లాడే బాష వీరికి అర్థం కాలేదు. కాగా సమాచారం అందిన వెంటనే ఆర్డీటీకి సంబంధించిన ఓ వ్యక్తి హుటాహుటీన ఆసుపత్రికి చేరుకోవడంతో అతని ద్వారా అందరూ విషయాన్ని తెలుసుకున్నారు. అంత వరకూ అందరికీ బాష కష్టాలు తప్పలేదు.

మృతదేహాలను పరిశీలించిన ప్రజా ప్రతినిధులు...

సమాచారం అందిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషా, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కాటకొండ గుర్రప్పనాయుడు, కిసాన్ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి చల్లపల్లె నరసింహారెడ్డి, నాయకులు బొమ్మనచెరువు శ్రీరాములు, కె.మల్లికార్జున నాయుడు, రాటకొండ మధుబాబు, లయన్స్ భాస్కర్ నాయుడు తదితరులు ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు.

టపాకాయల అక్రమ తయారీదారు కాలేనాయక్ అరెస్టు

ఆయన భార్య జ్యోతి కూడా ● మరికొందరిపైనా కేసు నమోదు


కాలేనాయక్ అరెస్టు చూపుతున్న ఏఎస్పీ ఎం.వి.స్వామి తదితరులు

తిరుపతి (నేరవిభాగం): తిరుపతి సమీపంలో టపాకాయల అక్రమ తయారీ గోడౌX పేలి ఇద్దరు బాలకార్మికులు మృతిచెందిన ఘటనలో తయారీదారు కాలేనాయక్,ఆయన భార్య జ్యోతిని శనివారం అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. ఆటోనగర్‌లోని తల్లిదండ్రుల ఇంటికి కాలేనాయక్ వచ్చాడనే సమాచారంతో అక్కడకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు.అక్రమంగా టపాకాయల తయారీతో పాటు చట్టవిరుద్ధంగా బాలకార్మికులతో పని చేయించి,చివరకు వారి మృతికి వీరు కారణమయ్యారు. తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషX లో ఏఎస్పీ ఎంవీ స్వామి ఈ వివరాలను మీడియాకు వివరించారు. ఆయన చెప్పిన ప్రకారం.. తిరుచానూరు పరిధిలోని వినాయకపురంలో ఉంటున్న ఎం.శ్రీనివాసులు అలియాస్ రఘు అలియాస్ కల్‌నాయక్, ఆయన భార్య జ్యోతి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎన్నో ఏళ్లుగా బాణసంచా తయారీ చేస్తున్నారు. మిట్టగాంధీపురం సమీపంలోని పద్మావతి నగర్‌లో శేషయ్యకు చెందిన షెడ్డును అద్దెకు తీసుకుని అక్రమంగా బాణాసంచా తయారు చేస్తున్నారు. బాల కార్మికులను నియమించుకుని వారితో బాణాసంచా తయారు చేయించేవారు. గతనెల 30వ తేది రాత్రి 7 గంటల సమయంలో రాజీవ్‌గాధీకాలనీకి చెందిన పి.శివయ్య కుమారుడు మంజునాథ్(13), తిమ్మినాయుడుపాళెం శాంతినగర్‌కు చెందిన సుధాకర్ కుమారుడు ఎస్.మణికంఠ(16)తోపాటు ఎ.ధనలక్ష్మి, కాలేనాయక్ భార్య జ్యోతి ఆ ప్రదేశానికి చేరుకున్నారు. ఈ క్రమంలో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో మంజునాథ్, మణికంఠ అక్కడికక్కడే మృతిచెందగా ధనలక్ష్మి తీవ్రంగా గాయపడింది. దీనిపై అలిపిరి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా తయారు చేయడమే కాకుండా చిన్నారులను పనిలో పెట్టుకోవడం, చివరకు వారికి మృతికి కాలేనాయక్ దంపతుల నిర్లక్ష్యమే కారణమని అదనపు ఎస్పీ స్వామి తెలిపారు. బాణసంచా తయారీకి అవసరమైన నల్లమందును శివకాశినుంచి తెప్పించుకుని అక్రమంగా తయారు చేసేవారన్నారు. ఘటనా స్థలంలో దొరికిన వాటిలో నాటుబాంబులు లేవని, బాణసంచా తయారీకి వాడే మందుగుండు మాత్రమే ఉందన్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులతోపాటు షెడ్డును అద్దెకిచ్చిన శేషయ్య, సుబ్బారెడ్డి, బాణసంచా తయారీ, అమ్మకాల్లో సహకరిస్తున్న బాబు (తిరుపతి), స్వాములు (నెల్లూరు), పుత్తూరుకు చెందిన బాయ్, కిశోర్ (చిత్తూరు)పై పేలుడు పదార్థాల నిరోధక చట్టం, బాలకార్మికుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కాలేనాయక్‌పై ఇప్పటికే మూడు కేసులున్న నేపథ్యంలో రౌడీషీట్ ఓపెన్ చేయనున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు నిందితుడి నుంచి నష్టపరిహారాన్ని అందించడంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య, అలిపిరి, తిరుచానూరు సీఐలు శ్రీనివాసులు, సురేంద్రనాయుడు, అలిపిరి ఎస్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో 9 నెలల శిక్షణను పూర్తి చేయండి

కొత్త కానిస్టేబుళ్లకు ఎస్పీ పిలుపు


కానిస్టేబుల్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు టౌన్: కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు 9 నెలల శిక్షణ కాలాన్ని క్రమశిక్షణతో పూర్తి చేయాలని ఎస్పీ రాజశేఖర్ బాబు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లకు ఆయన నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో టీచర్ల నియామకం తప్ప ఏ ప్రభుత్వ శాఖలు రిక్రూట్‌మెంట్లు నిర్వహించడం లేదని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పోలీసు శాఖకు ఎంపికవడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరు నిజాయతీతో పనిచేయాలనీ, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా, మొత్తం 184 మంది కానిస్టేబుళ్లుగా ఎంపిక కాగా, కార్యక్రమానికి 138 మంది హాజరయ్యారు. పలు కారణాలతో ముందస్తు అనుమతి తీసుకుని గైర్హాజరైన అభ్యర్థులకు త్వరలో శిక్షణకు పంపనున్నారు. కాగా, నూతనంగా ఎంపికైన 138 మంది కానిస్టేబుల్ అభ్యర్థులను 9 నెలల శిక్షణ కోసం నాలుగు జిల్లాలకు తరలించారు. వీరిలో 47 మంది సివిల్ కానిస్టేబుళ్లు నెల్లూరుకు, 34 మంది మహిళా కానిస్టేబుళ్లు ఒంగోలుకు, 43 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు కర్నూలుకు, 14 మంది మహిళా ఏఆర్ కానిస్టేబుళ్లు రాజమండ్రికి శనివారం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ రాధాకృష్ణ, ఆర్ఐ మహాలిన్‌బాషా, సెక్షన్ ఇన్‌చార్జి సెల్వం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో బిడ్డను వదిలేసిన

తల్లిదండ్రుల అరెస్టు

తిరుమల: అనారోగ్యంతో ఉన్నాడనే కారణంతో ఏడాదిన్నర వయసున్న బిడ్డను తిరుమలలో వదిలిపెట్టి వెళ్లిన తల్లిదండ్రులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గత నెల 30వ తేదీన తిరుమలలోని డీఎన్‌బీ షెడ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు బిడ్డను వదిలిపెట్టి వెళ్లిన విషయం తెలిసిందే. టీవీల్లో ఈ వార్తను చూసిన బిడ్డ అమ్మమ్మ సుమతి మరుసటిరోజు తిరుమల వచ్చింది. ఆ బిడ్డ తన మనవడేనని, తన కుమార్తె చనిపోయాక తానే పెంచుతున్నట్లు చెప్పింది. 15 రోజుల కిందట తమిళనాడులోని వేలూరు జిల్లా పనకంటికి చెందిన అల్లుడు అరుల్‌కు అప్పగించనట్టు పోలీసులకు తెలిపింది. ఈ మేరకు అప్పట్లో అరుల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టారు.శుక్రవారం రాత్రి బిడ్డ తండ్రి అరుల్, తల్లి జయంతిని తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి సీఐ వెంకటరవి మీడియాతో మాట్లాడుతూ.. ఇష్టంలేని వివాహం చేసుకుందనే కారణంతో జయంతి తల్లి సుమతి తన కుమార్తె చనిపోయిందని పోలీసులకు చెప్పిందన్నారు. తమ విచారణలో తల్లి చనిపోలేదని తేలిందన్నారు. బిడ్డపుట్టినప్పటి నుంచి అమ్మమ్మ సుమతినే పెంచుతోందని ఆయన చెప్పారు. ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో 20 రోజుల కిందట అల్లుడు, కుమార్తెకు బిడ్డ రోహిత్‌ను అప్పగించి వచ్చేసిందన్నారు. అనారోగ్యంతో ఉన్న బిడ్డకు చికిత్స అందించలేక అరుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వచ్చి బిడ్డను వదిలేసి వెళ్లారన్నారు. ఈ దృశ్యాలను సీసీ కెమెరాల ఫుటేజ్ ద్వారా పరిశీలించిన పోలీసులు అసలు విషయాన్ని పసిగట్టారు. కన్నబిడ్డను విడిచిపెట్టి వెళ్లినకారణంతో సెక్షX 317 ప్రకారం 12 ఏళ్లలోపు బిడ్డను పెంచాల్సిన వారు వదిలిపెట్టి వెళ్తే నేరం కాబట్టి అరెస్టు చేశారు.

ఏనుగుల దాడిలో తోటల ధ్వంసం

- రూ.2 లక్షలకు పైగా నష్టం
- టమోటా, మామిడి, కొబ్బరి, అరటి రైతుల ఆవేదన
- దాడులను అడ్డుకోలేని కందకాలు





ఏనుగుల దాడిలో నష్టపోయిన టమోటా, అరటి తోటలను చూపుతున్న రైతులు - కందకాల తవ్వకంలో అడ్డుపడుతున్న బండ

పలమనేరు : పలమనేరు మండలంలో నెల రోజులుగా ఏనుగుల దాడులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అటవీ సరిహద్దు గ్రామాల రైతులు పండించిన పంట పొలాలపై నిత్యం ఏనుగులు దాడులు చేసి పంటలను నాశనం చేస్తున్నాయి.శుక్రవారం రాత్రి సముద్రపల్లె, మొసళ్ల మడుగు గ్రామాల్లో టమోటా, మామిడి, అరటి, కొబ్బరి, చెరకు తోటలను ఏనుగులు నేలమట్టం చేశాయి. దీంతో దాదాపు రూ.2 లక్షలకు పైగా పంట నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్రపల్లెలో 1.5 ఎకరాల్లో కోత కొచ్చిన టమోటా పంటను, ఏనుగులు పూర్తి ధ్వంసం చేశాయని మహిళా రైతు ఊర్మిల తెలిపారు. మూడు కొబ్బరి చెట్లు, ఎనిమిది మామిడి చెటు నాశనం చేశాయి. మొసళ్ళమడుగు గ్రామంలో తొమ్మిది ఏనుగుల గుంపు ఉమాపతి నాయుడుకు చెందిన 34 మామిడి చెట్లు, తొమ్మిది కొబ్బరి చెట్లు ధ్వంసం చేశాయి.మురగేష్ లకు చెందిన అరఎకర అరటి, 25 మామిడి చెట్లు, సామ్రోజుకు చెందిన అరఎకరా చెరకు పంట, స్వామినాధX కు చెందిన బోరు పైపులను సైతం ధ్వంసం చేశాయి. పంట నష్టంపై అటవీ అధికారులకు ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు. కాగా ప్రభుత్వం తవ్విస్తున్న కందకాలు ఏనుగు దాడులను అరికట్టలేక పోతున్నాయని రైతులు వాపోతున్నారు. కందకాలు తవ్వకంలో పెద్ద పెద్ద బండరాళ్లు రావడంతో ఆ ప్రదేశాలను వదలి కందకాలు తవ్వుతున్నారు.కొన్నిచోట్ల కందకాలు ఒక అడుగు దిగేలోపే బండరాళ్లు రావడం జరుగుతోంది. ఇటువంటి ప్రదేశాల్లో ఏనుగులు సులభంగా అటవీ సరిహద్దులు దాటి పంట పొలాల్లోకి వస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించడంలో అటవీ శాఖ ఘోరంగా విఫలమైంది.

కాగా చేతికొచ్చిన పంటలు ఏనుగుల దాడులతో మట్టిపాలవడంతో రైతులు అప్పుల్లో మునుగుతున్నారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపైన ఏనుగుల దాడుల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ట్రాన్స్‌కో షిఫ్ట్ ఆపరేటర్ ఆత్మహత్య

రాజకీయ వేధింపులే కారణమా!


శ్రీనివాసులు (ఫైల్‌ఫొటో)

కేవీపల్లె: మండలంలోని గ్యారంపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ కంబళ్ల శ్రీనివాసులు(30) శనివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తుల కథనం మేరకు... మండలంలోని గ్యారంపల్లె పంచాయతీ కురవపల్లెకు చెందిన మాజీ ఎంపీటీసీ కంబళ్ల రామచంద్ర కుమారుడు శ్రీనివాసులు గత ఏడు సంవత్సరాలుగా విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రెండు వారాల క్రితం గ్రామంలో రాజకీయంగా ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ చోటు చేసుకుని ఎనిమిది మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణ సబ్‌స్టేషన్ వద్ద జరగడంతో షిఫ్ట్ ఆపరేటర్ శ్రీనివాసులును కేసులో సాక్ష్యం చెప్పాలంటూ ఒక వర్గం వారు ఒత్తిడి తెచ్చారు. మరొక వర్గం వారు కూడా అదే స్థాయిలో తమకు అనుకూలంగా చెప్పాలని ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఒక వర్గానికి చెందిన వారు అధికారులపై ఒత్తిడి తెచ్చి శ్రీనివాసులును శుక్రవారం విధులను తప్పించారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రి రామచంద్ర తనకు తెలిసిన నేతల ద్వారా అధికారులకు సిఫార్సు చేయించి శ్రీనివాసులను తిరిగి శనివారం విధుల్లో చేర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి లోనైన శ్రీనివాసులు శనివారం మధ్యాహ్నం తమ వ్యవసాయ పొలాల వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కాగా గ్రామంలో రాజకీయంగా నెలకొన్న వివాదాలు శ్రీనివాసులును బలిగొన్నాయని కొందరు అంటున్నారు. ఈవిషయమై పోలీసులను వివరణ కోరగా తమకెలాంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు.

వైభవంగా అర్జున తపస్సు

దామలచెరువు: దామలచెరువు పంచాయతీ మబ్బునాయనపల్లెలో మహాభారత యజ్ఞం నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా శనివారం అర్జున తపస్సు వైభవంగా నిర్వహించారు. మబ్బునేని చైతన్యకుమార్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్జున పాత్రధారి సాంబయ్య పద్యాలు పాడుతూ తపస్సుమాను ఎక్కారు. ఆయన విసిరిన విభూది, నిమ్మకాయల కోసం భక్తులు ఎగబడ్డారు. కార్యక్రమంలో ఉభయదారులు జి.నరసింహులు, విజయలక్ష్మి పాల్గొన్నారు.


తపస్సుమాను ఎక్కుతున్న సాంబయ్య

పిల్లలకు అర్థమయ్యేలా బోధించండి: ఆర్జేడీ


చిన్నారులతో ముచ్చటిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి

పాకాల: మండలంలోని నడింపల్లె దళితవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తెలుగు, ఆంగ్లంలో ప్రశ్నలడిగి పిల్లల నుంచి జవాబులు రాబట్టారు. పిల్లలకు అర్థమయ్యేలా సులభతర బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బాబ్జి, ఉపాధ్యాయులు ఉమాదేవి, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాకాల హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలకు రూ.లక్ష విరాళం


రూ.లక్ష విరాళం చెక్కును అందజేస్తున్న నామినేని రమేష్‌బాబు

పాకాల: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు స్థానిక న్యాకాలనీకి చెందిన లేట్ నామినేని రామయ్య నాయుడు కుమారులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నామినేని రవీంద్ర నాయుడు, నామినేని రాజేంద్ర నాయుడు, నామినేని రాజశేఖర్‌నాయుడు తరపున నామినేని రమేష్‌బాబు ఉత్సవ నిర్వహణ కమిటీకి ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. పాఠశాల వందేళ్ల పండుగను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటీ కార్యదర్శి పి.రాజేంద్ర నాయుడు, ట్రెజరర్ దర్యాచంద్, సభ్యులు ఎన్.నారాయణరెడ్డి, ఆలం శ్రీనివాసులు నాయుడు, హెచX ఎం కె.చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

250 మంది లబ్ధిదారులకు రూ.18.59 కోట్ల నిధులు

గంగాధరనెల్లూరు: ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద మండలంలోని 256 ఇళ్లకు సంబంధించి రూ.18.59 కోట్ల నిధులను లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లు హౌసింగ్ ఏఈ వెంకటరమణ తెలిపారు. శనివారం మండల హౌసింగ్ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2016-17 ఆర్థిక సంవత్సరానికి మండలానికి 267 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొత్తగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించామన్నారు. మండలంలో 78 మంది పనులు పూర్తి చేయగా రూ.3.54 కోట్లు, రూఫ్‌లెవల్ స్థాయిలోని 21 మంది కి రూ.11.99 కోట్లు, బేస్‌మెంట్ లెవల్ స్థాయిలో పూర్తయిన 150 మంది ఖాతాలకు రూ.3.06 కోట్ల నిధులను జమ చేశామని చెప్పారు. వీటిలో 11 మంది పనులు ప్రారంభించలేదనీ, ఆ ఇళ్ల ను రద్దు చేసి కొత్తవారికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం కింద నలుగురికి కొత్తగా ఇళ్లు మంజూరు కాగా, ఒకరు ఇంటి నిర్మాణం పూర్తి చేశారని పేర్కొన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 300 ఇళ్లు, 2018-19 ఆర్థిక సంవత్సరానికి 300 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. త్వరలో లబ్ధిదారులతో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఏఈ వివరించారు.

చంద్రబాబుపై జగన్ విమర్శలు దారుణం

పాకాల: ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ విమర్శలు తగవంటూ శనివారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని విమర్శించడం ప్రతిపక్ష నేతకు తగదన్నారు. అయితే అభివృద్ధికి సహకరించాల్సిన జగనX నోటికొచ్చినట్లు మాట్లాడుతూ ఫ్యాక్షనిజాన్ని ప్రదర్శించడం సబబుకాదన్నారు. ఇకనైనా ఆయన నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు వద్ద జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సురేష్ చౌదరి, టీడీపీ మండల కన్వీనర్ ఎం.వెంకటేష్‌బాబు, నాయకులు ఫల్గుణకుమార్, నంగా నరేష్ రెడ్డి, బొల్లినేని విశ్వనాథరావు, ఎం.వెంకటాద్రిబాబు, కనకరాజ్, ఎం.కిశోర్, డి.మోహన్ నాయుడు, డి.కాళప్ప, దైవసహాయం, సి.విజయలక్ష్మి, రావిళ్ల మోహన్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.


పూతలపట్టులో జగన్ దిష్టిబొమ్మ దహనం

పూతలపట్టులో: ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు జగన్ ఓ బచ్చా అని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి విమర్శించారు. సీఎంపై ప్రతిపక్ష నేత అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద టీడీపీ నాయకులు జగనX దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు వీణ, శాంతమ్మ, సర్పంచ్ ఇందిర, సింగిల్‌విండో అధ్యక్షులు కాంతారావు, ఇంద్రసేన నాయుడు, నాయకులు దొరబాబు చౌదరి, మురళీ నాయుడు, ఆర్.ఎస్.బాబు, చిరంజీవి నాయుడు, చంద్రమౌళి, గణపతి నాయుడు, దేవేంద్రన్, ఏకాంబరం, గురుస్వామి, దాము, నాగయ్య, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.


పాకాలలో టీడీపీ నాయకుల ర్యాలీ

ఆదర్శనీయుడు నీల్స్‌హెన్రిక్

యాదమరి: ఆదర్శనీయుడు నీల్స్‌హెన్రిక్ అని దళవాయిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం కనకాచారి అన్నారు. శనివారం ప్రపంచ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీల్స్‌హెన్రిక్ జయంతిని ప్రపంచ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. చిన్నవయసులోనే ఆయన జఠిలమైన గణిత సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. కార్యక్రమంలో నరసింహులు, చాముండేశ్వరి, హిమబిందు, రెహనాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక శ్రీమంతాలు


శ్రీమంతాలు నిర్వహిస్తున్న టీచర్లు తదితరులు

యాదమరి: మండలంలోని దళవాయిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం విజయ మాట్లాడుతూ అన్న అమృతహస్తం పథకం కింద గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిమబిందు, చాముండేశ్వరి పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్
శ్మశానానికి స్థలం ఏర్పాటు

గుడిపాల: 'సమస్యల వలయంలో రామభద్రాపురం' శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. సర్పంచ్ అమరేంద్రబాబు ఆధ్వర్యంలో రామభద్రాపురం పంచాయతీ ముట్టుకూరుపల్లె వెళ్లారు. శ్మశానానికి అవసరమైన స్థలాన్ని పాపినాయుడు చెరువు వద్ద కేటాయించారు. అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'అన్న అమృతహస్తం' విజయవంతానికి సహకరించండి: సీడీపీవో

తవణంపల్లె: అంగనX వాడీ కేంద్రాల్లో అమలవుతున్న అన్న అమృతహస్తం పథక విజయవంతానికి సర్పంచX లు, కార్యదర్శులు సహకరించాలని బంగారుపాళ్యం సెక్టార్ సీడీపీవో నిర్మల కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడమే అన్నఅమృత హస్తం పథకం లక్ష్యమన్నారు. ఇందుకు అవసరమైన కూరగాయలు, వంటపాత్రలు, ప్లేట్లు తదితర వాటి కొనుగోలుకు రూ.5వేల పంచాయతీ నిధులు అందిస్తున్నట్లు చెప్పారు. అంగనX వాడీ కేంద్రాల్లో విద్యుతX , తాగునీటి సౌకర్యం ఏర్పాటు తప్పనిసన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సతీష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నిర్మల

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేంద్రరెడ్డి

పెనుమూరు: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో మెలగాలని ఎన్‌వీవీ విద్యాసంస్థల చైర్మన్ సురేంద్రరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలతో కూడిన విద్యాభ్యాసం చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ముందుకు సాగాలని కోరారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్వీ కళాశాల కరస్పాండెంట్ కేశవచౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	దర్శకుడు
దేవి	నిన్నుకోరి
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	మాయామాల్
విజయలక్ష్మి	గౌతమ్‌నంద
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	జబ్‌హ్యారీ మెట్ సెజల్(త)
ఆనంద్	దండుపాళ్యం-2

ప్రజా సంక్షేమానికి సీఎం కృషి

పూతలపట్టు: ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి చెప్పారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఆస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సభలో ఆమె మాట్లాడుతూ ఆర్థికలోటుతో ఉన్నా సీఎం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. ఉపాధి కల్పన కోసం అధికంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ వెంకట్రావు, ఎంపీపీలు వీణ, శాంతమ్మ, జడ్పీటీసీలు వనజ, లత, కళావతి, సర్పంచ్ ఇందిర, ఎంపీడీవోలు శ్రీదేవి, రవికుమార్, పారిజాతం, తహసీల్దార్లు సుధాకరయ్య, ప్రసాద్, నాయకులు శ్యామ్‌సుందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.


చెక్కును పంపిణీ చేస్తున్న లలితకుమారి తదితరులు

బెల్టుషాపు నిర్వాహకురాలి అరెస్టు

పాలసముద్రం: మండలంలోని కృష్ణజిమ్మాపురం పంచాయతీ కొండాలో శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపారు. ఇందులో భాగంగా బెల్టుషాపు నిర్వహిస్తున్న నారాయణరెడ్డి భార్య సంపూర్ణమ్మను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ లావణ్య పేర్కొన్నారు. ఉదయం పంచాయతీ పరిధిలో దాడులు జరిపినట్లు చెప్పారు. కొండాలో దాడులు జరిపి 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. బలిజకండ్రిగలోని పావని వైన్ షాపు నుంచి మద్యం సరఫరా అయినట్లు పేర్కొన్నారు. దీంతో మద్యం దుకాణ నిర్వాహకుడు, బెల్టు షాపు నడుపుతున్న సంపూర్ణమ్మపై కేసులు నమోదు చేసినట్లు ఆమె వివరించారు.



వాస్తవాలు మాట్లాడితే విమర్శలా?: జంగాలపల్లె

చిత్తూరు సిటీ: టీడీపీ అప్రజాస్వామిక విధానాలపై వాస్తవాలు మాట్లాడిన వైసీపీ అధినేత జగన్‌ను టీడీపీ నాయకులు విమర్శించడం తగదని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి జంగాలపల్లె శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరంలోని తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీకి రాజీనామా చేయించకుండానే 21 మంది వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు టీడీపీలో చేర్చుకున్నట్లు గుర్తుచేశారు. శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశాకే వైసీపీలో చేరినట్లు గుర్తుచేశారు. సమావేశంలో నాయకులు పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, గాయత్రీదేవి, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్ నాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సరదా.. సరదాగా!

విద్యార్థులతో ఆడిపాడిన విద్యాశాఖ ఆర్జేడీ

చిత్తూరు సిటీ: నిత్యం విధుల నిర్వహణలో బిజీగా ఉండే విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి శనివారం కాసేపు సరదాగా విద్యార్థులతో గడిపారు. వారిలో ఉత్సాహం నింపుతూ ఆటలాడించి, పాటలు పాడించారు. టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ పర్యవేక్షణకు ఆయన జిల్లా కేంద్రానికి వచ్చిన విషయం విదితమే. కాగా, స్థానిక పీసీఆర్ హైస్కూల్, లిటిల్‌ఫ్లవర్ స్కూల్ వెనుక ఉన్న బాలాజీ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. కౌన్సిలింగ్‌ను పర్యవేక్షిస్తున్న ఆయన శనివారం సాయంత్రం లిటిల్ ఫ్లవర్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. లోపలి వెళ్లి అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో సరదాగా మాట్లాడారు. మీలో పదోతరగతి చదువుతున్న వాళ్లంతా పక్కకు రండని పేర్కొన్నారు. అందరికీ ఆటల పోటీలను నిర్వహించి ఉత్సాహపరిచారు. విజేతలకు పెన్నులను బహుమతిగా అందజేశారు. అనంతరం అంత్యాక్షరి, దేశభక్తి గీతాలు, ఇంగ్లీషు పదాల చివరి అక్షరంతో పదాలు చెప్పడంటూ సందడి చేశారు. దాదాపు గంట పాటు పిల్లలతో గడిపిన ఆయన ఉపాధ్యాయులతో కలసి పాఠశాలలో వసతులు, బోధనపై ఆరా తీసారు. టెన్త్‌లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించి పీసీఆర్ హైస్కూల్‌కు చేరుకున్నారు.



విద్యార్థులతో ఆటలాడిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి

నేడు మదనపల్లెలో 'సంఘం శరణం గచ్ఛామి' ప్రదర్శన

చిత్తూరు, ఆంధ్రజ్యోతి: అంబేడ్కర్ జీవిత చరిత్రపై ఆదివారం మదనపల్లెలో 'సంఘం శరణం గచ్ఛామి' నాటకం నిర్వహిస్తున్నట్లు భారతీయ అంబేడ్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు ఆధునిక టెక్నాలజీ సాయంతో నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. మదనపల్లె మిషన్ కాంపౌండ్‌లో జరిగే కార్యక్రమం ఆదివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుందని వివరించారు. అంబేడ్కర్ జీవితాన్ని ప్రజలకు పరిచయం చేయాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కులవివక్ష దారుణంగా ఉన్న రోజుల్లో దేశం గర్వించేస్థాయికి ఎదిగిన అంబేడ్కర్ చరిత్రను అందరూ తెలుసుకోవాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు.

నేడు ఆధ్యాత్మిక సదస్సు

చిత్తూరు కల్చరల్: నగర గాంధీరోడ్డులోని గౌతమబుద్ధ పిరమిడ్ కేంద్రంలో ఆదివారం ధ్యానం విశ్వసాక్షితత్వం అన్న అంశంపై ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు కేంద్ర నిర్వాహకుడు గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. నగర పరిధిలోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి: సుబ్రి

చిత్తూరు రూరల్: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం కోరారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నెలవారీ ఆస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 11,287 మందికి పింఛన్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద 80 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, మరో 80 నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలనే ఆస్తుల పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. అనంతరం స్త్రీనిధి పథకం కింద 69 గ్రూపులకు రూ.66.18 లక్షలు, ఉద్యాన పథకాల కింద 36 మందికి రూ.36.05 లక్షలు, చంద్రన్న బీమా పథకం కింద ఆరుగురికి రూ.2 లక్షలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 63 మంది లబ్ధిదారులకు రూ.78.30 లక్షల చెక్కులను మేయర్, కమిషనర్ అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీపశ్రీ, జడ్పీటీసీ సుమతి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



చెక్కుల పంపిణీలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం తదితరులు

'విప్రో'కు విజయం విద్యార్థుల ఎంపిక

చిత్తూరు రూరల్: ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ 'విప్రో'కు నలుగురు విజయం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ కళాశాలలో ఇటీవల ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో కళాశాల విద్యార్థులు యశ్విని, చైతన్య, టిప్పుసుల్తాన్, హేమమాధురి ప్రతిభ చూపి విప్రో సంస్థకు ఎంపికైనట్లు విజయం అధినేత డాక్టర్ ఎం.తేజోమూర్తి తెలిపారు. విద్యార్థులకు రూ.రెండు లక్షల వార్షికాదాయం, బిట్స్‌పిలానిలో ఎంఎస్ ఉచితంగా చదివే అవకాశం ఉందన్నారు.



ఎంపికైన విద్యార్థులతో తేజోమూర్తి

మాజీ సైనికుల సంక్షేమానికి కృషి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని

చిత్తూరు రూరల్: మాజీ సైనికుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని హామీ ఇచ్చారు. శనివారం నగర విజయదుర్గ కళ్యాణ మండపంలో మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అన్నింటినీ వదలి సైనికులు దేశ సరిహద్దులో కాపలాగా ఉంటున్నట్లు గుర్తుచేశారు. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు హాయిగా ఉన్నారని చెప్పారు. మాజీ సైనికులు మాట్లాడుతూ చిత్తూరులో కూడా మిలటరీ క్యాంటిన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులకు ఇళ్లస్థలాలు మంజూరు చేసి, ఈఎస్ఐ తదితర వసతులను స్థానిక ఆస్పత్రుల్లో కల్పించాలని పేర్కొన్నారు.

వినీలకు ఆంధ్ర వర్సిటీ పీహెచ్‌డీ

చిత్తూరు సిటీ: నగర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు వినీల ఆంధ్ర యూనివర్సిటీ పీహెచ్‌డీ పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయశేఖరం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ ప్రొఫెసర్ రుషీకేశవరావు పర్యవేక్షణలో ఆమె 'ఫర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ ఫారిన్ బ్యాంక్స్ ఇన్ ఇండియా - ఎ స్టడీ ఆన్ సెలెక్ట్ బ్యాంక్స్' అన్న అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పొందిన వినీలను శనివారం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.



ర్యాంకులు సాధించేలా చదవాలి: ఎంపీపీ

పూతలపట్టు: ర్యాంకులు సాధించేలా విద్యార్థులు చదివాలనీ, ఈ దిశగా వార్డెన్లు కృషి చేయాలని ఎంపీపీ వీణ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ హాస్టళ్ల అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు గుర్తుచేశారు. వార్డెన్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పేదల విద్యాభివృద్ధికి చొరవ చూపాలన్నారు. ఏఎస్‌డబ్ల్యూఏ జోస్న మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచిం చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వనజ, ఎంపీడీవోలు శ్రీదేవి, పారిజాతం, జయంత్‌బాబు, ఎంఈవో కృష్ణారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఏ శ్రీనివాసులు, వార్డెన్లు నవీన్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, జయసుధ, మంజుల పాల్గొన్నారు.



వార్డెన్లతో చర్చిస్తున్న ఎంపీపీ వీణ

చిన్నారులకు స్టడీ మెటీరియల్ వితరణ

పాకాల: మండలంలోని అచ్చమ్మఅగ్రహారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాకతీయ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పూరి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ.. చిన్నారులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లోకనాథం, ఉపాధ్యాయులు కె.మేనక, హేమచంద్రయ్య, పి.వెంకటయ్య, మేఘన, మీనా పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పాకాల: ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వంశీధర్ హెచ్చరించారు. శనివారం స్థానిక ఎస్బీజీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. మత్తు పదార్థాల విక్రయం, బెల్టుషాపుల నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని పేర్కొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

సూపరింటెండెంట్లకు డీసీహెచ్‌ఎస్ ఆదేశం

చిత్తూరు టౌన్: ప్రభుత్వాస్పత్రులకు వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీసీహెచ్‌ఎస్ సరళ ఆదేశించారు. శనివారం ప్రభుత్వ ఆస్పత్రిలోని తన ఛాంబర్‌లో ఆమె జిల్లా ప్రభుత్వాస్పత్రుల మెడికల్ సూపరింటెండెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలనీ, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రులలోనే ఉండాలన్నారు. ఓపీకి ఆలస్యంగా వచ్చే వైద్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల ఆపరేషన్ల సంఖ్య తగ్గిందనీ, వీటి పెంపునకు కృషి చేయాలన్నారు. ప్రసవాల శాతం పెంచాలనీ, హైరిస్క్ గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. మందుల కొరత లేకుండా చూడాలనీ, సకాలంలో ఇండెంట్ పెడితే ఇబ్బందులు ఉండవని సూచించారు. పలు ఆస్పత్రులలోని గైనిక్ వార్డు నిర్వహణపై ఫిర్యాదులు వస్తున్నాయనీ, ఇకపై వస్తే వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, ఇన్‌చార్జి ఆర్ఎంవో శశికుమార్, ఏవో ఆనందబాబు, ఫార్మసీ విభాగ సూపర్‌వైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ శిక్షణ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పెంపు

చిత్తూరు సిటీ: ఉపాధ్యాయ శిక్షణ కోర్సు(బీఎడ్, డీఎడ్)లలో ప్రవేశానికి ఈనెల 20వతేదీవరకు గడువు పొడిగించినట్లు వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన హెలెన్ కెల్లర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.దౌలత్‌ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో డీ ఎడ్, బీఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. డీఎడ్ కోర్సుకు ఇంటర్ లేదా తత్సమాన కోర్సుల్లో ఓసీ, బీసీలు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. బీఎడ్ కోర్సులో ప్రవేశానికి బీఏ, బీకాం, బీఎస్సీలో ఓసీ, బీసీలు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. 55 శాతం మార్కులు పొందిన బీటెక్ అభ్యర్థులు కూడా అర్హులన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 20లోగా వైఎస్ఆర్ కడప జిల్లా చిన్నచౌక్ పరిధిలోని రాజీవ్‌గాంధీ రోడ్డులో ఉన్న తమ కళాశాలకు రావాలని ఆయన కోరారు.

రెండవ విడతలో రూ.293.06 కోట్ల ఆస్తుల పంపిణీ

కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా వ్యాప్త నియోజకవర్గా ల్లో శనివారం రెండో విడత చేపట్టిన నెలవారీ ప్రభు త్వ ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో రూ.293.06 కోట్ల విలువైన ఆస్తులను పంపిణీ చేసినట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా... పూతలపట్టులో 3799 మంది లబ్ధిదారులకు వ్యక్తిగత రుణాలు, 662 గ్రూపులకు రూ.49.12 కోట్ల రుణాల పంపిణీ జరిగింది. శ్రీకాళహస్తిలో 2613 మంది లబ్ధిదారులు, 2161 గ్రూపులకు రూ.33.59 కోట్లు, చంద్రగిరిలో 3550 మందికి, 980 గ్రూపులకు రూ.29.55 కోట్లు, గంగాధరనెల్లూరులో 14951 మంది కి, 625 గ్రూపులకు రూ.26.68 కోట్లు, పలమనేరులో 2380 మందికి, 479 గ్రూపులకు రూ.24.11 కోట్లు, మదనపల్లెలో 2354 మందికి, 1641 గ్రూపులకు రూ.19.27 కోట్లు, నగరిలో 2054 మందికి, 1251 గ్రూపులకు రూ.18.17 కోట్లు, సత్యవేడులో 2141 మందికి, 7479 గ్రూపులకు రూ.18.14 కోట్లు, పుంగనూరులో 5011 మందికి, 674 గ్రూపులకు రూ.17.63 కోట్లు, పీలేరులో 2724 మందికి, 3101 గ్రూపులకు రూ.15.44 కోట్లు, కుప్పంలో 1742 మందికి, 767 గ్రూ పులకు రూ.13.72 కోట్లు, తిరుపతిలో 167 మం దికి, 196 గ్రూపులకు రూ.11.27 కోట్లు, తంబళ్ళపల్లెలో 6106 మందికి, 5859 గ్రూపులకు రూ.10.90 కోట్లు, చిత్తూరులో 76 మంది లబ్ధిదారులకు, 174 గ్రూపులకు రూ.5.47 కోట్ల విలువైన ఆస్తులను పంపిణీ చేసినట్లు కలెక్టర్ చెప్పారు.గతనెల మొదటి శనివారం జరిగిన తొలివిడత కార్యక్రమంలో రూ.105.66 కోట్ల ఆస్తుల పంపిణీ చేశామని పేర్కొన్నారు.

వ్యవసాయ విద్యలో నాణ్యత పెంచాలి

● ఎస్వీ వ్యవసాయ కళాశాలను సందర్శించిన ఐసీఏఆర్ సభ్యులు


కళాశాలను సందర్శిస్తున్న ఐసీఏఆర్ సభ్యులు

తిరుపతి రూరల్ : భారత వ్యవసాయ పరిశోధనా మండలి నిధులను వినియోగించుకుని వ్యవసాయ విద్యలో నాణ్యతను మరింతగా పెంపొందించుకోవాలని ఐసీఏఆర్ పర్యవేక్షణ కమిటీ సభ్యులు సూచించారు. రైతులకు ఉపయోగపడే నూతన పరిశోధనలు ఆవిష్కరించి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ కె.ప్రధాన్ నేతృత్వంలో డాక్టర్ బంగాలీ బాబు, డాక్టర్ ఎం.బీ.చెట్టి, డాక్టర్ శ్రీనివాసమూర్తిలతో కూడిన ఐసీఏఆర్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శనివారం శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలను సందర్శించారు. కళాశాలలో జరుగుతున్న బోధన, పరిశోధనా అంశాలపై అధ్యాపకులు, విద్యార్థులతో చర్చించడంతో పాటు భవిష్యతX కార్యాచరణకు అవసరమైన సలహాలు, సూచనలు తీసుకున్నారు. వివిధ విభాగాల ప్రయోగశాలలను, తరగతి గదులను పరిశీలించారు. ఐసీఆర్ నిధులతో కొనుగోలు చేసిన పరికరాలు వాటి వినియోగం గురించి అధ్యాపకులతో చర్చించారు. వ్యవసాయ కళాశాలకు ఐసీఆర్ కేటాయించిన నిధులను ఎలా వినియోగించారో విభాగాల వారీగా అడిగి తెలుసుకున్నారు. దేశస్థాయిలో ఉపకారవేతనాలు, ప్రతిభా పురస్కారాలు సాధించిన అధ్యాపకులు, విద్యార్థులను ఐసీఆర్ సభ్యులు అభినందించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీ.రాజేశ్వరి కళాశాల ప్రగతి నివేదికను ఐసీఆర్ బృందానికి వివరించారు. వ్యవసాయ విద్య, బోధనా ప్రగతిపై సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారని డీనX తెలిపారు. ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఇ.నారాయణ, అకడమిక్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వరరావు, ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.02 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ. 2.02 కోట్ల ఆదాయం లభించింది. శుక్రవారం వచ్చిన కానుకలను శనివారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలోని పలు పథకాలకు శనివారం పలువురు దాతలు రూ.25.27లక్షలు వితరణ చేశారు. నిత్యాన్నప్రసాదానికి రూ.11.02 లక్షలు, గో సంరక్షణకు రూ.1.25 లక్షలు, ఆరోగ్యవరప్రసాదనికి రూ.11 లక్షలు, ప్రాణదానానికి రూ.లక్ష, విద్యాదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

తప్పని పాట్లు

● ఐదు గంటల ఆలస్యంగా స్కూల్ అసిస్టెంట్ల బదిలీ కౌన్సెలింగ్
● సర్వర్ మొరాయింపుతో 500 మందికే పరిమితం
● కనీస వసతులు లేక ఇబ్బంది పడిన మహిళలు



హాజరైన స్కూల్ అసిస్టెంట్లు - పీసీఆర్ కేంద్రంలో కౌన్సెలింగ్‌ను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్సీ యండపల్లె, ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి తదితరులు

చిత్తూరు సిటీ: సర్వర్ మొరాయింపుతో శనివారం జరిగిన స్కూల్ అసిస్టెంట్ల(బయోలాజికల్ సైనX్స, సో షల్ స్టడీస్) బదిలీ కౌన్సెలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో రెండు గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం ఐదు గంటలు ఆలస్యంగా ఏడింటికి మొ దలైంది. కాగా, నగర పీసీఆర్ హైస్కూల్‌లో బయోలాజికల్ సైనX్స, బాలాజీ నగర్ మున్సిపల్ హైస్కూల్ కేంద్రంలో శనివారం సోషల్ స్టడీస్ స్కూల్ అసి స్టెంట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే ఆ సమయంలో ఇబ్బందులు లేకుండా ముందస్తుగా విద్యా శాఖ అధికారులు అభ్యంతరాలను స్వీకరించారు. దీంతో అనుకున్న విధంగా శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని 1255 మంది టీచర్లు వచ్చారు. అయితే సర్వర్ కనెక్ట్ కాకపోవడంతో ఏడుగంటలకు మొదలైనా, తరచూ మొరాయించడంతో కౌన్సెలింగ్‌కు అంతరాయం కలిగింది. సమస్య పరిష్కారానికి ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి అమరావతిలోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ సిబ్బందితో పలుమార్లు చర్చించారు. తరచూ గంట, అరగంటకే సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో 250 మంది మాత్రమే ఉండాలనీ, మిగిలిన వారికి ఆదివారం నిర్వహిస్తామని అధికారులు చెప్పడంతో 755 మంది నిరాశతో వెనుది రిగారు. బాలాజీ నగర్ సెంటర్ వద్ద కనీస సౌకర్యాలను కల్పించడంలో విద్యాశాఖ అధికారులు చేతులెత్తేశారు. దీంతో కూర్చొనేందుకు కుర్చీలు లేక మహిళలు నేలపైనే కూర్చొనాల్సి వచ్చింది. దీనిని గుర్తించిన ఆర్జేడీ ప్రతాపరెడ్డి సంబంధిత ఇన్‌చార్జిపై మండిపడ్డారు. కుర్చీలు తెప్పించాలని ఆదేశించినా రాకపోవడంతో వందలాది మంది గంటల తరబడి నిల్చున్నా రు. కాగా, రాత్రి పదిగంటలయినా సగం మందికి కూడా కౌన్సెలింగ్ పూర్తి కాకపోవడంతో, అర్ధరాత్రి వరకు కొనసాగించారు.

నేడు తెలుగు, హిందీ, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్

ఆదివారం జిల్లాలోని తెలుగు, హిందీ, ఇంగ్లీషు సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ తెలిపారు. ఇందుకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా, అందరూ మధ్యాహ్నం రెండు గంటలకల్లా హాజరు కావాలని సూచించారు. ఒకటి నుంచి 285 సంఖ్య వరకున్న తెలుగు స్కూల్ అసిస్టెంట్లకు పీసీఆర్ హైస్కూల్, ఒకటి నుంచి 240 వరకు న్న హిందీ స్కూల్ అసిస్టెంట్లకు డీఈవో కార్యాలయ మీటింగ్‌హాలు, ఒకటి నుంచి 400 నెంబరు వరకున్న ఇంగ్లీషు సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్లకు బీఎస్‌కణ్ణన్ కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. శనివారం కౌన్సెలింగ్‌కు దూరమైన టీచర్లు ఆదివారం ఉదయం 7 గంటలకే నిర్దేశిత కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. శనివారం చిత్తూరులో నిర్వహించిన టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ ప్రక్రియను ఉపాధ్యాయ సంఘాల ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. రెండుకేంద్రాల వద్దకు వెళ్లి టీచర్ల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయన విద్యా శాఖ జేడీ, కమిషనర్‌కు వివరించి పరిష్కరించారు.

వైసీపీకి ఇక ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

● తిరుపతి ఎమ్మెల్యే సుగుణ
● సీఎంపై వ్యాఖ్యలకు నిరసనగా జగన్ దిష్టిబొమ్మ దహనం



ఏఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే సుగుణ తదితరులు - తిరుపతి నాలుగుకాళ్ల మండపం వద్ద జగన్ దిష్టిబొమ్మ దహనం

తిరుపతి అర్బన్: వైసీపీకి ఇక ప్రతిపక్ష హోదా కూడా దక్కదని తిరుపతి ఎమ్మెల్యే సుగుణ పేర్కొన్నారు. నంద్యాల సభలో సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ అధినేత మాట్లాడిన తీరుకు నిరసనగా శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ, జగన్ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'చంద్రబాబును కాల్చినా తప్పులేదు' అంటూ నోటికొచ్చినట్టు జగన్ మాట్లాడటం సరికాదన్నారు. లక్షల కోట్ల కుంభకోణం చేసిన చరిత్ర మీదేనని దుయ్యబట్టారు. నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికావన్నారు. చౌకబారు మాటలతో ప్రజల్లోనేగాక.. ఆయన పార్టీలోని నాయకుల వద్ద కూడా జగన్ విలువ కోల్పోతున్నాడన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ ఎస్పీ కార్యాలయానికి చేరుకుంది. అక్కడ జగన్‌పై కేసు నమోదు చేయాలంటూ ఏఎస్పీ స్వామికి ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా నాలుగు కాళ్ల మండపం వద్దకు చేరకుఁని జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వేలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో తుడా చైర్మనX నరసింహ యాదవ్, టీడీపీ నాయకులు డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, డాక్టర్ బీఎల్ సంజయ్, ఆర్సీ మునికృష్ణ, పులుగోరు మురళీకృష్ణారెడ్డి, శ్రీధర్ వర్మ, రవినాయుడు, బుల్లెట్ రమణ, విజయలక్ష్మి, పుష్పావతి, మస్తాన్ నాయుడు, మార్కెట్ దొరైరాజు, దుడ్డు నాగభూషణం, లోకేష్‌నాయుడు, ఆముదాల తులసీ, మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను అరెస్టు చేయాలి


చిత్తూరులో జడ్పీ చైర్‌పర్సనX , టీడీపీ నేతల రాస్తారోకో

చిత్తూరు అర్బన్: సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత జగన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరులో టీడీపీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించాయి. ప్లకార్డులతో ఆందోళన చేస్తూ పార్టీ నేతలు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వైసీపీ అధినేతపై చర్యలు తీసుకోవాలంటూ వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని మాట్లాడుతూ సీఎంను హత్య చేయాలంటూ ప్రజలను రెచ్చగొట్టేలా జగనX వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్య ప్రజల అభివృద్ధి పట్టని ఆయన కులాలు, ప్రాంతాల నడుమ చిచ్చుపెట్టడానికే పర్యటనలు చేస్తున్నట్లు విమర్శిం చారు. వైసీపీ ఓ ఫ్యాక్షనిస్టుల పార్టీ అనీ, రాజకీయాల్లో నైతిక విలువలు తెలియని జగన్ ప్రతిపక్షనేతగా అనర్హుడన్నారు. ఆయన ఎప్పటికీ సీఎం కాలేడనీ, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు గల్లంతవడం ఖాయమని జోస్యం పలికారు. టీడీపీలో సభ్యులుగా 55 లక్షల మంది సైనికులున్నారనీ, అందరూ ఒక్కసారి తిరగబడితే జగన్ రాష్ట్రంలో ఎక్కడా పర్యటించలేడని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, టీడీపీ జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్ర కుమార్, ఏఎంసీ చైర్మన్ మాపాక్షి మోహన్, జడ్పీటీసీ సుమతి, ఎంపీపీ దీపశ్రీ, టీడీపీ నేతలు చంద్రప్రకాష్, బద్రీనారాయణ, మోహన్‌రాజ్, కాజూరు బాలాజీ, కమలేష్ నాయుడు, నళినీ తిరుకుమరన్, సీఎంవిజయ, డిష్‌సురేష్, చంద్రమోహన్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న హరిజవహర్‌లాల్

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించండి

చంద్రగిరి: జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరిజవహర్‌లాల్ ఆదేశించారు. శనివారం సాయంత్రం చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు. తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం సాగుచేసేలా రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో నీరు తక్కువగా ఉండటంతో ఎక్కడ పంటలు పండలేదో గుర్తించాలన్నారు. ఈక్రాఫ్ బుకింగ్, కౌలుదారులు ఎంతమంది ఉన్నారో గుర్తించాలన్నారు. అనంతరం చంద్రన్న రైతు క్షేత్రాలు, సూక్ష్మపోషకాలు పంపిణీ తదితరాలపై చర్చించారు. అదేవిధంగా క్రాప్‌లోన్స్ తక్కువగా ఉందన్నారు. రెండోవిడత రుణమాఫీ కూడా ఈనెలాఖరులో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీఏ విజయకుమార్, ఆత్మ పీడీ దొరసానమ్మ, డీడీఏ యుగంధర్, జిల్లాలోని ఏడీఏలు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
కుప్పం - 9985403120, పలమనేరు - 9985403032
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596
మదనపల్లి - 9985411597, 9966446764
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045

పాఠకులకు సూచన :

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
-మేనేజర్

PLOT FOR SALE

ఎం.ఎన్.ఆర్ వారి తుడా అప్రూవల్ వెంచర్లు ఏర్పేడు IIT ఎదురుగా 25,000, చంద్రగిరి టౌన్ 45,000లో ప్లాట్లు ఆంధ్ర రాజధాని గుంటూరులో Sqr.yard 12,500/-. సంప్ర : MNR Housing, Tpt. Cell : 93464 20999.
AJT - 393206

PLOT FOR SALE

అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా మరియు IIT ఎదురుగా నేషనల్ హైవేకి ఆనుకొని అప్రూవ్‌డ్ ప్లాట్స్ తక్కువ ధరకే డైరక్ట్ ఓనర్ సంప్ర : 99662 62221
AJT - 5108

PLOT FOR SALE

చంద్రగిరి కోటకు ఎదురుగా ఐతేపల్లిలో ఇంటికి నివాసయోగ్యమైన శ్రీ రాం సిటీ వెంచర్‌లో తుడా అప్రూవ్‌డ్ ప్లాట్స్ తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర :77022 89800, 95050 21342
AJT - 5107

PLOT FOR SALE

గేటెడ్ కమ్యూనిటీ సర్వాంగసుందరంగా అభివృద్ధి పరిచిన అప్రూవ్డ్ లేఅవుట్ తిరుపతి-ఏర్పేడు-పల్లంపేట హైవేకు ఆనుకొని IT HUB, NIMZ మధ్యలో ప్లాటు కొన్న వారికి 10గ్రా గోల్డ్ / బ్యాంకాక్ టూర్ ఉచితం. సెల్ : 98480 24768.
AJT - 2612

తుడా అప్రూవల్ ప్లాట్లు

తిరుపతి సమీపంలో పి.ఎల్.ఆర్. కన్వెన్షన్ హాల్ దగ్గర 80 అ॥ రోడ్డు ఆనుకొని ఇల్లు నిర్మించుకొనుటకు అనువైన స్థలము తక్కువ ధరలలో లభించును. సంప్ర : 95333 39937.
AJT - 393217

MM HOMES & DEVELOPERS

MM Homes & Developers వారి తిరుపతి ఆర్.సి.రోడ్డు, రామాపురం నందు తుడా అప్రూవల్ కల్గిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్స్ సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను కలదు. 98851 88510, 90328 75777.
AJT - 5121

WANTED

అతి తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించే క్రమంలో జీవిత భీమా ఏజెన్సీ కొరకై Salary+Commission. సంప్రదించండి A.K.C.S Reddy, LIC of India, Cell : 98490 91300.
AJT - 389882

WANTED

నూతనంగా ప్రారంభిస్తున్న మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పనిచేయుటకు 26 సం॥లోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q :10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమా నో ఫీజు, ఫ్రీ రూమ్. సెల్ :8099164049
Ajc-397111



WANTED

Wanted Young & Dynamic experienced will capable to speak in English. Work as a Pro's immediately. Maruthi Academy, TPT, Cell : 98853 30360.
AJT - 393264

WANTED

Wanted Teachers to teach Telugu English, Science in Primary Classes English and Physics Sciences in Higher Classes. Cont. : 82976 47645
AJT - 5111

WANTED

Required qualified and Experienced Teachers for Pre-Primary, Primary & High School for all subjects including Computers in a reputed school at Renigunta. Cont : 91828 64096.
AJT - 2626

WANTED

Required field staff for MNC Courier Company at Tirupati. Contact : 99855 04732.
AJT - 5117

WANTED

RN LIC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు, మార్కెటింగ్ ఏజెంట్లు, VRS/ రిటైర్డు ఏజెంట్లు, ఫైనాన్షియర్లు, మొ॥ కావలెను. వయస్సు 25 సం॥ నుంచి 65 సం॥ వరకు సెల్ : 99894 52948.
AJT - 393353

WANTED

Staff for Restaurant Function Hall, Lodging, Plot No. 1, Hotel Sarvana Bhavan, Tiruchanoor, Cell : 94935 30333.
AJT - CL- 109

ఉద్యోగ అవకాశాలు

తిరుపతి నందు ప్రముఖ ప్రభుత్వ సంస్థలలో కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్-12,000/-, సూపర్‌వైజర్స్-10,000/-, అటెండర్స్-10,000/- కావలెను. 10 th - Degree. Sri Surya Services, Tpt. Cell : 73290 64347.
AJT - 5133

WANTED

Continental Group Need Staff. Qlf. : B.Com., B.Sc., B.B.M., B.Z.C., B.Tech., MBA, Diploma & Pharmacy. 18-26 (Males) Earn : 12,000/- + Hostel, 9912015807
AJC-397263

ఉద్యోగ అవకాశాలు

➻ మాల్దీవులు, సింగపూర్, కెనడా, బ్యాంకాక్ ప్రముఖ కంపెనీల నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. మంచి జీతం, సంప్ర. **9393638164, 9985651855**
AJA-389298

వెంటనే కావలయును

రేణిగుంట ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు సర్కిల్ హోటల్ శ్రీ వేంటేశ్వర నందు పనిచేయుటకు చైనీస్, పరోటా, వంట మాస్టర్స్, సప్లయర్స్, క్లీనర్స్, కావలెను. ఉచిత భోజన, వసతి సౌకర్యం కలదు. అనుభవం గల వారికి ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును.సంప్రః **98668 08441, 94407 37512**
AJT - 5105

ఎగ్జిక్యూటివ్స్ కావలెను

తిరుపతి వారి రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు మరియు హౌస్ వైఫ్స్ నుండి బయోడేటా కోరడమైనది. కమీషన్, జీతం, ప్రమోషన్స్ కలవు. ఎలాంటి పెట్టుబడి లేదు. సంప్ర : 99855 33618.
AJT - 393218

ఉద్యోగ అవకాశాలు

కాకర్ల సోలార్ (ప్రై. లి.) నందు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 18 నుంచి 30 సం॥ లోపు (పు), డిగ్రీ కలిగిన వారు కావలెను. సంప్ర : 80999 32555, 99486 03555.
AJT - 378550

వధువు కావలెను

తిరుపతిలో ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి 62 సం॥లు వివాహము చేసుకొనుటకు 45 సం॥ పైబడిన పిల్లల బాధ్యతలేని వధువు కావలెను. సెల్ : 97035 52519.
AJT - 5115

TO - LET

తిరుపతి కె.టి.రోడ్‌లో ఆంధ్రాబ్యాంక్ దగ్గర మెయిన్‌రోడ్‌లోనే మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న (మంచి వ్యాపారం గల) ప్రొవిజన్ షాపు/ ఆఫీసుకు అద్దెకు ఇవ్వబడును. వెంటనే సంప్ర : 94417 76522.
AJT - 2611

TO-LET

1600 Sft. for Offices / Godown at D.No. 1-57, Near Communist Office, Bairagipatteda, Park Main Road, Jayanagar, Tirupati. Contact Cell : 93464 34562, 98664 47834.
AJT - 5083

TO-LET

RENT FOR HOSPITALS/NURSING HOMES. 3500 Sqft (30X75) 2 Floors. Opp. Om Hospitals & Swetha Childrens Hospital at Bhavani Nagar, Tirupati. Cell : 98491 70455, 98665 29763, 99634 44253.
AJT - 5005

పుట్టగొడుగుల పెంపకం

☞ పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. **5000-50,000** వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచిన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : **93923 71493**
AJB-392234

వెంటనే కావలయును

రేణిగుంట ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు సర్కిల్ హోటల్ శ్రీ వెంకటరమణ ఏసి ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్, వెయిటర్స్, పరోటా మాస్టర్, కటింగ్ మాస్టర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత భోజన, వసతి సౌకర్యం కలదు. అనుభవం గల వారికి ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును.సంప్రః **94401 09401**
AJT - 5113

TO - LET

తిరుపతి తుడా మెయిన్ రోడ్డు వాసన్ ఐ కేర్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసు/షాపులకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 94904 17575, 99631 67575.
AJT - 393266

TO - LET

Tirupati near Leelamahal Circle, Royal Street, Double Bed Room for Rent. Contact : 96180 43975, 97039 13050.
AJT - 5139

లీజుకు ఇవ్వబడును

తిరుపతి హోటల్ బ్లిస్ వెనుక 23 రూములు అటాచ్డ్ బాత్‌రూములతో మరియు 2 బెడ్‌రూం ఇల్లు కలిగిన 2 ఇల్లు. నూతన బిల్డింగ్, పిజి హాస్టల్స్‌కు లీజుకు ఇవ్వబడును. 24 గం॥ నీటి సౌకర్యం కలదు. సంప్ర : 99895 68666, 83286 92845.
AJT - 393208

LEASE/RENT/FOR SALE

తిరుపతి Airport కు అతిసమీపములో 8000 చ॥అ॥గల భూమిలో 2500 చ॥అ॥ కమర్షియల్ 3 అంతస్థుల భవనము Hotels కు, Mini Function Hall కు any commercial purpose కు ఉపయోగం. లీజు/రెంట్/అమ్మకమునకు కలదు. సెల్ : 99855 53017, 73823 02013.
AJT- 5109

COMPUTER EDUCATION

ఉచిత మరియు రెగ్యులర్ కంప్యూటర్ శిక్షణ Govt. Regd. Free. కోర్సులు DCA, PGDCA, (Lab fee only), రెగ్యులర్ కోర్సులు : DTP, Tally, స్పోకన్ ఇంగ్లీషు, టైలరింగ్. Cont : SSCT, 663 భవానీ నగర్, తిరుపతి, సెల్ : 94407 06077.
AJT - 5082

DISTANCE EDUCATION

2016-17 విద్యా సంవత్సరమునకు M.A (All), M.Sc., (All), M.Com., M.B.A., M.Li.Sc./ B.A./ B.Com./B.Sc లకు Dravidian Unviersity Study Centre, Near Sub-Court, Puttur నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. సెల్ : 98483 91201, 95732 91116.
AJT - 344

WORK FOR HOME

Online Computer Jobs Just Typing Words Earn: 6000 to 15000/- P.M. Daily Payments.
Ph: 91003 58988 (TPT)
AJR-386037

DIRECT FINAL YEAR

Courses offered of MARUTHI EDUCATIONAL ACADEMY (B.A, B.Com, BSC, M.A, M.Com, MSC, MBA, MCA, Diploma, B.Tech, M.Tech) by recognised university. Eligible for all jobs (like Govt., Central, Promotions & incriments also). Contact : 90320 30146, 147.
AJT - 378748

STUDY & JOB IN ABROAD

Are you search job in Abroad (or) Study in abroad, settle with high salaries in short time register with US. We will find the best for you. Cont : Fire & Safety Courses, Prakasam Raod, TPT, Cell : 93936 68811.
AJT - 393267

JOB COURSES

Are you searching for bright future, settle with heigher salaries in short time job now Govt. approval. Fire & Safety Courses, start @ just 15,000/-. Cont : Fire & Safety, Prakasam Road, TPT, Cell : 93936 68811.
AJT - 393268

HOME LOANS

LIC HFL లో ఇల్లు కట్టుకొనుటకు, కొనుటకు రిపేర్లకు ప్లాన్ అప్రూల్ కలిగి 15 వేలకు పైగా జీతము గల ఉద్యోగులకు లోన్స్ మరియు LIC పాలసీలకై సంప్ర : 94411 34525, 94939 51459.
AJT - 5114

SERVICES

20 రకాల కూరగాయలు రూ. 299/-లకే మీ ఇంటి వద్దకి చేర్చబడును. వివరములకి Call (or) Whats App. Cell : 88858 88477.
AJT - 5118

MURALI CARS

I 20-2013, I-20-11, Swift 13,11 10.9 Dizair -10, Vista-12, 11,10, EEco -12, 11, Alto -08, Boloro-12, Indigo Cs-09,08, Maruthi 800, 08,05 Models contact: 0877-2239079, 98492 44563.
AJT - 5120

మ్యారేజ్ బ్యూరో

అన్ని కులముల వారికి వివాహ సంబంధములు కుదర్చబడును. ఫోటో, బయోడేటాలతో సంప్రదించండి. వెంకటేశ్వర మ్యారేజస్, భవానీనగర్, తిరుపతి. సెల్ : 99594 45978, 0877-6454666.
AJT - 389879

శ్రీజగత్ సాయి ఆశీస్సులతో

గురువు గారు ఆశీస్సులతో ఫ్రీ గా నరగోష్టి యంత్రంలు రాయబడును 21 మందికి వ్యాపారం అభివృద్ధి లేని వారికి కుటుంబ కలహాలతో బాధ పడేవారికి యంత్రాలు ఫ్రీగా ఇవ్వబడును. సం.ప్ర.: **99893 02988.**
AJR -386039

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును మరియు విడిపించి ఇతర సంస్థలో కుదువ పెట్టబడును. గ్రా॥ ధర రూ. 2,900/- (క్యారెట్లను బట్టి 53). సంప్ర. 95059 06444.
AJT - 393205

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.
AJT - 5107

స్త్రీలకు గొప్ప అవకాశం

గవర్నమెంట్ బ్యూటీషియన్ కోర్సులు అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నది. Diploma Basics, బ్యూటీషియన్ కోర్సులు. ఆసక్తిగలవారు సంప్ర. New Medhinies Beauty Parlour, Akuthotaveedhi. Cell : 72072 88028.
AJT - 393215

శ్రీవారి క్యాండిల్స్

శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి.
AJT - 5119

సుధాకర్ న్యూరో

డా॥ సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M (Neurology) అన్నిరకముల మెదడు, వెన్ను, పుంస, నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరోక్యూర్ రెడ్డి & రెడ్డి, తిరుపతి. సంప్రః 0877-2250600, 92467 70603
AJT - 393261

S.K. PACKERS & MOVERS

SK Packers & Movers Any Where India Door to Door Delivery A1 house Shifting Cheapest Price Local Shifting Rs. 3000/- on words 9963304176
AJT - 5122

CHANGE OF NAME

I MADHAVI NUKALA, W/o. Nukala Gopalakrishnaiah, R/o 6-8-907, 2nd Floor, NGO Colony, Tirupati. Changed my name as MADHAVI NAMA.

BUSINESS OFFER

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11692

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!



జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.

2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'




"నేను మారినపుడు మారిపోతూ, నేను తలూపినపుడు తనూ తలూపుతూ ఉండే స్నేహితుడు నాకు అవసరం లేదు. నా నీడ ఆ పనిని ఇంకా మెరుగ్గా చేస్తుంది"
- ప్లుటార్క్, గ్రీకు తత్త్వవేత్త

"నా వెనక నడవకు - నేను నీకు దారి చూపించలేక పోవచ్చు. నా ముందు నడవకు - నేను నిన్ను అనుసరించకపోవచ్చు. నా జతగా నడు, నా స్నేహితుడిగా ఉండిపో"
- ఆల్బర్ట్ కేమస్, రచయిత, తత్త్వవేత్త

"నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందుంచేవాడే నిజమైన స్నేహితుడు."
- బెంజిమిన్ ఫ్రాంక్లిన్

"నీవుంటే వేరే కనులెందుకు
నీకంటే వేరే బతుకెందుకు
నీ బాటలోని అడుగులు నావి
నా పాటలోని మాటలు నీవి"
- సి. నారాయణరెడ్డి

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!!!

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ లతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి



buddy caring forever friends laughter
listen love share together trust

f r l e n d s k f l n s
o t o g e t h e r u s n
r o m r w a a b v y u i
e g j l l t r u s t r e
v h m u r t e v f w q b
e b v t e h j n r e p u
r p o l h c b n l d i d
l i s n y a u c o z z d
p r e w n r d m v v c y
l o y e l l s t e n s s
b e c z i n s h a m u l
t t l a u g h t e r n e

a cupcake for the teacher

జవాబులు


జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

చెరగని సంతకం

స్నేహం

నేడు స్నేహితుల దినోత్సవం

ఆకులో ఆకులా పూవులో పూవులా ఒదిగిపోయేది స్నేహం. కన్నీటిని పన్నీటినీ సమంగా పంచుకునేది స్నేహం. తిండిపెట్టే రైతయినా పాలనచేసే రాజకీయ నేతయినా.. బోధన చేసే అధ్యాపకుడైనా ఆర్జన చేసే వ్యాపారి అయినా.. వీరిని కలిపి ఉంచే బంధం స్నేహం.. చెరగని సంతకంలాంటి స్నేహంతో దశాబ్దాలుగా సాగుతున్న విభిన్న రంగాల వ్యక్తుల ప్రయాణమే ఈ కథనం..



ఈ స్నేహానికి నాలుగు దశాబ్దాలు !

● చదువుతో మొదలైన చింతల, జామకాయల మిత్రబంధం

స్నేహమనే పుష్పం ఎక్కడ వికసిస్తుందో ఆనందమనే పరిమళం అక్కడ వెల్లివిరుస్తుందంటారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పుంగనూరు బసవరాజ ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ లెక్చరర్ జామకాయల కృష్ణమూర్తి స్నేహానికి నాలుగు పదుల వసంతాల మధురమైన నేపథ్యం ఉంది. వీరిద్దరి స్వస్థలం వాల్మీకిపురం పట్టణం. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కుటుంబం రాజకీయ నేపథ్యం కలిగినది కాగా, లెక్చరర్ జామకాయల కృష్ణమూర్తిది వ్యవసాయ కుటుంబం. వీరిద్దరూ బాల్యమిత్రులు. 1977లో వాల్మీకిపురంలోని పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో చేరినప్పుడు పరిచయం ఏర్పడి స్నేహితులయ్యారు. అప్పటి నుంచి ఇంటర్, డిగ్రీ వరకు ఇద్దరూ కలిసి చదువుకున్నారు. ఇంటర్మీడియట్ వాల్మీకిపురంలోనూ, డిగ్రీ చదువు మదనపల్లె బీటీ కళాశాలలో అభ్యసించారు. చింతల రామచంద్రారెడ్డి తన తండ్రి వారసత్వంగా రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యే కాగా, జామకాయల కృష్ణమూర్తి పోస్టుగాడ్యుయేషన్ చేసి లెక్చరర్ అయ్యారు. చిన్నప్పటి నుంచి ఎక్కడికెళ్లినా ఇద్దరు తోడుగా వెళ్లేవారు. విద్యలోనూ , రాజకీయాల్లోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ వీరి బంధం అపురూపమైనది. ఇంటర్మీడియట్ చదివే సమయంలో కళాశాలలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో చింతల రామచంద్రారెడ్డిని ఛైర్మన్‌గా గెలిపించేందుకు కృష్ణమూర్తి అంతా తానై వ్యవహరించారు.



చింతల రామచంద్రారెడ్డితో జామకాయల కృష్ణమూర్తి

అంతకుముందు అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్యశెట్టి బదిలీకి గురి కాగా ఆయన బదిలీని నిలుపుదల చేసేందుకు చింతల రామచంద్రారెడ్డి , జామకాయల కృష్ణమూర్తి సహ విద్యార్థులు 60మందిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావును కలిసి ప్రిన్సిపాల్ బదిలీని నిలుపుదల చేయించారు.చివరకు ఈ ఇద్దరూ స్నేహానికి గుర్తుగా ఇళ్లను కూడా వాల్మీకిపురంలోని శ్రీ షిరిడిసాయిబాబా ఆలయ సమీపంలో పక్కపక్కనే నిర్మించుకున్నారు.నలభై ఏళ్లు గడిచినా ఎటువంటి పొరపచ్చాలు లేకుండా వీరి స్నేహం ఇప్పటికీ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

-పీలేరు

ముగ్గురు మిత్రులు

నలభై ఏళ్లుగా చెక్కుచెదరని 'ఎమ్మార్' స్నేహం



బి.మునికృష్ణారెడ్డి, జి.మురళి, పి.మోహన్ రెడ్డి

మార్నింగ్ వాక్‌లో ఓ ముగ్గురు చకచకా నడుస్తూ, ఆ రోజు చేయాల్సిన కార్యక్రమాలగురించి ప్లాన్ చేసుకుంటూ చాలా సరదాగా కనిపిస్తారు. కట్‌చేస్తే సాయంత్రం ఓ కాఫీ షాప్‌లో సందడి చేస్తారు. కలిసి నడవడం, కాఫీ తాగడమే కాదు.. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార భాగస్వాములుగా కూడా ఉంటున్నారు. ఎక్కడా అరమరికలు, అపోహలు లేకుండా నేస్తమనే నిచ్చెనమెట్లు ఎక్కుతున్నవారే ఈ 'ఎమ్మార్' బ్యాచ్. ఇదేంటి ఎమ్మార్ అనుకుంటున్నారా వారి పేర్లను షార్ట్‌కట్ చేసి వీళ్లను అందరూ ఎమ్మార్ అని పిలుస్తుంటారు. పూజారి మోహన్‌రెడ్డి (పీఎంఆర్), బిరుదాల మునికృష్ణారెడ్డి (బీఎంఆర్), గునకల మురళీరావ్ (జీఎంఆర్). స్నేహితుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ఈముగ్గురు మిత్రులు ఏమన్నారంటే..

'అది 1980 సంవత్సరం. ఎస్వీ హైస్కూల్‌లో ఆరో తరగతిలో ముగ్గురం జాయిన్ అయ్యాం. ఆల్ఫాబెటిక్ ప్రకారం మా ముగ్గురి క్రమసంఖ్య వరుసగా వచ్చింది. దీంతో ఒకే బెంచ్‌మేట్స్. ముగ్గురం ఒకరికొకరం పరిచయం చేసుకున్నాం. అప్పుడు పట్టుకున్న చేతులు ఇప్పటికీ వదిలిపెట్టలేదు. ఆతర్వాత ఇంటర్ ఎస్వీ జూనియర్ కాలేజ్, డిగ్రీ ఎస్జీఎస్ కాలేజ్. చదువు అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టేశాం. బిజినెస్ చేయాలని నిర్ణయించుకున్నాం. కన్‌స్ట్రక్షన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం మొదలు పెట్టాం. ఎవరి వ్యక్తిగత వ్యాపారాలు వారు చేసుకుంటూనే భాగస్వామ్య బిజినెస్‌లో బిజీగా ఉంటాం. ప్రస్తుతం మేమందరం బాగా సెటిల్ అయ్యాం. ఆధ్యాత్మిక, విహారయాత్రలకు వెళ్లాలన్నా ముగ్గురం కుటుంబాలతో కలసి వెళతాం. సరదాగా ఉంటాం. మామధ్య ఎప్పుడూ గ్యాప్ రాలేదు. ఒకవేళ వస్తుందేమోనని అనిపించినప్పుడు మోహన్ రెడ్డి లీడ్ తీసుకుంటాడు. ఆర్థిక ఇబ్బందులు పెద్దగా రాలేదు గాని, ఎప్పుడైనా అవసరమనిపిస్తే మురళి దగ్గర తీసుకుంటాం. స్నేహితుల మధ్య సమస్యలు వచ్చినప్పుడు వాళ్లే పరిష్కరిచుకోవాలి. ఇతరుల ప్రమేయం ఉండకూడదు. ఒకరు ఎక్కువ మాట్లాడుతున్నప్పుడు ఇంకొకరు తగ్గిపోతే సమస్య జఠిలం కాదు. మన గతాన్ని అర్థంచేసుకుని మన భవిష్యత్‌ను నమ్మి మనతో ఉండేవాళ్లే నిజమైన నేస్తాలు. ఇంకా చెప్పాలంటే మిత్రుడు అద్దంలా ఉండాలి. మాస్నేహానికి అవధులుండవు. ఎందుకంటే నిరంతరం దానికోసం తపిస్తుంటాం కాబట్టి' అన్నారు.

- తిరుపతి అర్బన్



ఇమ్మానుయేల్ స్కూల్లో దిగిన నర్సరీ నాటి ఫొటో

స్నేహానికి చెరగని సంతకం

వాళ్లు ఊహ తెలిసినప్పటి నుంచి స్నేహితులు. తిరుపతిలోనే పుట్టి పెరిగారు. అందులో ఎక్కువ మంది నగరంలోనే స్థిరపడ్డారు. కార్మికుల నుంచి కార్మిక నాయకుల వరకు, చిరుద్యోగి నుంచి ఉన్నతాధికారులు వరకు ఎదిగారు. డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. ఎక్కడున్నా, ఏ స్థాయిలో ఉన్నా మిత్రుడికి ఆపద అంటే పరుగులు తీస్తారు. 1968-69 ప్రాంతంలో పుట్టిన ఓ పది మందికిపైగా మిత్రులు ఇప్పటికీ కలుసుకుంటూనే ఉన్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు కలిసే చదువుకున్నారు. ఉద్యోగ రీత్యా ఎవరిమార్గంలో వారు వెళ్లినా.. అవసరమైనప్పుడు ఒక్కటవుతారు. తిరుపతిలో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్‌ను తొలిసారిగా స్థాపించింది కూడా వీరే. ఏబీఎన్- ఆంధ్రజ్యోతి చేపట్టిన 'మాబడి పిలుస్తోంది' కార్యక్రమంలో ఏపీలో తొలిసారిగా వీరి అసోసియేషన్ ముందుకొచ్చింది. వీరిలో పుంగనూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ వర్మ, సీపీఎం నేత కందారపు మురళి, కాంగ్రెస్ తిరుపతి నగరాధ్యక్షుడు పొలకల మల్లికార్జున్, ఎస్వీ రమణరాజు, అర్జున్ ఎలక్ట్రికల్స్ అధినేత అర్జున్, గజేంద్ర కూల్‌డ్రింక్స్ అధినేత చెంగయ్య, ఎస్వీయూ పీడీ గురుమూర్తి, టీటీడీ ఓఎస్డీ లక్ష్మీనారాయణ, అక్కారంపల్లె మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్ రెడ్డి, కందారపు సురేంద్ర తదితరులు ఉన్నారు.



తాజా ఫొటో

- తిరుపతి అర్బన్

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్గె కౌంటీని పుష నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝాంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాదలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్ ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్ సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్ షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకొనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజెల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజెల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష




ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్ లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని ఆవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంకులు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

షో

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ



ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్ లోని అజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్ డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సిన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి

మయోనైజ్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్ లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్, మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.



చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్ లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.

● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్ ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్ లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకోన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు


What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$ = ?
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)=?
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.
Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.

Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
   ⇒ 175 – 320 + ? = 60
   ⇒ ? = 320 + 60 – 175 = 205
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? = 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   = 127.25 + 618 = 745.25 ≈ 744
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   ≈ 50 × 27 ÷ 30 = 45
4. (2) $\frac{1}{7}$(6785.2 ÷ 9.999 × 9.5 + 8967.89 ÷ 9)
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   ⇒ $?^2$ ≈ 18 × 40 + 123 + 22022 ÷ 11
   ⇒ $?^2$ = 720 + 123 + 2002
   ⇒ $?^2$ = 2845 = 53.33 ≈ 53

(6-10) :

6. (3) Required time = $\frac{90}{18}$ = 5 hrs.
7. (1) Required time = $\frac{160}{10}$ = 16 hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5}$ = 21 hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2}$ = 150 km
10. (2) Required difference
   $= \frac{160}{10} - \frac{90}{18}$ = 16 – 5 = 11 hrs.

(11-15) :

11. (2) The number series is :
   16 37 75 140 **247** 416
   +21 +38 +65 +107 +169
   +17 +27 +42 +62
   +10 +15 +20
12. (1) The number series is :
   $1^3 + 7^2 = 50$
   $2^3 + 6^2 = 44$
   $3^3 + 5^2 = 52$
   $4^3 + 4^2 = 80$
   $5^3 + 3^2 = 134$
   $6^3 + 2^2 = 220$
   $7^3 + 1^2 =$ **344**
13. (4) The number series is :
   1115 608 355 229 166.5 **135.75**
   –507 –253 –126 –62.5 –30.75
   +254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
   $220 + (1)^3 = 219$
   $219 + (2)^3 = 223$
   $223 + (-3)^3 = 196$
   $196 + (4)^3 = 212$
   $212 + (-5)^3 =$ **87**
15. (5) The number series is :
   62 + 12 = 74
   74 + (12 × 2) = 98
   98 + (12 × 3) = 134
   134 + (12 × 4) = 182
   182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
   ∴ Amount of milk = 40 litre & water = 16 litre
   He replaces 21 litre milk and water mixture.
   Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
   New amount of milk = (40 – 15) = 25 litre
   New amount of water = (16 – 6) = 10 litre
   He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
   Amount of milk added = 9 litre
   Amount of water added = 6 litre
   Amount of honey added = 6 litre
   New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
   It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
   Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
   So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
   ⇒ ak = 2 litre & bk = 2 litre
   ⇒ $a : b$ = 1 : 1
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
   Total amount = $\frac{61}{25}$ × 15000 = ₹ 36600
   Share of Deepak in profit = $\frac{6}{61}$ × 36600
   = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
   Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
   Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
   ⇒ 8(2a – b) = 60
   ⇒ $2a - b = \frac{15}{2}$ ....(i)
   Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
   Thus, the flow rate of outlet becomes greater than the inlet.
   ⇒ 1.5 b ≥ 2 a
   ⇒ $b \geq \frac{4a}{3}$
   Thus, minimum $b = \frac{4a}{3}$
   Substituting in equation (i)
   $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
   $= 4 \times \frac{45}{12}$ = 15 litres/min
   Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఏఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్ / ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ / ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ /సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజీఎన్ ఆర్ఈజీఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజీఎన్ ఆర్ఇజీఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్ / ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

మెరిట్ స్కాలర్ షిప్‌కు మధు కళాశాల విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

గంగవరం: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభాస్కాలర్ షిప్‌నకు తమ కళాశాల విద్యార్థులు మదన్ కుమార్, జ్యోతిప్రసాద్ ఎంపికయ్యారని మధు కళాశాల కరస్పాండెంట్ బాలసుందరరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన వారు ఉన్నత విద్యకు ఏడాదికి రూ.80 వేలు వంతున ఐదేళ్లు అందుకుంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కృష్ణమూర్తిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ఓటమి భయంతోనే జగన్ దిష్టి బొమ్మ దహనం

వైసీపీ నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ సమన్వయకర్తలు

పలమనేరు : నంద్యాలలో వైసీపీ విజయం తథ్యమని, ఓటమి భయంతోనే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ దిష్టి బొమ్మను టీడీపీ నాయకులు దహనం చేస్తున్నారని పలమనేరు నియోజకవర్గ వైసీపీ సమ న్వయకర్తలు సీవీ కుమార్, రాకేష్‌రెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాల సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చిన జన వాహినిని చూసి ఓర్చుకోలేక జగన్ దిష్టి బొమ్మల దహనానికి చంద్రబాబు ఆదేశించారని ఆరోపించారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ మండీ సుధా, వైసీపీ నాయకులు బాగారెడ్డి, కౌన్సిలర్ కోదండరామయ్య, ఎర్రబెల్లి శ్రీనివాసులు, జావిద్, చెంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్యామ్‌సుందర్ రాజ్, విజయ్‌బాబు, గోవిందప్ప, నాయకులు మణి, మూర్తి, రహీంఖాన్, శశిధర్ నాయుడు, నియాజ్, నాగరాజు, జగదీష్, కృష్ణమూర్తి, శివయ్య, రెడ్డెప్పరెడ్డి, ప్రసాద్ రెడ్డి, అక్బర్, సుహేబ్, గోపాల్ రెడ్డి, నరసింహులు, రవీ, కృష్ణప్ప, మురళీరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల ఆగ్రహం

జగన్ దిష్టి బొమ్మ దహనం


పలమనేరులో టీడీపీ నేతలు, కార్యకర్తల మానవహారం


పలమనేరులో జగన్ దిష్టిబొమ్మ దహనం

పలమనేరు : సీఎం చంద్రబాబునాయుడిపై విపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ పలమనేరులో టీడీపీ నేతలు శనివారం ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై మానవహారంగా ఏర్పడి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టవర్ క్లాక్ వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి జగన్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేసిన నంద్యాల సభలో చేసిన వ్యాఖ్యలు జగన్ హింసా ప్రవృత్తిని తెలియజేస్తున్నాయని, ఆయన్ని తక్షణమే పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆర్వీ బాలాజీ, సుధీర్‌కుమార్, సోమశేఖర్, ఆర్ఎస్ ప్రకాష్, సుబ్రహ్మణ్యం గౌడు, కుట్టి, ప్రసాద్ నాయుడు, వెంకటరమణారెడ్డి, పలమనేరు జడ్పీటీసీ శమంతకమణి, బైరెడ్డిపల్లె జడ్పీటీసీ రాధమ్మ, బైరెడ్డిపల్లె టీడీపీ అధ్యక్షుడు కిషోర్‌గౌడు, పలమనేరు రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు జగదీష్ నాయుడు, మంత్రి అమ రనాధరెడ్డి తనయుడు ప్రసేన్ రెడ్డి, కృష్ణమూర్తి, రంగనాథం, బ్రహ్మయ్య, గోవిందమ్మ, రోజారెడ్డి, మంజులమ్మ, హేమంత్ కుమారరెడ్డి, అఫ్రోజ్ పాల్గొన్నారు.

'జగన్‌ది నేర మనస్తత్వం'

బంగారుపాళ్యం : జగన్ ది నేర మనస్తత్వం అనడానికి నంద్యాల సభలో సీఎం చంద్రబాబునాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలే నిదర్శనమని బంగారుపాళ్యం మండల టీడీపీ అధ్యక్షుడు జయప్రకాష్ విమర్శించారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను రెచ్చగొట్టి జగన్ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. కేవలం ముఖ్యమంత్రి కావాలన్న ఆశతో రాష్ట్రాభివృద్ధిని జగన్ అడ్డుకుంటున్నారన్నారు. జగన్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో నాయకులు థామస్, మహేంద్ర, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, ఎంపీటీసీ అరవిందబాబు, నాయకులు రాధాకృష్ణమనాయుడు, చరణ్ చౌదరి, జనార్దన్ గౌడ్, ప్రచార కార్యదర్శి జాకీర్‌హుస్సేన్, మైనార్టీ నాయకులు రహంతుల్లాఖాన్, ఆరీఫ్‌బాషా, ఎగ్గిడి బాస్కర్, రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో మాట్లాడుతున్న జయప్రకాష్

అభివృద్ధి కార్యక్రమాలపై నెలకోసారి సమీక్షించుకోవాలి

జేసీ-2 చంద్రమౌళి


సభలో మాట్లాడుతున్న జేసీ -2 చంద్రమౌళి

పలమనేరు : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై నెలకోసారి తప్పని సరిగా సమీక్షించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు జాయింట్ కలెక్టర్-2 చంద్రమౌళి సూచించారు. పలమనేరులో శనివారం జరిగిన నియోజకవర్గ లబ్ధిదారులకు నెలవారి ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 112 మందికి దీపం గ్యాస్ కనెక్షన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా 57 మందికి రూ.61 లక్షలు, శ్రీనిధి బ్యాంకు లింకేజ్ ద్వారా 230 గ్రూపులకు, 40 మంది గ్రూపు సభ్యులకు 842.81 లక్షలు, 814 మందికి గృహాలు మంజూరు, డ్వామా ద్వారా 963 మందికి, 249 గ్రూపులకు రూ.84.98 లక్షలు, రైతులకు 245 మందికి రూ.8.18 లక్షలు, హార్టికల్చర్ ద్వారా ముగ్గురికి రూ.13 లక్షలు, సెరికల్చర్ ద్వారా 21 మందికి రూ.34.76 లక్షలు, ఏపీఎంఐపీ ద్వారా 12 మం దికి రూ.9 లక్షలు ఇలా మొత్తం 2380 మంది లబ్ధిదారులతో పాటు 479 గ్రూపులకు రూ.2410 లక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలమనేరు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, మంత్రి కుమారుడు ప్రసేన్ రెడ్డి, నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, టీడీపీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దుల్హాన్ పథకం చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణి రేణుకారెడ్డి

పలమనేరు : దుల్హన్ పథకం ద్వారా 33 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేలు చొప్పున చెక్కులు మంత్రి అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి శనివారం పంపిణీ చేశారు. స్థానిక మర్కస్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రేణుకారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దుల్హన్ పథకం కోసం 63 మంది దరఖాస్తులు చేసుకోగా మొదటి విడతగా 33 మందికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మంత్రి తనయుడు ప్రసేన్ రెడ్డి, మర్కస్ జమాత్ సాదర్ సయ్యద్ జాఫర్, సెక్రటరీ ఆరీఫ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, అఫ్రోజ్, కమాలుద్దీన్, బీడీ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

పలమనేరు : పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని క్లబ్ తెలిపింది. ఈ శిబిరంలో చెన్నై శంకర నేత్రాలయ డాక్టర్ మురళీ నేత్ర పరీక్షలు చేసి, ఆపరేషన్లు అవసరమున్న వారిని ఎంపిక చేస్తారన్నారు. చెన్నై శంకర్ నేత్రాలయలో ఆపరేషన్లు చేయిస్తామని క్లబ్ నిర్వహకులు తెలిపారు.

బొమ్మిదొడ్డి చెరువు ఆక్రమణ

పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మిదొడ్డి గ్రామానికి ఆనుకొని ఉన్న చెరువు ఆక్రమణ లకు గురవుతోంది. కొందరు రైతులు చెరువును ఆక్ర మించుకొని సాగు చేసుకుంటుండగా, మరికొందరు సరా సరి చెరువు మొరవ వద్ద చెరువులోనే యథేచ్ఛగా అ క్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారు. అయినా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికు లు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ఆ క్రమణలు అడ్డుకట్ట వేసి, వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


బొమ్మిదొడ్డి చెరువులో అక్రమ నిర్మాణాలు

లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా రఘుపతి, గోపిలాల్


రఘుపతి, గోపిలాల్

గంగవరం : పలమనేరు నియోజకవర్గ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా రఘుపతి, గోపిలాల్ ఎన్నికయ్యారు. స్థానిక మదనపల్లె రోడ్డులోని లయన్స్ క్లబ్ భవనంలో శనివారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటైందని వారు తెలిపారు. కోశాధికారిగా గోపి ఎన్నికయ్యారని తెలిపారు.

అధ్వాన రోడ్డుతో అవస్థలు


గుంతలు పడిన లక్ష్మీనగర్ కాలనీ రోడ్డు

పలమనేరు : స్థానిక ఆర్టీసీ డిపో వద్ద నుంచి అటవీశాఖ వసతి గృహం వరకు ఉన్న లక్ష్మీనగర్ కాలనీ రోడ్డు అధ్వానంగా తయారైంది. కళాశాలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, అంతర్రాష్ట్ర రహదారి గుడియాత్తం రోడ్డుకు వెళ్లే వాహనాలకు ఇదే రహదారి. ఐదేళ్ల క్రితం వేసిన తారు రోడ్డు గుంతలు పడి, వర్షపు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధి కారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

హైవేలో చెట్ల కొమ్మల తొలగింపు




గంగవరం : మండలంలోని బెంగళూరు-చెన్నై హైవేలోని మలుపుల వద్ద అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొల గించారు. గండ్రాజుపల్లె నుంచి క్యాటిల్‌ఫారం చెక్ పోస్టు వరకు ప్రమాదకర మలుపు లున్నాయి. మలుపుల వద్ద పొదలు, చెట్ల కొమ్మలు పెరిగిపోవడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై గంగవరం సీఐ రవికుమార్, ఎస్ఐ దిలీప్ కుమార్ స్పందించారు. వారి నేతృత్వంలో పోలీసులు పొదలు, చెట్ల కొమ్మలను శనివారం తొలగించారు. ప్రమాదాల నివారణ కోసం ఇప్పటికే జాతీయ రహదారిలో బారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. డ్రైవర్లు రిఫ్రెష్ అవ్వడానికి గండ్రాజుపల్లె వద్ద ఏర్పాట్లు చేశారు.

భవితా కేంద్రంలో పిల్లలను చేర్పించండి

బైరెడ్డిపల్లె : మండలంలో ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలను బైరెడ్డిపల్లె ఎస్ఎస్ఏ ద్వారా నిర్వహిస్తున్న భవితా కేంద్రంలో చేర్పించాలని ఎంఈవో సాయిలీల సూచించారు. వైకల్యం ఉన్న పిల్లలకు ప్రభుత్వం ద్వారా తగిన సదుపాయాలు కల్పించి వైద్య చికిత్సలు చేయించి విద్యా బోధన చేస్తామన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : ఫిదా
మంజునాథ : గౌతమ్‌నంద
రంగమహల్ : నక్షత్రం



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కుప్పంలో 560 లక్షల విలువ చేసే ఆస్తుల పంపిణీ



శాంతిపురంలో ఉపాధి కూలీలకు టార్పాలిన్ల పంపిణీ



కుప్పంలో ప్రయోజకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కుప్పం : ప్రజా సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం పీఏ మనోహర్, ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్రులు అన్నారు. కుప్పం మండలానికి సంబంధించి లబ్ధిదారులకు రూ. 560.68 లక్షలు విలువ చేసే ఆస్తులు పంపిణీ చేశారు. పెన్షన్లు, పక్కా గృహాలు, ఉపాధిహామీ పథకం, కార్పొరేషన్ రుణాలు పట్టు పరిశ్రమలకు తదితరాలకు సంబంధించిన ఆస్తులను చెక్కుల రూపంలో పంపణీ చేశారు. ఆయా పంచాయతీల సర్పంచ్ లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని ఎంపీపీ పుష్ప, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్ అన్నారు. మండల సచివాలయంలో నెలవారి ఆస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్పొరేషన్ రుణ పత్రాలు, సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరిక రాలు, ఉపాధి కూలీలకు టార్పాలిన్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, మండల ఎస్వో దుర్గాప్రసాద్, ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ఎస్ మణి, విజకుమార్, శేఖర్, జయరామిరెడ్డి, విశ్వనాథ నాయుడు, సింగిరి శ్రీనివాసులు, కోళ్ళ వెంకటేశ్ , కేశవరెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

230 నూతన పింఛన్ల పంపిణీ

మండలంలోని సొన్నేగానిపల్లె పంచాయతీకి మంజూరైన నూతన పింఛన్లు అధికా రులు, ప్రజాప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. సొన్నేగానిపల్లె పంచాయతీలో నెలనెలా 230 మందికి సుమారు రూ.2.75 లక్షల పింఛన్లు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. నిరంతరం పేదల సంక్షేమం కోసమే పరితపించే సీఎం చంద్రబాబునాయుడికీ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్ర మంలో సర్పంచ్ కళావతి, టీడీపీ నేతలు నారాయణప్ప, మునెప్ప, నాగభూషణం, సురేష్, రాజా, కార్యదర్శి రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన కేసులు

శాంతిపురం : గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాళ్ళబూ దుగూరు ఎస్ఐ వెంకటశివ హెచ్చరించారు. శాంతిపురం ఔట్ పోస్టులో విలేకరులతో ఆయన శనివారం మాట్లాడారు. పల్లెల్లో బెల్టు షాపులు నిర్వహించేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, నిర్వాహకుడికి రూ.లక్ష జరిమానా పడే ఆస్కారం ఉందన్నారు. అలాగే ఇసుక అక్రమ రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామన్నారు. మండలంలోని ఇసుక అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఎస్టీఎఫ్ బలగాలతో నిఘా ఉంచామన్నారు. హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపే వారికి రూ.2 వేలు జరిమానా విధిస్తామన్నారు. గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా, బెల్టు దుకాణాలు, అవాంచనీయ సంఘటనలు జరిగితే సెల్ ఫోన్ నెం. 9440900734కు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్ఐ కోరారు.

కేఈసీలో ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన సదస్సు



ప్రసంగిస్తున్న డాక్టర్ సోమావిశెట్టి

కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన టెస్టింగ్, సాఫ్ట్‌వేర్ ఆటో మేషన్ అవగాహణ సదస్సులో కేఈసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సోమావిశెట్టి, అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ మహమ్మద్ షఫి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. డాక్టర్ మహ్మద్ షఫి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ ప్రాముఖ్యతను వివరి స్తూ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులను తయారు చేసిన తర్వాత పనితనాన్ని టెస్టింగ్ ద్వారా చెక్ చేస్తారన్నారు. ఆటో మెషన్ మ్యానువల్ టెస్టింగులకు కలిగిన ప్రా ధాన్యాన్ని వివరించారు. ఉద్యోగవకాశాల ఎంపిక కోసం ఇలాంటి ట్యూల్స్ చాలా అవసరమన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి జాతీయ టెక్నికల్ సద స్సులు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో కెఈసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సోమావిశెట్టి, సీఎస్ఈ విభాగాధిపతి రవిచంద్రకుమార్, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత సురేశ్‌కు లేదు

శాంతిపురం : సీఎం నారాచంద్రబాబునాయుడిని విమర్శించే అర్హత రాష్ట్ర పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేశ్‌బాబుకు లేదని మండల టీడీపీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, ఎంపీపీ పుష్ప, వైస్ ఎంపీపీ నందిగం ఉదయ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సురేష్‌బాబు, కాంగ్రెస్ లేదా వైసీపీనా అన్నది స్పష్టం చేసిన తర్వాతే ప్రజల గురించి ఆలోచించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి జరిగిందో లేదో తెల్సుకోవడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, టీడీపీ నేతలు నారాయణస్వామి, సింగరి శ్రీనివాసులు, హరినాథరెడ్డి, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి మృతి

వి.కోట : ముదరందొడ్డి - వి.కోట గ్రామీణ రహదారిలో నడిపేపల్లి వద్ద కారు ఢీకొ ని ఓగుకు చెందిన వృద్ధుడు శ్యామరాజు మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ముదరందొడ్డి గ్రామంలో జరిగే కార్యక్రమానికి శ్యామరాజు, సతీష్ ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని కుప్పం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్యామరాజు మృతి చెందారని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

వి.కోట : బిడ్డలకు తల్లిపాలే చాలా శ్రేయస్కరమని పీఈఎస్ వైద్యులు సంపూర్ణమ్మ అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ముదిమడుగు గ్రామీణ వైద్యశాలలో బాలింతలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు సరైన పోషకాలతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. వైద్యులు హర్షా, ప్రియదర్శిని, కిరన్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షం మాట్లాడితే తప్పా..? : వైసీపీ

వి.కోట : అసెంబ్లీ సాక్షిగా సీఎం సహ మంత్రులు.. ఎమ్మెల్యేలు జగన్ అంతుచూస్తామంటే తప్పు లేదుగానీ.. ప్రతిపక్ష నేత జగన్ నంద్యాల బహిరంగ సభలో మాట్లాడితే మాత్రం తప్పు పట్టడం ఎంత మేరకు సమంజసమని వైసీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ టీడీపీ నేతలు జగన్ దిష్టి బొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చక పోతే కనీసం దానిని ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి హక్కులేదా అని ప్రశ్నించారు. మండల పార్టీ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, నాయకులు అబ్బూ, నారాయణ రెడ్డి, హయాత్‌బాషా, సనావుల్లా, పూలనాగా, బాబు, భూపతి, హరినాథ్ రెడ్డి, రాధాకృష్ణా, వెంకటేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం





తలలేని జగన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు- టీడీపీ నేతలతో చర్చిస్తున్న సీఐ రాజశేఖర్

రామకుప్పం : నంద్యాల వైసీపీ ప్రచార సభలో సీఎం చంద్రబాబుపై విపక్షనేత జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై రామకుప్పం మండలంలో రెండో రోజు శనివారం కూడా టీడీపీ నిరసనలు కొనసాగాయి. మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయరెడ్డి, పట్రనారాయణ, జడ్పీటీసీ మునస్వామిల ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు తల లేని జగన్ దిష్టిబొమ్మను మండల కార్యాలయం సర్కిల్ నుంచి ఆటో స్టాండ్ సర్కిల్ వరకు ఊరేగించారు. నేతలు రామ్మూర్తి, మమ్మద్‌రఫీ, సురేష్, కృష్ణానాయక్, రామకృష్ణప్ప, సుబ్రహ్మణ్యం, రఘు, టీవీ రవి, రామలింగారెడ్డి, గంట్లప్పగౌడు, భాస్కరాచారి, వెంకటాచలం, సుబ్బారెడ్డి, మురళి, శంకరప్ప, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనానికి వైసీపీ విఫలయత్నం

జగన్ దిష్టిబొమ్మను దహనానికి ప్రతిగా వైసీపీ నేతలు సీఎం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేసేందుకు వైసీపీ నేతలు చేసిన ప్రయత్నం టీడీపీ శ్రేణుల జోక్యంతో బెడిసికొట్టింది. ఓ దశలో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైసీపీ నేతలు రామకృష్ణారెడ్డి. రమేష్‌రెడ్డి, మురళి, రాఘావరెడ్డి, సెందిల్, గోవిందప్ప, వేణుగోపాల్‌రెడ్డి, బసవరెడ్డి తదితరులను పోలీసులు అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వైసీపీ నేతలపై నాన్ బెయిలబులబుల్ కేసులు పెట్టాలని టీడీపీ నేతలు పట్టుబట్టారు. సీఐ రాజశేఖర్ హామీ ఇవ్వడంతో టీడీపీ శ్రేణులు వెళ్ళిపోయారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

కుప్పం : కుప్పం పట్టణంలో ఐఆర్ఎం కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు కళాశాల చైర్మన్ దయానిధి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు వారి సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలికినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నోటు పుస్తకాల వితరణ



కుప్పం రూరల్ : మండలంలోని దళవాయికొత్తపల్లె పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ కార్యనిర్వాహక కార్మదర్శి డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు పుట్టిన రోజు పుర స్కరించుకుని విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభాకార్, మునస్వామి, తేజ్‌కుమార్, ప్రమోద్, బాలాజీ, సదాశివ, రెడ్డిప్రసాద్, పార్ధ, గిరి, మణి, శ్రీకాంత్ , హరి, పవన్ , గౌతమ్, చరణ్, మురుగా పాల్గొన్నారు.

కనకనాశమ్మ హుండీ ఆదాయం రూ. 2.53 లక్షలు

కుప్పం రూరల్ : కంగుంది పంచాయతీ పెద్దవంక కనకనాశమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ.2,53,923 ఆదాయం వచ్చిందని పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు, కుప్పం తిరుపతి గంగమాంబ ఆలయ చైర్మన్ బీఎంకే రవిచంద్రబాబు తెలిపారు. శనివారం హుండీ లెక్కింపు చేశారు. జాతరలో బంగారు. వెండి, ఇతర సామాగ్రి కూడా వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఆలయాభివృద్ధికి దీనిని వినియోగింస్తామన్నారు.

సినిమా గ్రేడ్

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి:(మే21-జూన్21): పీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వాముల్లు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూల్లో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంస్థల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

11న స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు జాబ్‌మేళా

చిత్తూరు రూరల్: ప్రముఖ ఆస్పత్రి ఫోర్టిస్(బెంగళూరు)లో స్టాఫ్‌నర్స్ ఉద్యోగాల నియామకానికి ఈనెల 11న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధిశాఖ అధికారి జి.రమేష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఎన్‌ఎం లేదా బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి, 22-28 ఏళ్లన్న అభ్యర్థులు అర్హులన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, క్లినికల్ నాలెడ్జ్, అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఎంపికైన వారికి నెలకు రూ.12,500 నుంచి రూ.21,050 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు https://goo.gl/ forms/ tvwiajvfvytkuyjr2 వెబ్‌సైట్‌లో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని ఆయన సూచించారు.

9న తిరుపతిలో పారిశ్రామిక సదస్సు

తిరుపతి (తిలక్‌రోడ్): నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంతో ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటల నుంచి తిరుపతి భీమాస్ ప్యారడైజ్ హోటల్‌లో పారిశ్రామిక సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల సమాఖ్య, సూక్ష్మ, చిన్న పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే నిరుద్యోగులకు రూ.5 లక్షల నుంచి రూ.2కోట్ల వరకు షూరిటీ లేని రుణాలను అందిస్తామన్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ముద్ర పథకం ద్వారా కూడా రూ.50వేల నుంచి రూ.10లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తామన్నారు. లాభదాయకమైన ప్రాజెక్టు రిపోర్టుతో ఆధార్, పాన్‌కార్డులతో నిరుద్యోగ యువత పారిశ్రామిక సదస్సులో పాల్గొనాలని కోరారు. వివరాలకు 98666 49369 నెంబరులో సంప్రదించాలన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

	బంగారం
24 క్యారెట్ల ఆపరంజి 10గ్రాముల ధర	రూ.29,400
22 క్యారెట్ల ఆర్నమెంటు గ్రాము ధర	రూ.2,712
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.39.80

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	325.10
గరిష్ఠం	384.10
సగటు	351.91

టమోటా ధరలు

మొదటి రకం

కనిష్ఠం	35.00
గరిష్ఠం	43.00

రెండో రకం

కనిష్ఠం	20.00
గరిష్ఠం	33.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	372.00

నెలాఖరులోగా 349 గ్రామాల

ఎఫ్‌ఎంబీల నాణ్యత పరిశీలన పూర్తి

వెబ్ కెమెరాల ద్వారా ఉన్నతాధికారుల పర్యవేక్షణ



వెబ్ కెమెరాల ద్వారా డిజిటలైజేషన్ పనులను పర్యవేక్షిస్తున్న సర్వే శాఖ ఏడీ జలీల్

చిత్తూరు కలెక్టరేట్: భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వం ఎఫ్‌ఎంబీ(ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్)ల డిజిటలైజేషన్‌కు శ్రీకారం చుట్టింది. నిధుల కొరతతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడినా, ఇప్పటి వరకు డిజిటలైజేషన్ పూర్తయిన 349 గ్రామాల ఎఫ్‌ఎంబీల నాణ్యత పరిశీలన పనులు మొదలయ్యాయి. గతవారం మొదలైన ఈ ప్రక్రియను ఈనెలాఖరులోగా పూర్తి చేసేందుకు సర్వేశాఖ చర్యలు చేపట్టింది.

జిల్లాలోని 1545 రెవిన్యూ గ్రామాలకు చెందిన 5,44,905 ఎఫ్‌ఎంబీల డిజిటలైజేషన్ గత ఏడాది జూన్ 14న సర్వేశాఖ మొదలుపెట్టింది. జూలై ఆఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే లక్ష్యంగా ఐదు విడతల్లో పనులు చేపట్టారు. ఇందుకు నెలకు రూ.12 వేల వంతున వేతనంతో 220 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు, పట్టభద్రులను నియమించారు. ఈ మేరకు డిసెంబర్ చివరి నాటికి 2,94,444 ఎఫ్‌ఎంబీల డిజిటలైజేషన్ పూర్తయింది. అయితే నిధుల కొరతతో మిగిలిన వాటి పనులు ముందుకు సాగలేదు. దీంతో ఆన్‌లైన్‌లో భూములను సబ్‌డివిజన్ చేయడం తదితర సమస్యలకు చెక్ పెట్టాలన్న ఉన్నతాధికారుల ఆశలు అడియాసలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు డిజిటలైజేషన్ పూర్తయిన ఎఫ్‌ఎంబీల నాణ్యత పరిశీలనకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు 2.94 లక్షల ఎఫ్‌ఎంబీలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారు. ఏ కేటగిరీ కింద 349 గ్రామాలకు చెందిన 89,360 ఎఫ్‌ఎంబీల డిజిటలైజేషన్ పనులు 90 శాతం పూర్తయ్యాయి. గతవారం వీటి నాణ్యత పరిశీలన పనులు జిల్లాలోని చిత్తూరులో రెండు, తిరుపతిలోని ఓ కేంద్రంలో ప్రారంభమయ్యాయి. యువ ఇంజనీర్ల ఆధ్వర్యంలో పూర్తయిన ఎఫ్‌ఎంబీల హార్డ్ కాపీలను మండల సర్వేయర్లు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సక్రమంగా ఉన్నట్లు తేలితే వాటిని అమరావతిలోని సర్వేశాఖ ప్రధాన కార్యాలయ సెంట్రల్ సర్వర్‌కు అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ మేరకు ఏ కేటగిరీ కింద గుర్తించిన 349 గ్రామాలకు చెందిన 89,360 ఎఫ్‌ఎంబీలలో శనివారం నాటికి 245 గ్రామాల 40,800 ఎఫ్‌ఎంబీల నాణ్యతగా ఉన్నట్లు మండల సర్వేయర్లు తేల్చారు. మిగిలిన వాటి పరిశీలన ఈనెలాఖరులోగా పూర్తి చేసేందుకు సర్వేశాఖ కసరత్తు చేస్తోంది.

మూడు కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు..

ఎఫ్‌ఎంబీల డిజిటలైజేషన్ నాణ్యత పరిశీలన పనుల పర్యవేక్షణకు చిత్తూరు, తిరుపతిలోని మూడుకేంద్రాల్లో సర్వే శాఖ శుక్రవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటిని కలెక్టరేట్‌లో సర్వేశాఖ ఏడీ, కర్నూలులోని డిప్యూటీ డైరెక్టర్, అమరావతిలో కమిషనర్ కార్యాలయాలకు వెబ్ కెమెరాల ద్వారా అనుసంధానం చేశారు. ఈ కేంద్రాల్లో కొనసాగుతున్న పనులను ఉన్నతాధికారులు కర్నూలు, అమరావతి నుంచి నేరుగా పర్యవేక్షణ చేస్తున్నారని సర్వేశాఖ ఏడీ జలీల్ తెలిపారు. సిబ్బంది సకాలంలో హాజరయ్యేందుకు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

నేడు 13 కేంద్రాల్లో

గ్రూప్-3 మెయిన్స్

4615 మంది అభ్యర్థుల హాజరు

పరీక్షల కో-ఆర్డినేటర్‌గా డీఆర్వో నియామకం

చిత్తూరు కలెక్టరేట్: పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి సంబంధించి ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆది, సోమవారం నిర్వహించనున్న గ్రూప్-3 మెయిన్స్ ఆన్‌లైన్ పరీక్షలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. పరీక్షల సమన్వయ అధికారిణిగా డీఆర్వో రజియాబేగంను కలెక్టర్ ప్రద్యుమ్న నియమించారు. పరీక్షల పరిశీలకులుగా సురేష్‌బాబు, మరో ఇద్దరిని ఏపీపీఎస్సీ నియమించింది. ప్రతికేంద్రానికి ఒక్కొక్కరి వంతున లైజన్ ఆఫీసర్లుగా డిప్యూటీ తహసీల్దార్లను నియమించారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యల దృష్ట్యా గ్రూప్-3 మెయిన్స్ పరీక్షలను రెండ్రోజుల పాటు నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలు, అనంతరం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఆదివారం జరిగే పరీక్షలకు 13 కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఏర్పాటు చేసింది. ఆదివారం 13 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 4615 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. ఇందుకు పుత్తూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లె పరిధిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి వస్తువులూ తీసుకురాకూడదని ఏపీపీఎస్సీ ఇప్పటికే ఆదేశాలిచ్చింది. ఎలక్ట్రానిక్ పరికరాలు సహా పెన్నులు, బ్యాగులు కూడా అనుమతించమని పేర్కొంది. ఆదివారం నిర్వహించే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి.

అయాన్ డిజిటల్ జోన్, కెఎంఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ రామిరెడ్డిపల్లె - చంద్రగిరి(140), అయాన్ డిజిటల్ జోన్ జూపార్క్-తిరుపతి(1000), శ్రీరామా ఇంజనీరింగ్ కాలేజ్, రామిరెడ్డినగర-మంగళం(170), యోగానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ - రేణిగుంట(240), ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ - తిరుపతి(590), అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ - తిరుపతి(355), మదర్ థెరిస్సా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ - పలమనేరు(300), వేమూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - పి.కొత్తకోట(300), సీతమ్స్ - చిత్తూరు(355), శ్రీవిశ్వేశ్వరయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ - మదనపల్లె(170), సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ - పుత్తూరు(730), కేకేసీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ - పుత్తూరు(115), శ్రీవేంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ - పుత్తూరు(150).

తిరుపతి టూరిజం ఆర్డీగా జయప్రకాష్

(ఆంధ్రజ్యోతి-చిత్తూరు)

తిరుపతి టూరిజం రీజనల్ డైరెక్టర్‌గా వి.జయప్రకాష్ నియమితులు కానున్నారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న ఆయన ఆ శాఖ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక శాఖలో పనిచేసేందుకు తనకు అవకాశం కల్పించాలన్న ఆయన వినతిని ప్రభుత్వం ఆమోదించడంతో జయప్రకాష్‌ను తిరుపతి టూరిజం రీజనల్ డైరెక్టర్‌గానూ, ఏపీటీడీసీలో తిరుపతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించాలని ఆదేశించింది. ఆయన నియామకానికి సంబంధించి ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నాయి.

పలమనేరులో 'రవాణా' చెక్‌పోస్టు ఏర్పాటుకు రూ. 45 లక్షలు

పలమనేరులో అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.45 లక్షలు కేటాయించింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఐదు చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా కృష్ణా జిల్లా గరికపాడు, గుంటూరు జిల్లా దాచేపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా జీలుగుమిల్లి, కర్నూలు, చిత్తూరు జిల్లా పలమనేరులో చెక్‌పోస్టుల ఏర్పాటుకు రూ.2.25 కోట్లు కేటాయించింది.

బీఎల్వోలకు రూ.60.19 లక్షల పారితోషికం విడుదల

చిత్తూరు కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా ఓటర్ల నమోదు విధులు నిర్వహిస్తున్న బూత్‌లెవల్ అధికారులకు(బీఎల్వోలు) పారితోషికం రూపేణా ప్రభుత్వం రూ.60.19 లక్షల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు శనివారం జిల్లా అధికారులకు ఉత్తర్వులు అందాయి.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత

టీటీడీ ఈవో ఏకే సింఘాల్



దక్షిణ మాడవీధిలో తనిఖీలు నిర్వహిస్తున్న టీటీడీ అధికారులు

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో ఏకే సింఘాల్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఆయన జేఈవో శ్రీనివాసరాజు, సీవీఎస్వో రవికృష్ణతో కలిసి ఆలయ నాలుగు మాడవీధులు, గ్యాలరీలతోపాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మాడవీధుల్లో చేపడుతున్న ఏర్పాట్లను ఇంజనీరింగ్ విభాగం మ్యాప్ ద్వారా ఈవోకు వివరించింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ వచ్చే నెల 23 నుంచి అక్టోబర్ ఒకటో తేదీవరకు జరగనున్న బ్రహ్మోత్సవాల దృష్ట్యా తిరుమలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు. విస్తృత భద్రతా ఏర్పాట్లలో భాగంగా అదనపు సిబ్బంది నియమిస్తామన్నారు. సీసీ కెమెరాల సాయంతో అన్ని ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తామన్నారు. జేఈవో శ్రీనివాసరాజు పర్యవేక్షణలో అన్ని విభాగాల అధికారులు భక్తులకు ఇబ్బందులేకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అంతకుముందు గోకులం విశ్రాంతి గృహంలోని సమావేశ మందిరంలో జేఈవో శ్రీనివాసరాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నాలుగు మాడవీధులలో జరుగుతున్న ఏర్పాట్లను ఈవోకు వివరించారు. ఇందులో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర గేట్లు తదితర అంశాలను మ్యాప్‌ద్వారా చూపించారు. ఈ తనిఖీల్లో వీఆర్వో, రవి, ఎస్ఈ2 రామచంద్రారెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో వేణుగోపాల్, వీజీవో రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్

క్షీరభవనం ప్రారంభోత్సవంలో వీసీ హరిబాబు



యంత్రాల పనితీరు తెలుసుకుంటున్న వీసీ హరిబాబు

తిరుపతి రూరల్: కష్టపడితేనే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబు పేర్కొన్నారు. ఓవైపు చదువుకుంటూనే మరోవైపు కష్టపడి పనిచేస్తూ వర్సిటీకి, డిపార్టుమెంట్‌కు ఆదాయం తెచ్చిపెడుతున్న డెయిరీ టెక్నాలజీ విభాగాన్ని ఆయన ఉదహరించారు. వెటర్నరీ వర్సిటీ డెయిరీటెక్నాలజీ కాలేజీకి అనుబంధంగా రూ.78లక్షల నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన క్షీరభవనాన్ని వీసీ శనివారం ప్రారంభించారు. వర్సిటీలో తొలిసారిగా తాను నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవం చేశానన్నారు. ఈ విభాగంలోని ఆచార్యులు, విద్యార్థులు, సిబ్బంది సమన్వయంతో ప్రగతిని సాధిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు క్షీరభవనంలో ఏర్పాటు క్రీమ్ సపరేటర్స్, కర్డ్ ఇంక్యుబేటర్, సిఐపీ యూనిట్, మిక్సింగ్‌వ్యాట్, మిల్క్ డంపింగ్, శీతలీకరణ, పన్నీర్ ప్రెస్సింగ్ తదితర యంత్రాల పనితీరును వీసీకి డెయిరీ డీన్, ప్రిన్సిపాల్ వివరించారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ పీఎస్ కరుణానిధి, డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ డెయిరీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. డెయిరీ డీన్ డాక్టర్ పద్మనాభరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కోటిలింగారెడ్డి మాట్లాడుతూ పాలపదార్థాల ఉత్పత్తిని అప్పటి వీసీ డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరింతగా ప్రోత్సహించారని గుర్తుచేశారు. త్వరలోనే పాల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై ఎంవోయూ కుదుర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ గంగరాజు, వెటర్నరీ డీన్ డాక్టర్ చంద్రశేఖరరావు, డీఎస్‌ఏ డాక్టర్ సర్జనరెడ్డి, డీఆర్ డాక్టర్ రాఘవులు, డీఈ డాక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరప్రసాద్ ఎస్టేట్ అధికారి రామాంజనేయులు, డాక్టర్ రమణరావు, ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబరాన్నంటేలా..

స్వాతంత్ర్య దిన వేడుకలకు తిరుపతిలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

12 శకటాలు, 5 కళా బృందాలతో ప్రదర్శన - 6 ప్రవేశ ద్వారాలు, 800మందితో కవాతు

పోలీసుల ఆధీనంలోకి తారకరామా స్టేడియం

తిరుపతి (విద్య): తిరుపతి వేదికగా తొలిసారిగా జరుగుతున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన వేడుకలకు ఏర్పాట్లను అధికారులు అంబరాన్నంటేలా చేస్తున్నారు. వేడుకలు జరగనున్న తారకరామ స్టేడియాన్ని ఇప్పటికే పోలీసు యంత్రాంగం తమ ఆధీనంలోకి తీసుకుంది. డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు ముమ్మరం చేశారు. తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వేడుకల్లో అతి ముఖ్యమైన ఘట్టం పరేడ్ కావడంతో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కవాతు సాధనలో బెటాలియన్ సాయుధ బలగాలు నిమగ్నమయ్యాయి. రోజూ రెండు, మూడు సార్లు కవాతు సాధన చేస్తున్నాయి. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్, స్పోర్ట్స్ విద్యార్థులు భాగస్వాములవుతున్నారు. వీరు చేస్తున్న రిహార్సల్స్ ఆకట్టుకుంటున్నాయి. రెండో ప్రధాన ఘట్టం సాంస్కృతిక కార్యక్రమాలు కావడంతో వీక్షకులను రంజింపజేసేలా ఐదు కళా బృందాలతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పాఠశాల విద్యార్థులను ఈ ఉత్సవాల్లో భాగస్వాములు చేస్తున్నారు. డీఈవో పర్యవేక్షణలో వారికి శిక్షణ ఇస్తున్నారు.

5వేల మందికి అనుమతి: ఎస్పీ

వేడుకలను వీక్షించడానికి ఐదువేల మందికి అనుమతి ఇస్తున్నట్లు అర్బన్ ఎస్పీ తెలిపారు. 800 మంది పోలీసులతో పరేడ్ నిర్వహిస్తున్నామన్నారు. స్టేడియంలోకి రావడానికి ఆరు ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేటగిరీవారీగా పాస్‌లు కేటాయించి, అనుమతిస్తామన్నారు. ఆగస్టు 15వ తేదీన తిరుపతిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. సుమారు 2వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం అధికార పర్యటన ఖరారైతే బందోబస్తుపై స్పష్టత వస్తుందన్నారు. రాయలసీమ జిల్లాల నుంచి బలగాలను బందోబస్తుకు రప్పిస్తున్నారు.

సిద్ధం చేస్తున్న శకటాలు

రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఈసారి 12 శకటాలు ప్రదర్శించనున్నట్లు సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ) కిరణ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును శకటాల రూపంలో కళ్లకు కట్టినట్లు ప్రదర్శనకు సిద్ధం చేస్తున్నారు. ఎస్వీయూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఈద్గా మైదానంలో శకటాలు తయారీ



గౌరవ వందనమిలా..



తారకరామా స్టేడియంలో భద్రతా ఏర్పాట్లపై చర్చిస్తున్న అభిషేక్‌మహంతి



తనిఖీ చేస్తున్న డాగ్, బాంబ్ స్క్వాడ్

ఏర్పాట్లు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖలు కలిపి ఓ శకటంగా, రెండోది.. సీఆర్‌డీఏ ఎనర్జీ, ఐటీది కాగా, మూడోది.. పాఠశాల విద్యాశాఖ, నాల్గవది అటవీ శాఖ.. గ్రామీణాభివృద్ధి, ప్రణాళికశాఖ, సెర్ప్ విభాగాలది ఐదోదిగా, వైద్యఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖలది ఆరోదిగా, ఏడోది జలవనరులశాఖ, ఎనిమిదోది టీటీడీ, తొమ్మిదోది సాంఘిక సంక్షేమశాఖ, పదోది స్వచ్ఛాంధ్రప్రదేశ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గృహనిర్మాణశాఖ, అర్బన్, రూరల్ కలిపి 11వదిగా, 12వ శకటంగా పర్యాటకం, సాంస్కృతిక శాఖలది ఉంటుందని జేడీ వివరించారు. ఇక మున్సిపల్ ఇంజనీరింగ్ పర్యవేక్షణలో స్టేడియంలో గ్యాలరీలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. 20 మొబైల్ టాయిలెట్స్, మరో 20 తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.





కవాతు సాధన చేస్తున్న పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్లు

చంద్రగిరిలో 'గాయత్రి' షూటింగ్

చంద్రగిరి: చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం 'గాయత్రి' చిత్ర షూటింగ్ జరిగింది. అలీ, అనసూయ, గీతాసింగ్‌లపై హాస్య సన్నివేశాలను చిత్రీకరించారు. డాక్టర్ ఎం.మోహన్‌బాబు ప్రధాన పాత్రలో చిత్రీకరణ నిర్మితమవుతున్న ఈ సినిమాకు దర్శకుడు మదన్. ఈనెల 24వ తేది వరకు చంద్రగిరి పరిసరాల్లో షూటింగ్ జరగనుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, నటుడు డాక్టర్ ఎం.మోహన్‌బాబు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



సినిమా షూటింగ్‌లో పాల్గొన్న సినీనటులు

వరసిద్ధుడి హుండీ ఆదాయం రూ.47.96 లక్షలు

ఐరాల(కాణిపాకం): స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.47.96 లక్షలు వచ్చినట్లు ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. శనివారం ఆలయ ఆశీర్వాద మండపంలో హుండీ లెక్కింపు జరిగింది. ఇందులో భక్తులు నగదుతోపాటు, 160 గ్రాముల బంగారం, 290 గ్రాముల వెండి, 338 యూఎస్ డాలర్లు, 30 యూఏఈ దిరామ్స్, 5 యూరోలు, 80 న్యూజిలాండ్ డాలర్లు సమర్పించారు అన్నదాన సత్రం వద్ద ఉన్న హుండీ ద్వారా రూ.3,320 లభించగా, రూ.54,500 పాత కరెన్సీ వచ్చినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు ప్రసాద్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

◆ **చంద్ర గ్రహణం ఎఫెక్ట్**

రేపు శ్రీవారి ఆలయం

10గంటల పాటు మూసివేత

ఆంధ్రజ్యోతి, తిరుమల: చంద్రగ్రహణం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయాన్ని సోమవారం పదిగంటల పాటు మూసి వేయనున్నారు. సోమవారం రాత్రి 10.52 నుంచి అర్ధరాత్రి 12.48 వరకు చంద్రగ్రహణం సంభవిస్తుంది. గ్రహణ మొదలయ్యే సమయానికి ఆరుగంటల ముందుగా శ్రీవారి ఆలయం మూసివేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు. గ్రహణం వీడాక మంగళవారం వేకువజామున రెండు గంటలకు ఆలయం తెరిచి మహాశుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. మూడు గంటల నుంచి యథావిధిగా సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన, తదితర పగటిపూట సేవలు, సర్వదర్శనం కొనసాగుతుంది. చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం ఉదయం వీఐపీబ్రేక్, విశేషపూజ, పగలు జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ, ఆన్‌లైన్ రూ.300టికెట్లు, పున్నమి గరుడసేవను రద్దు చేసినట్లు టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. దివ్యదర్శనానికి కూడా ఆరు వేల టోకెన్లు జారీచేస్తుండడంతో కాలినడక భక్తులకు మధ్యాహ్నంలోపే దర్శనం చేయిస్తారు. మధ్యాహ్నం నుంచి అన్నదాన భవనం, ఇతర కౌంటర్లలో అన్నపానీయాల వితరణ ఉండదు. మంగళవారం వేకువజామున రెండు గంటల నుంచి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోకి భక్తులను అనుమతిస్తారు.

కమనీయం రథోత్సవం



రథోత్సవానికి హాజరైన అశేష ప్రజానీకం

పుత్తూరు: ద్రౌపదీ సమేత ధర్మరాజుల వార్షిక ఉత్సవాల్లో శనివారం మహారథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దుర్యోధన దుశ్శాసనులను సంహరించిన పాండవులు ద్రౌపదీదేవితో కలసి మహారథాన్ని అధిరోహించి ఊరేగారు. వివిధ పుష్పాలంకరణతో, విద్యుత్ దీపాలంకరణతో ఆకర్షణీయంగా ఉన్న రథాన్ని గాలి భానుప్రకాష్, మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, ఎంపీపీ గంజి మాధవయ్య, తహసీల్దార్ రంగస్వామి పూజలు నిర్వహించి లాంఛనంగా రథాన్ని లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం నాయకులు పాండవుల వేషధారణతో ఊరేగారు. రథోత్సవంలో వేలాది మంది పాల్గొని రథంపై ఉప్పు, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం స్థానిక కమ్మ సంఘం ఆధ్వర్యంలో జరగగా కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కిష్టప్ప మొదలి, సభ్యులు శివలింగారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుత్తూరు సీఐ సాయినాథరావు, ఎస్ఐ హనుమంతప్ప గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

పాండవుల విజయ దరహాసం



రథోత్సవంలో ఆకట్టుకున్న పాండవుల వేషధారణ

తెలుగు సంస్కృతికి సినీ సొబగులద్దిన కళాతపస్వి

కె.విశ్వనాథ్ సన్మాన సభలో వక్తలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): తెలుగు సంస్కృతికి సినీ సొబగులద్దిన కళాతపస్వి కె.విశ్వనాథ్ అని పలువురు వక్తలు ప్రశంసించారు. శనివారం ఎస్వీయూ సెనేట్‌హాల్‌లో ఎస్వీయూనివర్సిటీ - తిరుపతి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, ప్రఖ్యాత సినీ దర్శకుడు కె.విశ్వనాథ్‌కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వీసీ దామోదరం మాట్లాడుతూ.. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ప్రతి సినిమా దేనికదే విశిష్టత ను కల్గి ఉంటుందన్నారు. ఒక్కో సినిమా ఒక్కో మైలురాయిగా నిలిచిందన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను తన సినిమాలతో ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప దర్శకుడు అన్నారు. రెక్టార్ భాస్కర్ మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు చూసిన విశ్వనాథ్ సినిమాలు గుర్తుకొస్తున్నాయన్నారు. రిజిస్ట్రార్ దేవరాజులు మాట్లాడుతూ.. ఇటువంటి గొప్ప సినీ దర్శకుడు వర్సిటీకి రావడం శుభసూచకమన్నారు. ఈసీ సభ్యుడు గురుప్రసాద్ మాట్లాడుతూ.. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఆయనకు రావడం తెలుగు సంస్కృతికి లభించిన గుర్తింపుగా భావించాలన్నారు. ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రతినిధులు సురేంద్రనాయుడు, మనోహర్ మాట్లాడుతూ.. విశ్వనాథ్‌కు సన్మానం అంటే.. తెలుగు సంస్కృతిని సత్కరించుకున్నట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కె.విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్ తదితరులు

దైవం మానుష్యరూపేణా ఉందనే నమ్మకం: కె.విశ్వనాథ్

'పట్టుమని పది రోజులు కూడా గడవలేదు.. విజ్ఞాన్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించాను.. అంతలోనే తిరుపతి ఎస్వీయూలో సన్మానం. ఈ యూనివర్సిటీ నుంచి కూడా డాక్టరేట్ పొందినంత ఆనందంగా ఉంది. తిరుపతిలో అడుగుపెట్టగానే శ్రీవారి దర్శనం కూడా చేసుకోకుండానే ఆయన పేరుతో ఉన్న యూనివర్సిటీకి వచ్చాను. నా దర్శకత్వం వహించిన తొలి చిత్రం రీల్‌ను శ్రీవారి ముందు ఉంచాను. ప్రతి సినిమా పేరూ ఎస్ అనే అక్షరంతోనే ప్రారంభమయ్యేలా చూస్తున్నాం. ఇది శ్రీవారిపై నాకున్న నమ్మకం. అందుకే ప్రతి సినిమా విజయవంతమైంది. సిరివెన్నెల సినిమాలోని పాత్రలు ఎవరి సానుభూతినీ కోరుకోవు. అవయవలోపం ఉన్నప్పటికీ మిగతా సమూహంతో సమానంగానే మనుగడ సాగించేలా తీర్చిదిద్దాం. బహుశా మనిషికి ఒక రూపంలో ఎదురయ్యే సమస్యకు మరో రూపంలో అధిగమించే విధంగా భగవంతుడు పరిష్కారాన్ని చూపుతాడేమో అన్పిస్తోంది. ఈ విధంగా చూస్తే దైవం మానుష్యరూపేణా ఉందనే నమ్మకం కలుగుతోంది' అని ప్రఖ్యాత సినీ దర్శకుడు డాక్టర్ కె.విశ్వనాథ్ తన మనోభావాన్ని పంచుకున్నారు. పడికట్టు మాటలు మాట్లాడటం తనకు చేతకాదన్నారు. తన ఆలోచనలన్నింటినీ సినిమాల రూపంలోనే అందించానన్నారు. నిశ్శబ్దం భయంకరమైనదన్నారు. ఆహూతులు తన సినిమాల గురించి ఏమైనా సందేహాలుంటే అడగాలన్నారు. దీనికి ఉద్యోగులు ఉత్సాహంగా వివిధ ప్రశ్నలు సంధించారు. విశ్వనాథ్ వారికి చమత్కారంతో కూడిన జవాబులిచ్చారు.



కార్పొరేట్ వింగ్‌ను ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్ నరసింహా యాదవ్

'రమాదేవి'లో క్యాష్‌లెస్ వైద్యం

● కార్పొరేట్ వింగ్ ప్రారంభించిన తుడా ఛైర్మన్

తిరుపతి (వైద్యం): ఈఎస్ఐ కార్మికుల నుంచి కార్పొరేట్ ఉద్యోగుల వరకు తిరుపతిలోని రమాదేవి ఆసుపత్రిలో క్యాష్‌లెస్ వైద్యం అందుబాటులో రావడం అభినందనీయమని తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం శ్రీరమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో శనివారం ఏర్పాటు చేసిన కార్పొరేట్ వింగ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తూ అందరి మన్ననలు అందుకోవడం వల్లే అనేక వైద్య పథకాలకు రమాదేవికి గుర్తింపు వచ్చిందన్నారు. కార్పొరేట్ సర్వీస్ సెంటర్ ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన వైద్యసేవలు పొందేలా నెట్‌వర్క్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించామని ఆస్పత్రి అధినేత డాక్టర్ డీబీ శశిధర్‌రెడ్డి తెలిపారు. హెల్ప్‌లైన్ వ్యవస్థ ద్వారా ఫోన్ చేసిన నిమిషాల్లోనే ఉచిత అంబులెన్స్ సౌకర్యం అందిస్తామన్నారు. త్వరలోనే ఎన్టీఆర్ వైద్యసేవ, ఈహెచ్ఎస్ ద్వారా ఉచితంగా డయాలసిస్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఐటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీఎస్ నటరాజన్, ఐఐఎస్ఈఆర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీ, సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ డీబీ రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యా ప్రమాణాల పెంపుపై

సిద్ధార్థలో వర్క్‌షాపు

నారాయణవనం: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సాంకేతిక విద్యాప్రమాణాలను మెరుగుపరచడంపై పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్, ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ అడ్వయిజర్ డాక్టర్ శివకుమార్‌క్రిష్ణన్ మాట్లాడుతూ సాంకేతిక విద్యలో వినూత్నంగా పరిశోధనలను ప్రయోగశాల్లో ఎలా నిర్వర్తించాలో తెలియజేశారు. అనంతరం వర్క్‌షాపులో పాల్గొన్న అధ్యాపకులకు, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కళాశాల ఛైర్మన్ అశోకరాజు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ వారు ఈ వర్క్‌షాపును తమ కళాశాలలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాపులో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శివకుమార్‌క్రిష్ణన్

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

శ్రీకాళహస్తి: పట్టణంలోని సన్నిధివీధిలో గల పురపాలక పాఠశాల విద్యార్థులకు శనివారం నాగమల్లి కృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. నాగమల్లి కృష్ణమూర్తి 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు రాజశేఖర్ ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అక్బర్‌బాషా, రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యా సామగ్రి అందిస్తున్న దాతలు

'ఆస్తుల పంపిణీ'ని సద్వినియోగం చేసుకోండి

జడ్పీ సీఈవో రవికుమార్ పిలుపు

శ్రీకాళహస్తి రూరల్: ప్రభుత్వం నెలవారీ చేపడుతున్న ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో రవికుమార్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండల కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలంలోని లబ్ధిదారులకు రూ.13.32 కోట్లు, పురపాలక సంఘం పరిధిలో రూ.3.66 కోట్లు, ఏర్పేడు మండలంలో రూ.7 కోట్లు, రేణిగుంటలో రూ. 6.97 కోట్లు, తొట్టంబేడులో రూ.1.52 కోట్లు పంపిణీ చేసినట్లు సీఈవో తెలిపారు. వెలుగు, హార్టికల్చర్, వ్యవసాయం, ఉపాధి, తదితర పథకాలకు ఈ పంపిణీ చేపట్టినట్లు వివరించారు. ముక్కంటి పాలకమండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు, ఎంపీపీలు విజయలక్ష్మి, పోలమ్మ, జడ్పీటీసీ చెంగయ్య, అనసూయమ్మ, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

స్నేహం ఎంతో గొప్పది

శ్రీకాళహస్తి: స్నేహం ఎంతో గొప్పదని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి అన్నారు. పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో గల చైతన్య పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ ఒక వ్యక్తి గుణగణాలను అతడి స్నేహితులను బట్టి చెప్పవచ్చన్నారు. కార్యక్రమంలో బాలాజీ, సురేష్‌రెడ్డి, ప్రశాంతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఫ్యాక్షనిజం బుద్ధులు మానుకోవాలి

● టీడీపీ నేతల హితవు

శ్రీకాళహస్తి: ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి ఫ్యాక్షనిజం బుద్ధులు మానుకోవాలని టీడీపీ నేతలు హితవు పలికారు. శనివారం వారు సీఎం చంద్రబాబుపై నంద్యాల ఉప ఎన్నికల సభలో జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శ్రీకాళహస్తిలో నిరసన వ్యక్తం చేశారు. జగన్ దిష్టిబొమ్మను వీధుల్లో ఊరేగించి, దహనం చేశారు. ప్రతిపక్ష వైసీపీ నేత తన హోదాను మరచి ఫ్యాక్షనిజం మాటలు మాట్లాడటం బాధాకరమన్నారు. ఫ్యాక్షనిజం నీడలో పుట్టి, పెరిగిన జగన్ కు ఆ బుద్ధులు ఇంకా పోలేదన్నారు. ఇలాంటి నేతకు ఓట్లు వేస్తే ప్రజాస్వామ్యంలో రక్షణ లేకుండా పోతుందన్నారు. జగన్ కు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. జగన్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎం.పార్థసారధి, విజయకుమార్, దశరధాచారి, పులి రామచంద్ర, కె.రమేష్, షాకీరాలీ, కృష్ణమనాయుడు, జిలానీ, మస్తాన్, ప్రమీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

జగన్ కు మతి భ్రమించింది

శ్రీకాళహస్తి రూరల్: ప్రతిపక్ష నేత జగన్ కు మతి భ్రమించి సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్ మండిపడ్డారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేత కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం


ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు, వైద్య సిబ్బంది

శ్రీకాళహస్తి రూరల్: తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాచగున్నేరి సర్పంచ్ జగన్నాధం నాయుడు అన్నారు. శనివారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. హెచ్ ఎం సురేష్‌బాబు మాట్లాడుతూ ముర్రుపాలతో చిన్నారులలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త ఎస్.వనజ, ఉపాధ్యాయుడు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు రూ.10వేల కోట్లు కేటాయించాలి

● ప్రధానికి పీఆర్ మోహన్ వినతి

శ్రీకాళహస్తి:దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు యేటా రూ.10 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో శనివారం ఆయన ప్రధానిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపే గ్రామీణ క్రీడాకారులకు నగదు, ఇంటిస్థలాలు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డుకు ఏపీకి చెందిన వెన్నం జ్యోతి, సురేఖ, మైనేని సాకేత్ ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

శ్రీకాళహస్తి: ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని శ్రీకాళహస్తి తహసీల్దారు సుబ్రహ్మణ్యం తెలిపారు. శ్రీకాళహస్తి తహసీల్దారుగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.


సుబ్రహ్మణ్యంను అభినందిస్తున్న సిబ్బంది

ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు తహసీల్దారు రమేష్ బాబు, డిప్యూటీ తహసీల్దారు సుధీర్, ఆర్ఐ సంతోష్, సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

'అందరికీ ఇళ్ళు'పై అవగాహన కల్పించండి

శ్రీకాళహస్తి: ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద చేపట్టిన అందరికీ ఇళ్లు పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని టిట్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కరరావు కోరారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఆయన కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో మొదటి విడతగా 2,916 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. అర్హులను కూడా ఎంపిక చేశామన్నారు. ఈ పథకం కింద మూడు విభాగాలుగా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.వీటిల్లో ఏ ఇల్లు కావాలో లబ్ధిదారులే ఎంపిక చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, కేంద్రం రూ.1.50 లక్షలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన సొమ్ము లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామన్నారు. ఈ పథకానికి రూ.6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండి, సొంత ఇల్లు లేని వారు అర్హులని చెప్పారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, అర్హులను ఎంపిక చేస్తారని తెలిపారు. కాగా, పక్కా గృహాల దరఖాస్తుల్లో కొన్ని మాయమవుతున్నాయని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ పథకంలో ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు తీసుకోకపోవడం, లబ్ధిదారుల జాబితాను ఇవ్వక పోవడం బాధాకరమన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరరావు

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థ సారధి, ఇన్ ఛార్జి కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారిణి సాయిలీల, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుడు షాకీరాలీ, పట్టణ బ్యాంకు వైస్ చైర్మన్ రామచంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల కోసం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ దశరధాచారి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో వివిధ కులాల నేతలతో జరిగిన సమన్వయ సమావేశంలో దశరధాచారి మాట్లాడుతూ... కాపు, బీసీ, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ప్రభుత్వం ప్రత్యేక పెడరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీతో రుణాలు అందిస్తున్నారని తెలిపారు. అర్హులైనవారు ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ రుణాలపై అవగాహన కల్పించేందుకు 8వ తేదీన శ్రీకాళహస్తిలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బుజ్జి,ఎంఎస్ రెడ్డి, ఉమేష్, జిలానీ, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	ఫిదా
బలరాం	గౌతమ్‌నందా
శ్రీనివాస	దర్శకుడు
విజయలక్ష్మి	నక్షత్రం
ఆర్.ఆర్	మాయామాల్
రామచంద్ర	దువ్వాడ జగన్నాధం

కార్మికులకు ఆర్థిక సాయం

శ్రీకాళహస్తి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్తుల పంపిణీలో భాగంగా శనివారం ఏడుగురు భవన నిర్మాణ కార్మికులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేసినట్లు కార్మికశాఖ అధికారి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురవమ్మ (ఏర్పేడు)కు రూ.50 వేలు, శ్రీకాళహస్తికి చెందిన నాగరాజుకు రూ.50 వేలు, శ్రవంతి, సుబ్రహ్మణ్యం, వేలు, మునికుమార్‌కు తలా రూ.20 వేలు, రేణిగుంటకు చెందిన లోకేష్, వేలు, జాఫర్‌కు రూ.20వేలు వంతున పంపిణీ చేశారు.

ఆర్టీసీ ఈయూ నూతన కమిటీ ఎంపిక


సమావేశంలో పాల్గొన్న ఈయూ కమిటీ సభ్యులు

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా బి.బాలాజీ,కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంసీ రాయులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్ వీఎస్ బాబు, డిపో కార్యదర్శి అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సమక్షంలో ఒక్కటైన ప్రేమజంట


వివాహం చేసుకున్న ప్రేమజంట

శ్రీకాళహస్తి అర్బన్: పెద్దల నుంచి రక్షణ కావాలంటూ ఓ ప్రేమ జంట శనివారం శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసులను ఆశ్రయించింది.సీఐ వేణుగోపాల్ కథనం మేరకు... శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు దళిత కాలనీకి చెందిన వృద్వీ శ్రీకాళహస్తి పట్టణంలో జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నెల్లూరు జిల్లా పెళ్లకూరు మండలం పునబాక గ్రామానికి చెందిన సుధామణి అనే యువతి శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎం కోర్సు చదువుతోంది. వీరిద్దరికి రెండేళ్ళ క్రితం పరిచయం ఏర్పడి, ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వారి పెళ్లికి పెద్దలు నిరాకరించడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇరువురి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి,వారిసమక్షంలో దండలు మార్చి ఒక్కటి చేశారు.కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న వృద్ధురాలి నుంచి బంగారు అపహరణ

శ్రీకాళహస్తి అర్బన్: ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడ నుంచి 32 గ్రాముల బంగారు గొలుసు దొంగలు అపహరించిన ఘటన శ్రీకాళహస్తిలోని గాంధీవీధిలో చోటుచేసుకుంది. బాధితురాలి కుమారుడు కోటేశ్వరరావు కథనం మేరకు... విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి చంద్రమౌళి,సావిత్రమ్మ దంపతులు గాంధీవీధిలో ఒంటరిగా ఉంటున్నారు. శుక్రవారం రాత్రి వారు ఇంటి గ్రిల్ గేటుకు తాళం వేసి, దాని చెవిని అక్కడే పక్కగా ఉంచారు. దొంగలు ఆ తాళం చెవితో తలుపు తీసుకుని ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రపోతున్న సావిత్రమ్మ మెడలో ఉన్న 32 గ్రాముల బంగారు ఆభరణాన్ని తీసుకుని జారుకున్నారు. ఉదయం లేచి చోరీ జరిగినట్లు గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
మదనపల్లె జోన్
ఆదివారం 6, ఆగస్టు 2017

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

పెద్దతిప్పసముద్రం: ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు పీటీఎం మండలంలో కొనసాగుతున్నాయి. శనివారం నాటి దీక్షల్లో పాల్గొన్న మండల కన్వీనర్ రామప్ప, మాజీ కన్వీనర్ చంద్ర, వెంకటప్పలు మాట్లాడుతూ వర్గీకరణకు మద్దతుగా సీఎం చంద్రబాబునాయుడు నిలబడాలని తమ న్యాయమైన కోరికను ప్రభుత్వం మన్నించి ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డి మాండ్ చేశారు.



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సీఎంపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ

జగన్ దిష్టిబొమ్మల దహనం


తంబళ్లపల్లెలో...

ములకలచెరువు/పెద్దమండ్యం/తంబళ్లపల్లె/కురబలకోట /పెద్దతిప్ప సముద్రం: జగన్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ముంబై-చెన్నై జాతీయ రహదారిపై శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు గుత్తికొండ త్యాగరాజు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కేవీ రమణాలు మాట్లాడుతూ అధికార వ్యామోహంతోనే సీఎం చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. జగన్ ఫ్యాక్షన్ భాషను మానుకోవాలని హితవు పలికారు. జగన్ పై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నరసింహారెడ్డి, కోఆప్షన్ మౌలా, మండల ప్రధాన కార్యదర్శి సిగి నరసింహులు, నాయకులు కట్టా హరినాథ్, మంజునాథరెడ్డి, గొడ్డుమూరు రవి, రామాంజులు, కులదీప్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

● తంబళ్లపల్లె మండల కేంద్రంలోని హరితకూడలిలో శనివారం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ అపారఅనుభవం ఉన్న సీఎం పై వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబును విమర్శించే అర్హత జగన్ కు లేదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్ర, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉత్తమరెడ్డి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పీజే శివారెడ్డి, నాయకులు రఘుపతి, అమర, ధనశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.


పెద్దమండ్యంలో...

● పెద్దమండ్యం మండల కేంద్రంలో మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో జగన్ సీఎం చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రతి హోదా మరచి ఇష్టానుసారం మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్, నాయకులు బీవీ రమణ, మాతమ్మ, గరీమున్నీసా, విశ్వనాథరెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

● కురబలకోట మండలం అంగళ్లలో టీడీపీ నేతలు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్రయాదవ్, ఎంపీపీ భూమిరెడ్డి మాట్లాడుతూ జగన్ అధికార వ్యామోహంతో వీటిని మరచి విమర్శలు చేయడం తగదన్నారు. నియంతపోకడలతో తన పరువును దిగజార్చుకుంటున్నాడన్నారు. జగన్ పై ముదివేడు ఎస్ఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కామకోటి ప్రసాద్ రావు, కొమ్మద్ది ఖలీల్, రుద్ర బాలకృష్ణ, నార్లపల్లె చంద్రారెడ్డి, కేసీ రామచంద్ర, జంగా యల్లారెడ్డి, తిమ్మరాయుడు, శ్రీనివాసులు, బావాజి, రాజారెడ్డి, తోట అశోక్, డిష్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.


కురబలకోటలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

● పెద్దతిప్పసముద్రం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఈశ్వర్, టీడీపీ మండల కన్వీనర్ బందార్ల రాము, నాయకులు శ్రీనివాసులు, హరిప్రసాద్, శివానంద, సికిందర్, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

● బి.కొత్తకోట మండల తెలుగు యువత అధ్యక్షుడు బొమ్మసాని నాగ ఆధ్వర్యంలో శనివారం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీఎం చంద్రబాబునాయుడుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తగదన్నారు. జగన్ తీరు మార్చుకోవాలన్నారు. జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనాగరిక మాటలతో నంద్యాలలో వైసీపీ పరాభవం తప్పదన్నారు.


ములకలచెరువులో...


బి. కొత్తకోటలో...

ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, మండల నాయకులు నారాయణస్వామిరెడ్డి, మొటుకు శివ, సిద్ధారెడ్డి, కుమార్, కిట్టన్న, దుర్గారెడ్డి, ఆంజి, ఎండీ మస్తాన్ , ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమాధిలో శవంపై వదంతులు

పరిశీలించిన పోలీసులు


మహిళ సమాధిపై మట్టిని తోడేసిన దృశ్యం

ములకలచెరువు: మండల పరిధిలోని చౌడసముద్రంలో ఓ మహిళ సమాధిపై మట్టి తొలగించి ఉండటంతో శవం ఎత్తుకెళ్ళారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చౌడసముద్రంకు చెందిన ఎస్. హైదర్‌వల్లి భార్య హుస్సేన్ బీ(40) ఫిబ్రవరి 2న అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని గ్రామం బయట ఉన్న ముస్లిం శ్మశాన వాటికలో ఖననం చేశారు. ఆమె చనిపోయి ఆరునెలలు కావస్తుండడంతో శనివారం సమాధి చదివింపులుచేసేందుకు కుటుంబీకులు శ్మశాన వాటికకు వచ్చారు. ఆమె సమాధి వద్ద చూడగా మట్టి తోడేసి ఉండడంతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు.శవం అందులో ఉందోలేదో అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఈశ్వరయ్య గ్రామానికి చేరుకుని సమాధిని పరిశీలించారు. వర్షం కురిసి నీరు నిల్వ ఉండడంతో సమాధి కుంగిపోయి ఉండొచ్చని గుర్తించారు.

జడ్పీహైస్కూల్ హెడ్‌మాస్టర్ బదిలీ

ములకలచెరువు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ రషీదాబాను పెద్దమండ్యం మండలం కలిచెర్ల జడ్పీహైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో వాల్మీకిపురం ఉర్దూ హైస్కూల్ హెచ్ ఎం శశికళమ్మ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడికి బదిలీపై వచ్చిన శశికళమ్మ ఇదే పాఠశాలలో చదువుకున్నారు. అలాగే సీఈటీ లీలాప్రభ మదనపల్లె జడ్పీహైస్కూల్‌కు బదిలీ కాగా బురకాయలకోట పీఈటీ సరోజమ్మ ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఎంఈవో వెంకటరమణ తెలిపారు.

సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే శంకర్

బి.కొత్తకోట: నియోజకవర్గంలో రూ.19.60కోట్లు నెలవారి ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ శనివారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యంగా చంద్రన్న బీమా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద సీఎం సహాయనిధిని పంపిణీ చేశారు. నియోజకవర్గానికి 3450 పక్కా గృహాలు మంజూరు చేశామన్నారు. బి.కొత్తకోట మండల సమాఖ్య రూ.2.50కోట్ల చెక్కును పంపిణీ చేశారు. హంద్రీ-నీవా నీళ్లు త్వరలోనే రానున్నాయన్నారు. నియోజకవర్గంలో వందకిలోమీటర్లు తారురోడ్లు వేయించామన్నారు. రూ.80కోట్ల సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. హార్టికల్చర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై కాల్చినా తప్పుడు లేదంటూ విపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఖండించారు. మండలంలో 30పడకల ఆసుపత్రికి, తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిస్ట్రార్ కార్యాలయం ప్రారంభ దశకు చేరుకున్నాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, జడ్పీటీసీ ఈశ్వరప్ప, ఎంపీడీవో ధనలక్ష్మి, హౌసింగ్ డీఈలు బాలాజి, రమేష్‌రెడ్డి, పంచాయతీ ఏఈ శ్రీనివాసులు, ఎంఈవో రెడ్డిశేఖర్, తహసీల్దార్ హనుమంతు, వెలుగు ఏపీఎం హరినాథ్, ట్రాన్స్‌కో ఏఈ హరికుమార్, ఆరు మండలాల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ .. హాజరైన లబ్ధిదారులు

వనాల పెంపునకు ప్రభుత్వం కృషి

వనాల పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండలంలోని వర్రోళ్లపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారుమండలంలో 40 ఎకరాల్లో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డి, కుమార్, చౌడప్ప, డేరంగుల నారాయణ, గోపి, ఆనంద్, నాగ, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి బీసీల సమస్యలు

బి.కొత్తకోట: బీసీ సంక్షేమ సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్రయాదవ్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామిలు పేర్కొన్నారు. శనివారం నూతన తహసీల్దార్ కార్యాలయంలో నియోజవకర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. పెరిగిన ధరల ప్రకారం బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 50శాతం పెంచాలన్నారు.

నియోజకవర్గం, డివిజన్ కార్యవర్గం ఎన్నిక

బీసీ సంక్షేమ డివిజన్ అధ్యక్షుడు మనిగే భాస్కర్‌నాయుడు, నియోజకవర్గ అధ్యక్షుడు రవిశేఖర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కుడుం శరత్ , ప్రధాన కార్యదర్శి మొటుకు శివ, కార్యదర్శులు కుప్పస్వామి, నాగరాజు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో గుత్తికొండ త్యాగరాజు, డేరంగుల నారాయణ, కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.


డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌నాయుడిని అభినందిస్తున్న బీసీ నాయకులు

ఘనంగా ధ్వజారోహణం

నగరి: చింతలపట్టెడలో వెలసి ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్ళకు ఘనంగా ధ్వజారోహణం జరిగింది. శనివారం ఆలయంలో ధ్వజారోహణం(కొడెక్కుట) కార్యక్రమం అనంతరం మహాభారతం ప్రారంభించారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాల అనంతరం ఈ నెల 13వ తేదీ ఆదివారం అగ్నిగుండ ప్రవేశం జరగనుంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు నటరాజన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కావించారు. భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



అప్పలాయగుంటలో శ్రీవారి ఊంజల్‌సేవ

వడమాలపేట: అప్పలాయగుంటలోని ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి ఊంజల్‌సేవ, గ్రామోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శనివారం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, అర్చన నిర్వహించారు. సర్వదర్శనం అనంతరం సాయంత్రం పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిని సర్వభరణాలు, పూలమాలలు, విశేష అలంకరణలతో ఊయలలో అలంకరింపచేశారు. అర్చకులు వేదమంత్రాలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, మేళతాళాలతో పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి మాడవీధుల్లో విహరించారు. భక్తులు నారికేళ కర్పూర నిరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు, ఆలయాధికారులు శ్రీనివాసరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం గోప్యం : ఎక్సైజ్ ఎస్ఐ



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వడమాలపేట: బెల్టు దుకాణాల నిర్వహణపై అందజేసే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతూ వెంటనే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ చెప్పారు. వడమాలపేట మండలం ఎస్‌వీ పురంలో శనివారం డ్వాక్రా మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపులపై మహిళలు చైతన్యవంతులై 7680064621 ఫోన్ నంబరుకు కాల్ చేస్తే వారి పేరును రహస్యంగా ఉంచుతూ వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం బెల్టుషాపు నిర్వహిస్తూ పట్టుబడితే ఆరు నెలలు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. మహిళా సంఘాల సభ్యులు బెల్టుషాపులపై నిఘా ఉంచుతామని, అక్రమంగా విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు సీసీ జి.కె.రెడ్డి, సర్పంచ్ చంద్రమ్మ, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ



నారాయణవనం: మండలంలోని గోవిందప్పనాయుడు కండ్రిగ, పెద్ద హరిజనవాడలోని ప్రాథమికోన్నత పాఠశాలకు చెన్నైలోని శ్రీ దేవీనాథ్ మిషన్ వారి ఆధ్వర్యంలో కైలాసకోనలో స్థాపించిన శివశక్తి ఆశ్రమ నిర్వాహకులు కంప్యూటర్లను వితరణగా అందించారు. ఈ మిషన్ వారు పాఠశాలలకు ప్రతి ఏటా విద్యా సామగ్రిని అందిస్తూ వస్తున్నారు. అయితే ప్రస్తుతం విద్యార్థులకు కంప్యూటర్ విద్య కూడా అందాలనే ఉద్దేశంతో ఈ కంప్యూటర్లను అందిస్తున్నామన్నారు. ఒక్కో కంప్యూటర్ విలువ 15 వేలు అని రెండు 30 వేల రూపాయలని తెలిపారు. విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కంప్యూటర్లు అందించినందుకు పాఠశాల తరపున వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శివశక్తి ఆశ్రమ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, సౌర్యరాజ్, సుభశ్రీ, గణేష్, మహేంద్రశర్మ, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, మల్లికలు, ఉపాధ్యాయులు నాగరాజు, రవికుమార్, సురేష్‌బాబు, రేణుక, భారతి, దేవరాజు పాల్గొన్నారు.

ఘనంగా ద్రౌపదీ, ధర్మరాజుల వార్షిక ఉత్సవాలు



నారాయణవనం: నారాయణవనం మేజర్ పంచాయతీలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామివారి వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాగిలేరు గ్రామస్థుల ఉత్సవ మూర్తులకు విశేష పూజలు చేశారు. ఈ ఉత్సవాలు ఈ నెల 14 వరకు జరుగుతాయి. 13న సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని 130 రూపాయలు కట్టి కంకణం ధరించి అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

ఎంపీడీవోగా ఉషాసుందరి

పిచ్చాటూరు: ఎంపీడీవోగా ఉషాసుందరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణవనంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై పిచ్చాటూరుకు ఎంపీడీవోగా వచ్చారు. సమస్యలు త్వరితగతిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మునెమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరిరాజు పాల్గొన్నారు.

వైభవంగా శని త్రయోదశి పూజలు



అభిషేకాల అనంతరం నందీశ్వరునికి అలంకారం

నాగలాపురం: నాగలాపురంలో వెలసిన శ్రీపల్లికొండేశ్వరాలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఒకటి లేక రెండుసార్లు వచ్చే ఈ శనిత్రయోదశి పూజకు ఉదయం నుంచే ఆలయం వేల మంది భక్తజనుల సందడితో పోటెత్తింది. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్ గురుక్కల్ ఆధ్వర్యంలో తమిళనాడు ప్రాంతం నుంచి ప్రత్యేకంగా వచ్చిన 5 మంది అర్చకులు ఆలయంలోని పరివార దేవతలకు అభిషేకాలు చేసి విశేషపూజలు జరిపారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలోని అన్నదాన మండపంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రదోష మండపంలోని నందీశ్వరునికి పంచామృతాలైన పాలు, పెరుగు, తెనె, నెయ్యి, చందనం, పన్నీరు, కొబ్బరి నీళ్లు మొదలగు వాటితో అభిషేకాలు చేసి ధీప, ధూప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో నందీశ్వరునికి పుష్పాలంకరణ చేసి మహాధీపారాధనలు చేపట్టారు. స్వామివారికి ధీపారాధన సమయంలో వేల మంది భక్తులు ఓం నమశ్శివాయ అంటూ శివనామస్మరణలతో ఆలయాన్ని మార్మోగించారు. ప్రదోష పూజానంతరం ఉత్సవమూర్తులైన శ్రీవాల్మీకేశ్వర స్వామికి, మరగదాంబికా అమ్మవారిని సుందరంగా ముస్తాబు చేసి ఆలయ ఆవరణలో ప్రాకారోత్సవం నిర్వహించారు. క్యూలైన్ల వద్ద భక్తులకు తోపులాటలు లేకుండా సత్యవేడు దాస్ ఆర్ట్ కళాశాల నుంచి వచ్చిన 30 మంది విద్యార్థులు వాలంటీర్లుగా వ్యవహరించారు. అలాగే నాగలాపురం ఎస్ఐ మునిస్వామి ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ చంద్రబాబు బృందం ఆలయంపై నిఘా ఉంచారు. అలాగే ఆలయం బయట వాహనాల రద్దీ అధికమవడంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఊత్తుకోట డిపో నుంచి సురుటుపల్లి టు చెన్నైకి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో బక్తుల ప్రయాణానికి సౌకర్యంగా మారింది. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ ఇన్‌చార్జ్ ఈవో మునిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ శరవణ, రికార్డ్ అసిస్టెంట్ దండపాణి, మధురెడ్డి, దీనా, పళని, మధు తదితరులు పర్యవేక్షించారు.

వైఎస్ జగన్‌పై పోలీసు కేసు



వెదురుకుప్పం పోలీస్‌స్టేషన్‌లో జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మోహనమురళి, నాయకులు

వెదురుకుప్పం: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై వెదురుకుప్పం పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు పి.మోహనమురళి, నాయకులు కేసు శనివారం పెట్టారు. వైఎస్ జగన్ వల్ల జాతీయ టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాయకులు, కార్యకర్తలకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల నంద్యాల పర్యటనలో వైఎస్ జగన్ టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు చేసే విధంగా బహిరంగంగా బెదిరింపులకు పాల్పడ్డాడని చెప్పారు. కాగా, చంద్రబాబునాయుడిని నడ్డిరోడ్డుపై కాల్చిచంపాలని చెప్పడం చూస్తుంటే.. జగన్ అతని వర్గీయుల నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్‌పై ఐపీసీ 503,504,507,120బీ సెక్షన్ల కింద కేసు నమోదు చూపి, అరెస్టు చేయాలని కోరారు. ఈ విషయమై ఫిర్యాదు అందుకున్న కానిస్టేబుల్ మోహన్ టీడీపీ అధ్యక్షుడు మోహనమురళికి రశీదు ఇచ్చారు. చౌకదుకాణం డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, నాయకులు రమణారెడ్డి, లోకనాథరెడ్డి, ఇరగమరెడ్డి ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఉన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం



నాగలాపురంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

నాగలాపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ టీడీపీ నాయకులు శనివారం జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు టీజె బాలాజీరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో జగన్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ప్రతిపక్షనేత ఇలా దిగజారిన స్థాయికి మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో నాయకులు పార్థిబన్, విజయకుమార్, ఆటోబాలాజీ, గుర్రప్ప, నమశ్శివాయం, వజ్రవేలు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో నడిపిన గీర్వాణి



కార్వేటినగరంలో శనివారం లబ్ధిదారులకు వివిధ శాఖలకు సంబంధించిన ప్రయోజనాలను జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి పంపిణీ చేశారు. కార్వేటినగరం మండలానికి చెందిన దయానిధికి సబ్సిడీ కింద ఆటోను మంజూరు చేయగా గీర్వాణి ఆ ఆటోను కొద్దిదూరం నడిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హరికృష్ణ, ఎంపీపీ జనార్దనరాజు, జడ్పీటీసీ గీత, ఎంపీడీవో రాజారావ్, సర్పంచ్ అమరావతి పాల్గొన్నారు.

-కార్వేటినగరం

వాహనాల చట్టంపై తప్పని సర్టిఫికెట్లు

సత్యవేడు: మోటారు వాహనాల చట్టంపై తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలని సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాది ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం కోర్టు ఆవరణంలో జరిగినన్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మద్యం తాగి వాహనాలను నడుపుతూ అనేక ప్రమాదాలకు గురై కారణమవుతున్న నేపథ్యంలో శిక్షణను కఠినతరం చేసినట్టు ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాన్ని నడిపితే రెండు వేలు జరిమానా, ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. అవసరాల నిమిత్తం ఇతరుల నుంచి నగదు పొందేటప్పుడు ప్రామిసరీ నోటీసులు రాసివ్వడం అందులో వడ్డీ రేటు తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. ఖాళీ ప్రామిసరీ నోట్లపై ఎట్టి పరిస్థితులో సంతకాలు చేయవద్దని ఆయన సూచించారు.

వేదనారాయణుడి సేవలో చెన్నై హైకోర్టు న్యాయమూర్తి

నాగలాపురం: నాగలాపురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేదనారాయణ స్వామి సేవలో శనివారం తమిళనాడు చెన్నై హైకోర్ట్ జడ్జ్ భవాని సుబ్రహ్మణ్యం కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయాధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారి దర్శనాంతరం ఆమెకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆలయ మర్యాదలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ షరాబ్ ఉదయకుమార్, సిబ్బంది మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు తక్కువంటూ ఉపాధి కూలీల ధర్నా



నాగలాపురం: కష్టపడి పనిచేసినా పనికి తగిన వేతనాలు అందడం లేదంటూ వెల్లూరు గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు శనివారం రోడ్డుపై భైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ పనిభారం ఎక్కువగా తీసుకుని కూలీలు మాత్రం రోజుకి 30 నుంచి 40 రూపాయలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. చాలీ, చాలని వేతనాలతో తమకు పూట గడవటం కష్టమవుతుందన్నారు. దీంతో కూలీలు ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు తరలి వెల్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2 గంటల సేపు పాటూ జరిగిన ఈ ధర్నా రాస్తారోఖోతో వాహన రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. నాగలాపురం హెడ్‌కానిస్టేబుల్ చంద్రబాబు సంఘటనా స్థలానికి వెళ్లి ఆందోళన కారులతో చర్చించారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు.

మద్యం షాపు వద్దంటూ ఆర్డీవోకు మహిళలు వినతి



విజయపురం: మాగ్రామంలో మద్యం షాపు వద్దంటూ మండలంలోని మహారాజపురం మహిళలు శనివారం ఆర్డీవో కోదండరామిరెడ్డికి పిర్యాదు చేశారు. మండలంలో ఎనిమిది మద్యం షాపులు ఉంటూ ఒక్క మహారాజపురం గ్రామంలో ఐదు షాపులు నెలకొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా రోడ్డుపై మద్యం షాపులు నిర్వహించడం వలన రోడ్డుపై మహిళలు నడవలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన యజమానులు మండలంలో ఎక్కడైన షాపులు నిర్వహించుకోవాలని కోరారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.



విద్యా సామగ్రి పంపిణీ

మదనపల్లె రూరల్: ఇంటర్మీడియట్‌లోనే విద్యార్థులు వారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తాహరికృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం యూఎంటీఎస్ పూర్వ విద్యార్థులు రూ.75వేల విలువ చేసే నోటుపుస్తకాలు, విద్యాసామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్, అధ్యాపకులు రమణకుమార్, శేఖర్‌రెడ్డి, మురళీమనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ఎన్నికతో సంబరాలు





మదనపల్లె,వాల్మీకిపురంలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

మదనపల్లెటౌన్: ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు గెలుపుతో మదనపల్లెలో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి చల్లపల్లె నరసింహారెడ్డి నివాసంలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ వెంకటయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అలాగే బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బండి ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, జర్మని రాజు, భగవాన్, జె.కె.వర్మ, అంజనమ్మ, వెంకటటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో వాల్మీకిపురంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గాంధీబస్టాండ్ సర్కిల్‌లో టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు హర్షదుల్లా, శంకర్‌రెడ్డి, రమణ, వెంకటస్వామి, సుబ్బారావు, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత జగన్‌కు లేదు

టీడీపీ నేతలు

మదనపల్లెటౌన్: ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత కూడా వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి లేదని మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బి.నరేష్‌కుమార్, దొమ్మలపాటి రమేష్‌లు పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల బహిరంగ సభలో సీఎంపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి టీడీపీ ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి పుర వీధుల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం టౌన్‌బ్యాంకు సర్కిల్ మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ జగన్ నిజస్వరూపం మరోసారి బయటపడిందన్నారు. సీఎంగా ఉన్న వ్యక్తినే చంపాలని బహిరంగసభలో వ్యాఖ్యానించడం జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శనమన్నారు. పది రోజుల్లో జరిగే నంద్యాల ఉప ఎన్నికల్లోనే ప్రజలు వైసీపీకి స్పష్టమైన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు రాటకొండ గుర్రప్పనాయుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్, కౌన్సిలర్‌లు బాబునాయుడు, బండి నాగరాజు, మందపల్లె వెంకటరమణ, రామిశెట్టి ఆంజనేయులు, ఎస్.ఏ.మస్తాన్, పోతుల విజయ్‌కుమార్, జంగాల శివరామ్, పులి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

కురబలకోట: అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కురబలకోటకు చెందిన యువకుడు మృతి చెందాడు. మండలంలోని కురబలకోట పంచాయతీ గంగంవారిపల్లెకు చెందిన నరసింహులు (33) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.కాగా శుక్రవారం రాత్రి టమోటాలోడును హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో అనంతపురం పట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంగంవారిపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబీకులు స్వగ్రామం తీసుకువచ్చి శనివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



మృతి చెందిన నరసింహులు

మృతురాలి కుటుంబానికి
రూ.5లక్షల ఆర్థిక సహాయం

మదనపల్లెటౌన్: ప్రమాదంలో మృతి చెందిన జి.ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు వన్‌డిపో ఇన్‌చార్జి మేనేజర్ కె.పెద్దన్నశెట్టి రూ.5లక్షల అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ 2017 ఫిబ్రవరి 23వ తేదిన కల్లుపల్లె వద్ద జరిగిన ప్రమాదంలో జి.ఈశ్వరమ్మ మృతి చెందినట్లు చెప్పారు. దీంతో గ్రూపు పర్సనల్ ఇన్సూరెన్స్ పథకం కింద రూ.5లక్షల మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ మొత్తాన్ని వారి ఆరుగురు పిల్లలకు చెక్కుల రూపంలో అందజేసినట్లు చెప్పారు.

అమ్మ‘ఒడి’కి అనాథ వృద్ధురాలు



వృద్ధురాలిని అమ్మఒడికి తీసుకెళ్తున్న ఆశ్రమ సిబ్బంది

మదనపల్లె అర్బన్: స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో పడివున్న ఓ అనాథ వృద్ధురాలిని శనివారం చిత్తూరుకు చెందిన అమ్మఒడి సిబ్బంది తమ ఆశ్రమానికి తీసుకెళ్లారు. కాగా వృద్ధురాలు నెలరోజులుగా ఇక్కడే ఉండి దుర్భర జీవితం గడుపుతోంది. స్థానిక వన్ టౌన్ ఏఎస్ఐ రమాదేవి వృద్ధురాలికి ఉదయం, సాయంత్రం వేళల్లో టిఫిన్ , భోజనం తెచ్చి పెడుతున్నారు. అయినా వృద్ధురాలి పరిస్థితి రోజురోజుకీ మరింత అధ్వానంగా మారుతుండటంతో రమాదేవి చిత్తూరుకు చెందిన అమ్మఒడి సిబ్బందికి సమాచారం అందించారు. ఇందులోభాగంగా అమ్మఒడి నిర్వాహకులు పద్మనాభనాయుడు శనివారం తమ సిబ్బందితో కలసి ఆసుపత్రికి చేరుకుని వృద్ధురాలికి స్నానం చేయించి కొత్త దుస్తులు తొడిగి అనంతరం ఆశ్రమానికి తీసుకెళ్లారు. వృద్ధురాలికి అన్నం పెట్టి ఆదుకున్న ఏఎస్ఐ రమాదేవిని అమ్మఒడి సిబ్బంది, స్థానికులు అభినందించారు.

పాఠశాలకు, తల్లిదండ్రులకు
మంచిపేరు తీసుకురావాలి
అడిషనల్ ఎస్పీ రాధిక



పాఠశాలలో సమస్యలపై చర్చిస్తున్న అడిషనల్ ఎస్పీ , సబ్‌కలెక్టర్

వాల్మీకిపురం: విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అడిషనల్ ఎస్పీ రాధిక విద్యార్థినులకు సూచించారు. శనివారం ఆమె సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వితో కలసి వాల్మీకిపురం పోలీసులు దత్తత తీసుకున్న మైనార్టీ బాలికల ఉర్దూ గురుకుల పాఠశాలను సందర్శించారు. దాదాపు గంటసేపు విద్యార్థినులతో ఉపాధ్యాయ బృందంతో చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏఎస్పీ రాధిక మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంటు, డార్మిటరి అదనపు గదుల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, క్రీడామైదానం, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహరీగోడ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఐ శ్రీధర్‌నాయుడుకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, తహసీల్దార్ ప్రమీల, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

మండలమీట్‌లో ఎంపీపీ పారిజాత

నిమ్మనపల్లె: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పారిజాత పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పథకాల అమలులో అధికారులు జాప్యం వహించకుండా అర్హులందరికీ న్యాయం చేయాలని పేర్కొన్నారు. అనంతరం అన్ని శాఖల నుంచి అధికారులు వారు నిర్వహిస్తున్న విధివిధానాలు, పథకాలపై సభ్యులకు తెలిపారు. తహసీల్దార్ లోకేశ్వరి మాట్లాడుతూ ఎస్సీలకు ప్రభుత్వం భూములు కొనుగోలు చేస్తోందన్నారు. భూమి లేని నిరుపేదలు కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేగంగా జరుగుతున్నాయని మెలిగిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని పీఆర్‌ఏఈ నిసార్‌అహ్మద్ తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరును సర్పంచ్ లకు సమాచారం ఇవ్వకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని తవళం సర్పంచ్ రెడ్డెప్ప ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిదారులకు అందలేదని ఆరోపించారు. మరికొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా ఉన్నాయని ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటికి ఎంపీడీవో గంగయ్య, ఎంపీపీ పారిజాత, అధికారులు సమాధానమిచ్చారు. అధికారులు చొరవతోనే మండలాభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరూ పథకాల అమలులో బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సుధాకర్‌రావు, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ లు శ్రీరాములు, రమణ, వెంకటరమణ, పద్మావతమ్మ, నారాయణమ్మ, నాగరాజ, ఎంపీటీసీలు నాగరాజనాయుడు, చంద్రశేఖర్, హజారామ్‌బీ, ఆదెమ్మ, నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



పథకాల జాప్యంపై ఎంపీడీవోను అడుగుతున్న ప్రజాప్రతినిధులు

సీఎం బెదిరించినప్పుడు..
ప్రజాస్వామ్యం ఏమైంది
ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి



మదనపల్లె రూరల్: అసెంబ్లీలో స్పీకర్ సాక్షిగా ప్రతిపక్ష ఎమ్మెల్యేల అంతుచూస్తానని సీఎం చంద్రబాబునాయుడు బెదిరించినప్పుడు ప్రజాస్వామ్యం ఏమైందని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిమాట్లాడారు. రాష్ట్రంలో అవినీతిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, ఆగడాలను ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి విమర్శిస్తే..దాన్ని టీడీపీ కార్యకర్తలు గోరంతలలను కొండంతలుగా చేసి చూపుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆయనను ఏమి చేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అవినీతి దిష్టిబొమ్మలను టీడీపీ కార్యకర్తలు దహనం చేయాలన్నారు. విలువలతో కూడిన వైసీపీని విమర్శిస్తే ఊరుకోమన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపుపాలన నడుస్తోందని, నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి ప్రజలే తగిన బుద్ధిచెబుతారన్నారు. సమావేశంలో రామసముద్రం జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మస్తాన్ రెడ్డి, రఫీక్‌అహ్మద్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్ఆర్	గౌతమ్‌నంద
ఎంఎస్ఆర్	నాకు నేనే
సిద్ధార్థ	శమంతకమణి
మినీసిద్ధార్థ	డాక్టర్ చక్రవర్తి
శ్రీకృష్ణ	నిన్ను కోరి
సాయిచిత్ర	గౌతమ్‌నంద
రవి	డీజే దువ్వాడ జగన్నాథమ్
సునిల్	ఫిదా



ఏటీఎంను ప్రారంభించిన అమాస

కార్వేటినగరం: కార్వేటినగరంలోని సహకార కేంద్ర బ్యాంకు వద్ద నూతనంగా ఏటీఎం కేంద్రాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి శనివారం ఉదయం ప్రారంభించారు. ఏటీఎం వల్ల వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ నాగరాజురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, మేనేజర్ మామున్నీ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వధ

పుత్తూరు: ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్యోధన, దుశ్శాసన వధ ఘట్టం ప్రేక్షకులను అలరించింది. మహాభారత యుద్ధం అనంతరం మడుగులో దాక్కున్న దుర్యోధనుడిని, దుశ్శాసనుడిని భీముడు సంహరించే ఘట్టాన్ని రసవత్తరంగా ప్రదర్శించారు. సంహరణ దృశ్యాన్ని వేలాది మంది తిలకించారు. అనంతరం సాయంత్రం పాండవులు విజయ దరహాసంతో మహా రథోత్సవంతో వైభవంగా ఊరేగారు.



దుర్యోధన దుశ్శాసన వధ ఘట్టం



రథోత్సవంలో అపశృతి

పుత్తూరురూరల్: పుత్తూరు పట్టణంలో జరుగుతున్న ద్రౌపదీదేవి ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం రథోత్సవంలో ఓ మహిళా కానిస్టేబుల్‌కు కాలు విరిగింది. పుత్తూరు షీటీం విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శైలజ రథం ఊరేగింపులో బందోబస్తు డ్యూటీ నిర్వహిస్తోంది. పాత పోస్టాఫీసు కార్యాలయం వద్ద జనసందోహం అధికం కావడంతో భక్తుల తోపులాటను నివారించుటలో కానిస్టేబుల్ రథం వద్దకు వెళ్లడంతో రథం చక్రం ఆమె కాలుపై ఎక్కి దిగేసింది. దీంతో ఎడమ కాలికి తీవ్రగాయమైంది పుత్తూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ఎస్‌ఐ హనుమంతప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలే లబ్ధిదారులకు వరం : జడ్పీ ఛైర్‌పర్సన్

కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేద లబ్ధిదారులకు వరమని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. శనివారం కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నెలవారీ ఆస్తుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ జనార్దన రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గీర్వాణి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో నిజమైన పేదలకు లబ్ధి అందుతుందన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో పింఛన్ల కోసం రూ.3 కోట్ల 69 లక్షల నగదును పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా 9428 పంట సంజీవిని రైతుల సంక్షేమం కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండు వేలకు పైగా పంట సంజీవిని గుంటల నిర్మాణం చేపట్టడంతో చాలా గుంటల్లో నీళ్లు రావడం సంతోషకరమన్నారు. జీడీ నెల్లూరు టీడీపీ ఇన్ చార్జి హరికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ పక్కా గృహాలు 1289 మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే వాటిని త్వరగా లబ్ధిదారులు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం, ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రవిప్రకాష్ మాట్లాడుతూ చంద్రన్న బీమా వల్ల నియోజకవర్గంలో 122 మందికి రూ. ఐదు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. చంద్రన్న బీమా పథకంలో లబ్ధిదారులుగా ఉండి ప్రమాదంలో మృతి చెందిన వారికి ఐదు లక్షల పథకం వర్తిస్తోందన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల కోసం కార్పొరేషన్ లోన్లు మంజూరు చేస్తుందని, దీంతో నిరుద్యోగులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఎండిపోయిన వేరుశనగ పరిహారం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులను, అధికారుల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి నెల మొదటి శనివారం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీలు జనార్దనరాజు, హరిబాబు, జడ్పీటీసీలు గీత, విజయకుమార్, రుద్రప్పనాయుడు, ఎంపీడీవోలు రాజారావ్, రాజశేఖర్‌రెడ్డి, ఉమావాణి, పార్వతమ్మ, రుక్మిణమ్మ, శైల, తహసీల్దార్లు జరీనా, చందు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ తిరుమలనాథ్, ఆత్మ ఛైర్మన్ నాగేశ్వరరాజు, వైస్ ఎంపీపీ రవి, ఆరు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు రుద్రప్పనాయుడు, హరిబాబునాయుడు, సర్పంచ్ అమరావతి, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

జగన్‌ను అరెస్టు చేయాలంటూ ర్యాలీ



జగన్‌ను అరెస్టు చేయాలంటే టీడీపీ నేతల ర్యాలీలు

కార్వేటినగరం: పదవీ వ్యామోహంతో ప్రతిపక్ష నాయకుడు వైసీపీ అధినేత జగన్ వీధి రౌడీలా వ్యవహరించడం రాష్ట్రానికే అవమానకరమని జీడీ నెల్లూరు టీడీపీ ఇన్ చార్జి హరికృష్ణ అన్నారు. శనివారం వేణుగోపాల స్వామి ఆర్చి నుంచి గాండ్ల మిట్ట వరకు టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబుపై నంద్యాల సభలో జగన్ మాట్లాడిన తీరు అహంభావానికి నిదర్శనమన్నారు. అనంతరం ఎస్‌ఐ శ్రీనివాసరావుకు జగన్ ను అరెస్టు చేయాలంటూ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జనార్ధనరాజు, జడ్పీటీసీలు గీత, విజయకుమార్, రుద్రప్పనాయుడు, వైస్ ఎంపీపీ రవికుమార్, టీడీపీ నాయకులు నాగేశ్వరరాజు, వాసుదేవరెడ్డి, మురళి, బీగాల రమేష్, చెంగల్రాయులు, రవియాదవ్, చందు, సుబ్బరాయులు, ఎంపీటీసీ కర్పగం, రామచంద్రరాజు, కుప్పయ్య, కార్యదర్శి హేమంత్ రెడ్డి, లక్ష్మణరాజు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న జగన్ : టీడీపీ

పుత్తూరు: తన తండ్రి వైఎస్, తాత రాజారెడ్డి వలె వైఎస్ జగన్ హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ భాస్కర్, ఎంపీపీ గంజిమాధవయ్య విమర్శించారు. శనివారం వారు పుత్తూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవ్యాంధ్రను అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంటే పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న సీఎంను కాల్చి చంపాలని పిలుపునివ్వడం ఆయన హత్యారాజకీయాలకు నిదర్శనమన్నారు. ఆయన తండ్రి వైఎస్ సీఎం పదవి కోసం హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టిస్తే తాత రాజారెడ్డి కోడూరులో సున్నపుగనుల కోసం తన యజమానినే హత్య చేయించాడని ఆరోపించారు. చంద్రబాబు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంటే చూసి ఓర్వలేక కాల్చి చంపాలనడం అతని అహంకారానికి నిదర్శనమన్నారు. నేడు సీఎంను కాల్చమన్న వ్యక్తి రేపు ప్రజలు ఓట్లు వేయకపోతే ప్రజలను కూడా కాల్చమంటాడని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ నాయకుడు మాట్లాడని భాషలో జగన్ మాట్లాడడం తగదన్నారు. ఇదే విధంగా మాట్లాడితే ప్రజలే తగిన శాస్తి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు గణేష్, కరుణ, జడ్పీటీసీ భూపాల్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సుదర్శనం, మోహన్ , కౌన్సిలర్లు రాజశేఖర్‌వర్మ, వెంకటేష్, గోపి ఆచారి, గోవర్ధన్ , ప్రసాద్‌నాయుడు, ఆనంద్, జేబీ కమిటీ సభ్యులు అమరనాథ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

15 వరకు ఐటీఐ దరఖాస్తులు

కార్వేటినగరం: ఐటీఐలో ప్రవేశానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్వేటినగరం ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస మోహన్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డ్రెస్ మేకింగ్, కంప్యూటర్స్ కోర్సుల్లో చేరదలచుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ 17వ తేదీ ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

బావిలో పడ్డ దుప్పిని రక్షించిన స్థానికులు



కార్వేటినగరం: కార్వేటినగరం సమీపంలోని రైతు తారాసింగ్ వ్యవసాయ బావిలో శుక్రవారం రాత్రి దుప్పి పడింది. శనివారం ఉదయం తారాసింగ్ బావిలో పడిన దుప్పిని గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పక్కనే ఉన్న స్థానికులు బావిలో ఉన్న దుప్పిని తాళ్లతో కట్టి బయటకు తీశారు. అనంతరం ప్రథమ చికిత్స నిర్వహించి సమీపంలో కుప్పానిగుంట అటవీ ప్రాంతంలో వదిలినట్లు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కుమారస్వామి తెలిపారు.

బెల్టు షాపుల భరతం పడతాం

నారాయణవనం: స్వయం సహాయక మహిళా సంఘాల మహిళల తోడ్పాటు ఉంటేనే బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించగలమని తుంబూరు సర్పంచ్ పరంధామయ్య అన్నారు. మండలంలోని తుంబూరులో శనివారం బెల్టుషాపు నిర్మూలనపై స్వయం సహాయక బృందాల మహిళలతో ఎక్సైజ్ శాఖ వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపు నిర్మూలన మహిళల వల్లే సాధ్యమవుతుందన్నారు. ఎక్సైజ్‌శాఖ ఎస్‌ఐ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. బెల్టుషాపులు నిర్వహణ చట్టపరంగా నేరమని అలాంటి వారికి కఠిన శిక్ష పడుతుందని, దీంతో పాటు పది వేల రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల కోశాధికారి రాజారమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సిబ్బంది చంద్రశేఖర్ పాల్గొన్నారు.



బెల్టుషాపు నిర్మూలన చేస్తామంటూ గుడి వద్ద ప్రమాణం చేస్తున్న మహిళలు

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	నవమన్మథ
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

ఎర్రావారిపాళెం: వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్, ఎర్రావారిపాళెం ఎస్ఐ గోపి అన్నారు. వారు శనివారం ఎర్రావారిపాళెం మండలంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించాలని, అలాగే కారులో ప్రయాణించేవారు సీటుబెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగంగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు.

పేదలకు ఉచితంగా న్యాయ సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సురేష్‌బాబు

ఎర్రావారిపాళెం: సమాజంలో పేదలు తమకు అన్యాయం జరిగినప్పుడూ ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని అదనపు జూనియర్ సివిల్ జడ్జి సురేష్‌బాబు అన్నారు. ఎర్రావారిపాళెంలో కస్తూర్బా పాఠశాల, చింతగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ పేదలు తమకు జరుగుతున్న అన్యాయాలను కోర్టు ద్వారా పరిష్కరించుకునేందుకు ఉచిత న్యాయ సేవలు పొందడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు పడుపు వృత్తిలో ఉన్న దీనజనులకు న్యాయం అందేందుకు రాజ్యాంగం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2007 చట్టం ప్రకారం వృద్ధ తల్లిదండ్రులను, వారి పిల్లలు తప్పక పోషించాలన్నారు. లేని పక్షంలో ఆ వృద్ధులు తమ పిల్లల నుంచి భరణం పొందే వెసులుబాటు చట్టం కల్పించిందన్నారు. సమావేశంలో ఎస్ఐ గోపి, ఆర్ఐ జానకిరాం, సర్పంచు లోకేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై కేసు నమోదు చేయాలి



జగన్‌పై ఫిర్యాదు చేస్తున్న ఇక్బాల్ తదితరులు

కలకడ: ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నేత జగన్‌పై కేసు నమోదు చేయాలని టీడీపీ నాయకులు అన్నారు. కలకడలో శనివారం టీడీపీ నాయకులు, జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్‌పై కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇక్బాల్, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణనాయుడు, నిజాముద్దీన్, శ్రీనివాసులు, ప్రత్యేక ఆహ్వానితుడు కాంతారావు, సర్పంచులు జనార్ధన్‌నాయుడు, హరిబాబుచౌదరి, రంగమ్మ, ఎంపీటీసీలు ఈశ్వరయ్య, నాయకులు కోట వెంకటరమణనాయుడు, కారపాకుల భాస్కరనాయుడు, వెంకట్రామయ్యచౌదరి, రెడ్డప్పనాయుడు, శ్రీనివాసులు నాయుడు, శేఖర్‌నాయుడు, నాగరాజు, సయ్యద్‌సాబ్, సలీమ్, హుస్సేన్‌సాహెబ్, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు శివప్రసాద్‌నాయుడు, చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

ముమ్మరంగా దోమల నివారణ చర్యలు

పీలేరు: పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో దోమల నివారణ చర్యలను ముమ్మరం చేశారు. సర్పంచు ఏఎస్ హుమయూన్ శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కామాటంపల్లె, అయ్యప్పరెడ్డికాలనీ, శ్రీనివాసనగర్, ఎర్రంరెడ్డిగుట్ట, అజంతారోడ్డు తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ పంచాయతీలోని అన్ని వీధుల్లో ఫాగింగ్ చర్యలు చేపట్టి దోమల వ్యాప్తిని అరికట్టడం జరుగుతుందన్నారు. అయితే ప్రజలు కూడా దోమల నివారణను సమిష్టి బాధ్యతగా భావించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆదాయం కల్పనే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా గ్రంథాలయాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు

కలకడ: ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేల ఆదాయం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు అన్నారు. శనివారం కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఆస్తుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.16వేల కోట్లు ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 134 సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. పట్టిసీమ ద్వారా నదులను అనుసంధానం చేసి బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఇక్బాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పాలనలో పారదర్శకత కోసం ఆస్తుల పంపిణీ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపిచంద్ మాట్లాడుతూ వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ.15.44కోట్లు ఆస్తులు పంపిణీ చేశామన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ పథకాలను అందజేశారు. ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ సభ్యుడు తిరుపతినాయుడు, ఉద్యానవనశాఖ ఏడీ సుభాషిణి, హౌసింగ్ డీఈ చంద్రశేఖర్‌బాబు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, నియోజకవర్గ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తల్లిపాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త స్వర్ణ

కలికిరి/భాకరాపేట/కేవీపల్లె: తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త స్వర్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆమె స్థానిక ఏఎస్‌ఆర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలోని బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ● కేవీపల్లెలో తల్లిపాలతోనే పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల అన్నారు. శనివారం కేవీపల్లెలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార విలువలపై తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, రమణమ్మ, రంజిత, సోంల్లీ, చంద్రావతి, నాగసులోచన, సుగుణ తదితరులు పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలు, గర్భిణులకు వైద్యాధికారి పావనిగౌరి తల్లిపాలు విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో బీపీఎంవో దామోదర్‌నాయుడు, సీహెచ్‌వో లక్ష్మీకాంతమ్మ, హెచ్‌ఈ కిరణ్‌కుమార్, సూపర్‌వైజర్ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదు: పెద్దిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కల్లూరు: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పులిచెర్లలో నియోజకవర్గ స్థాయి నెలవారి ఆస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీల్లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో అనర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు హామీలు ఇచ్చినా అవి ఇంతవరకు నెరవేరలేదని, హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మైనారిటీలపై సీఎంకు కపటప్రేమ తప్ప సంక్షేమ ధ్యాస లేదని అన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ నెలవారీ ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో వివిధ పథకాల ద్వారా 5594మందికి రూ.17.47కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీధర్, పుంగనూరు జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, సీఎస్ డైరెక్టర్ ప్రసాద్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు లెక్కల ధనుంజయనాయుడు, సర్పంచు రాణి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



మొక్కలు నాటుతున్న అటవీశాఖాధికారులు

భాకరాపేట: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని భాకరాపేట ఫారెస్టు రేంజర్ రఘునాథ అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రాణులకు జీవనాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి వాటిని రక్షించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామకృష్ణనాయుడు, ఎఫ్‌ఎస్‌వో నాగరాజ, ఎఫ్‌బీవోలు తులసయ్య, జాన్ శామ్యూల్, ఏబీవో చెంగల్రాయులు, పీడీ గణేష్‌కుమార్, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పండుగ

పీలేరు: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు. ప్రిన్సిపాల్ గాయత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించేందుకు పాఠశాలలో రాఖీ పండుగ నిర్వహించామన్నారు. అలాగే విద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాఖీలు కడుతున్న చిన్నారులు

రాహుల్‌గాంధీపై దాడి అమానుషం

పీలేరు/రొంపిచెర్ల: ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై దాడి చేయడం అమానుషమని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అమృతతేజ ఖండించారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపై గుజరాత్‌లో దాడి జరగడాన్ని పరిశీలిస్తే దేశంలో విచ్ఛిన్నకర శక్తులు ఏ రీతిలో పెట్రేగిపోతున్నాయో స్పష్టం అవుతుందన్నారు. బడుగు బలహీన, దళిత, మైనారిటీ వర్గాల శ్రేయస్సు కోసం పని చేస్తున్న నాయకులకు బీజేపీ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని అన్నారు. గోసంరక్షణ పేరుతో ముస్లిం, దళితులపై జరుగుతున్న దాడులు ఇందుకు నిదర్శనమన్నారు. సమావేశంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు సయ్యద్, ఇమ్రాన్, అశోక్‌నాయుడు, కిరణ్, అఖిల్, మోహన్, సుబ్బులు పాల్గొన్నారు. ● రొంపిచెర్లలో జరిగిన సమావేశంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు వసీంఅక్రమ్ మాట్లాడుతూ గుజరాత్‌లో వరద బాధితుల సహాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు వెళ్లిన రాహుల్‌గాంధీ వాహనంపై రాళ్ల దాడి జరగడం హిట్లర్ పాలనను తలపిస్తోందని అన్నారు. కేంద్రంలో రాక్షసపాలన సాగుతోందని, దేశంలో దళితులు, మైనారిటీలకే కాకుండా జాతీయల నేతలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సమావేశంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు బావాజీ, గోపాల్, రాజు, రవి పాల్గొన్నారు.

గిరిజన సభను విజయవంతం చేయండి

కలకడ: రాష్ట్ర గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 9న మదనపల్లెలో జరిగే ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఆర్‌జీఎస్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డిశేఖర్ కోరారు. శనివారం స్థానిక ఎస్టీ కాలనీలో జరిగిన పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం గిరిజనులు ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌జీఎస్ నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	దర్శకుడు
అజంతా	గౌతమ్‌నంద

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ఏర్పేడు: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రగతి స్వచ్ఛంధ సంస్థ మండల కన్వీనర్ రామ్మూర్తి పిలుపునిచ్చారు. శనివారం సంస్థ ఆధ్వర్యంలో మండలం లోని చిందేపల్లె, పల్లంపేట, నచ్చునేరి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చాలామంది పిల్లలు బడి బయట ఉన్నారన్నారు. ముఖ్యంగా ఎస్సీల పిల్లలు వేరుశనగ ఒబ్బిళ్లకు కూలీలుగా వెళుతున్నారన్నారు. పిల్లలను పనులకు పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో చిందేపల్లెకు చెందిన నలుగురు పిల్లలు దుర్గిపేరి ధర్మారెడ్డి వద్ద పనులు చేస్తుండగా గుర్తించారు. ధర్మారెడ్డికి కౌన్సెలింగ్ ఇచ్చి, బాలల హక్కుల గురించి వివరించారు. పనులు చేస్తున్న నలుగురు పిల్లలనూ సోమవారం నుంచి బడికి పంపే ఏర్పాట్లు చేశారు.

జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు : ఎమ్మెల్యే ఆదిత్య




బీఎన్ కండ్రిగ, తొట్టంబేడులో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రతిపక్ష వైసీపీ నేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిత్య పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల సభలో చంద్రబాబును ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఎన్ కండ్రిగలో టీడీపీ నేతలు ఆందోళన చేపట్టారు. జగన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ తన హోదాను విస్మరించి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర నాయుడు, ఎంపీపీ ఇందిర, నాయకులు రమేష్‌యాదవ్, రమేష్‌బాబు, పెంచలయ్య, మహేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: ప్రతిపక్ష నేత జగన్ తన తీరు మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షుడు మురళీ నాయుడు హెచ్చరించారు. సీఎంపై జగన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగన్ దిష్టిబొమ్మను టీడీపీ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు నాయుడు,భాస్కర్ నాయుడు, వేణు, దాము, బాలాజీరెడ్డి, గంగాధర్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మేలు చేయడమే సీఎం లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిత్య

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మేలు చేకూర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిత్య తెలిపారు. శనివారం ఆయన బీఎన్ కండ్రిగ ఎంపీపీ కార్యాలయంలో ఆస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల లబ్ధిదారులకు రూ.18 కోట్ల ఆస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో భాగంగా సీఎం ఆదేశాల మేరకు ప్రతి నెలా మొదటి వారంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలకు ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులు, టీడీపీ కార్యకర్తలను కోరారు.

ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ కూర్మానాథ్, మేదర ఫెడరేషన్ చైర్మన్ సుందరయ్య, ఎంపీపీలు ఇందిర, మస్తాన్ , జీవమ్మ, జడ్పీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర నాయుడు, సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎంపీడీవో నరసింహమూర్తి, నియోజకవర్గంలోని అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



పాతవీరాపురం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

ఏర్పేడు: తల్లి ముర్రుపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ అంగన్ వాడీ సూపర్‌వైజర్ అనసూయమ్మ పేర్కొన్నారు. శనివారం ఆమె మండలంలోని పాతవీరాపురం అంగన్ వాడీ కార్యకర్తలతో కలసి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలతో మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు 6 నెలలు పాలు ఇస్తూ తరువాత అనుబంధ పోషకాహారాన్ని 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో కలిపి కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త మునీశ్వరి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: స్థానిక అంగన్ వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. గ్రామంలో తల్లిపాల విశిష్టతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.బసవయ్య పాళెం కార్యకర్త జలజ,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథంపై అర్జునుడి ఉత్సవవిగ్రహం

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి ఆలయంలో జరుగుతున్న తిరునాళ్లలో భాగంగా శనివారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, మహాదీపారాధనలు చేశారు. అనంతరం అర్జునుడి ఉత్సవ విగ్రహాన్ని ముస్తాబు చేసి మంగళవాయిద్యాలు, కోలాటాల మధ్య రథోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు. అంతకు ముందు అలుగు కుండలతో ఆలయంలో అలుగోత్సవం నిర్వహించారు. చేనేత సంఘం సభ్యులు భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అదుపు తప్పి కారు బోల్తా : ఒకరికి గాయాలు



కారులో కాళ్ళు ఇరుక్కుపోయిన రూపేష్

ఏర్పేడు: అదుపు తప్పి ఓ కారు బోల్తా పడిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. చిత్తూరుకు చెందిన త్యాగరాజు (51),రూపేష్ (18) సొంత పనుల నిమిత్తం చిత్తూరు నుంచి వెంకటగిరికి కారులో బయలు దేరారు. మార్గమధ్యంలో కారు అదుపుతప్పి ఏర్పేడు-వెంకటగిరి మధ్య చింతలపాళెం టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న కల్వర్టును ఢీకొంది. దీంతో కారు 60 మీటర్ల దూరంలో పడి నుజ్జునుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న త్యాగరాజు, డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. అయితే రూపేష్ రెండు కాళ్ళూ కారులో ఇరుక్కుపోయాయి. 108 సిబ్బంది రాజారెడ్డి, ప్రసాద్ రూపేష్‌ను బయటకు తీసి తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోండి

కేవీబీపురం: స్థానిక ప్రభుత్వ ఫిజియో థెరపీ కేంద్రంలో అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి హేమలత తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె స్థానిక కేంద్రంలో అంగవైకల్యం ఉన్న చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు అందజేశారు. పిల్లలకు పుట్టకతో వచ్చిన వంకర్లను ఫిజియోథెరపీ ద్వారా సరిచేయవచ్చని తెలిపారు.

నీరు-ప్రగతి పనులు త్వరగా పూర్తి చేయాలి



చెక్‌డ్యాం పనులు పరిశీలిస్తున్న అధికారులు

కేవీబీపురం: మండలంలో మంజూరైన నీరు-ప్రగతి పనులు త్వరగా పూర్తి చేయాలని ఏఈ బాబు సూచించారు. శనివారం ఆయన నీరు-ప్రగతి పనుల్లో భాగంగా మండలంలోని సూరమాల, బ్రాహ్మణపల్లె, కళత్తూరు, ఎస్ఎన్ కండ్రిగ, ఆరె గ్రామాల్లో జరుగుతున్న కలుజు, తూము పనులను పరిశీలించారు. మండలంలో మొత్తం 69 పనులు మంజూరు కాగా, ఇప్పటికే 20 పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు.

అభివృద్ధిలో భాగస్వాములవుదాం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు

తొట్టంబేడు: మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులూ సమన్వయంతో కృషి చేయాలని తహసీల్దారు యుగంధర్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోలమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు, ఇన్ ఛార్జి ఎంపీడీవో అలీ అన్నిశాఖల అధికారులతో ప్రజా సమస్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అనసూయమ్మ, వైస్ ఎంపీపీ ధనమ్మ, అధికారులు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిత్య

బుచ్చినాయుడుకండ్రిగ:తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని పలువురు ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎంపీపీ ఇందిర అధ్యక్షతన స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమావేశానికి ఎమ్మెల్యే ఆదిత్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీర్పాకోట, కంచనపుత్తూరు, వీఎస్‌పురం, ఆలత్తూరు, చిన్నయ్యగుంట, ఆర్.అనంతపురం, కుక్కంబాకం పంచాయతీల సర్పంచ్ లు తాగునీటి సమస్యను సభ ముందుకు తెచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ తాగునీటి సమస్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల ఎంపీటీసీలతో ఎమ్మెల్యే సమావేశమై గత నెలలో ఎంపీపీ, ఎంపీడీవో తీరుకు నిరసనగా ఎంపీటీసీలు మండల మీట్‌ను బహిష్కరించిన విషయంపై మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర నాయుడు, ఎంపీటీసీలతో చర్చించారు. సమస్యలను సావధానంగా పరిష్కరించుకోవాలని వారికి ఎమ్మెల్యే సూచించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

రామసముద్రం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎంఈవో హేమలతను కోరారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎఫ్ మిస్సింగ్ క్రెడిట్స్, ఏపీజీఎల్ఐ సమస్యలు, సర్వీస్ రిజిష్టర్ నమోదు తదితర సమస్యలు నెల కొన్నాయన్నారు. వాట్సాప్‌లో ఫార్మాట్స్ పంపితే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జిరాక్స్ సెంటర్లలో ఫార్మాట్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈవోను ఎస్టీయూ మండల అధ్యక్షుడు కార్యదర్శులు అయూబ్‌ఖాన్, శివశంకర్ పాల్గొన్నారు.

పుంగనూరులో టీడీపీ విజయానికి కృషి చేయండి

జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాని

పుంగనూరు రూరల్: వచ్చే ఎన్నికల్లో పుంగనూరులో తెలుగుదేశం పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలన కంటే నేడు సీఎం చంద్రబాబునాయుడు అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఈ తేడాను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన పంటసంజీవిని, చెట్టు-నీరు. ప్రగతి చెట్టు, రుణమాఫీ, రేషన్‌కార్డులు, పింఛన్ తదితర కార్యక్రమాలను కరపత్రాలను విడుదల చేసి ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు వారికి వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పుంగనూరు, పీలేరు, గంగాధరనెల్లూరు నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించానని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి 100మందికి ఒక బూత్ కమిటీ మెంబర్‌ను నియమించాలని, అలస్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఎవరో వచ్చి పార్టీని ముందుకు తీసుకెళ్లతారని, నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడనవసరం లేదని, ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీని ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు ప్రతి నెలా మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న పనులపై సమీక్షించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, కౌన్సిలర్లు శ్రీకాంత్ గీతమ్మ, మంజుల, నాయకులు ప్రదీప్‌రాజు, ఖలీల్, నాగరాజయాదవ్, సుబ్బరాయప్ప, శంకర్‌శర్మ, మధుసూదన్‌రాయల్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం



జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

పుంగనూరు రూరల్: సీఎం చంద్రబాబునాయుడుపై జగన్మోహన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల నంద్యాల సభలో ప్రతిపక్షనేత నోటికి వచ్చిన విధంగా మాట్లాడటం తగదన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వైసీపీకి అధికారం కట్టబెడితే ప్రజలు రోడ్డుపై తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ అధికారులపై తిరగబడి వారిని బెదించడం వైసీపీ నేతలకు అలవాటేనని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంపీటీసీ కేశవరెడ్డి, నాగరాజ యాదవ్, ఖలీల్, సుబ్బరాయప్ప, మధుసూదన్‌రాయల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దాణా దుకాణం ప్రారంభం



దాణా పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ రామచంద్రారెడ్డి

రామసముద్రం: మండలంలోని నడింపల్లెలో దాణా దుకాణాన్ని జడ్పీటీసీ సభ్యుడు సీహెచ్.రామచంద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీమాస్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అనుకూలంగా గ్రామంలో దుకాణం ఏర్పాటు చేయడంతో పాటు ధరలు ప్రభుత్వ నిర్ణయించిన మేరకే ఉంటాయని వివరించారు. అనంతరం రైతులకు దాణా బస్తాలు అందజేశారు. గ్రామంలో దుకాణం ఉండటం వల్ల రైతులకు అదనపు ఖర్చులు తగ్గుతాయన్నారు. ఏపీ మాస్ పీవో ప్రహ్లాద మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రైతూ పాడి ఆవులతో జీవనం సాగిస్తున్నారని, అందువల్ల నడింపల్లెకు చెందిన పాడి రైతు శ్రీరాములు ద్వారా దాణా దుకాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ మాస్ సిబ్బంది ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

నేడు కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

రొంపిచెర్ల: కార్మిక సంక్షేమ పథకాలపై రొంపిచెర్లలో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు సర్పంచు సిరాజ్‌వున్నీసా తెలిపారు. డిప్యూటీ కమిషనర్ విద్యాసాగర్, అసిస్టెంట్ కమిషనర్ శరవన్ కుమార్, ఈఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ రజనీకాంత్ పాల్గొంటారని, సమావేశానికి హాజరయ్యే కార్మికులు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు తీసుకురావాలని అన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఫిదా
తాజ్‌మహల్	గౌతమ్‌నంద
గోకుల్	దర్శకుడు
ఎంఎస్ఆర్	నక్షత్రం

రాజనాల బండపై సత్యప్రమాణాలు



ప్రమాణాలు చేయడానికి వచ్చిన భక్తులు

చౌడేపల్లె: సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండపై మూడు గ్రామాల ప్రజలు వివిధ రకాల చోరీలపై శనివారం ప్రమాణం చేశారు. చౌడేపల్లె మండలంలోని పరిదొన పంచాయతీ మడుకూరుకు చెందిన జ్యోతి ఇంట్లో బంగారు నగలు చోరీకి గురయ్యాయి. సోమల మండలం రామకృష్ణాపురం గ్రామస్తుడు శంకరప్ప నాయుడికి చెందిన వరి గడ్డి 10రోజుల క్రితం దగ్ధమైంది. ఈ ఘటనల్లో గ్రామపెద్దల చేత పంచాయితీలు పెట్టినా ప్రయోజనం లేకపోవడంతో అనుమానితుల చేత రాజనాలబండపై ప్రమాణం చేయించారు. అలాగే బైకూరుకు చెందిన శ్రీనివాసులు ఇంట్లో బంగారు నగలు చోరీ జరగడంతో బంధువులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ రాజనాలబండపై ప్రమాణాలు చేస్తే చోరీ జరిగిన వస్తువులు బయటపడటం, లేదా చోరీకి పాల్పడిన వారికి ఏదో ఒక రూపంలో నష్టం జరుగుతుందన్నారు.

అమ్మఒడికి అనాథ వృద్ధురాలు



అమ్మఒడి నిర్వాహకులకు వృద్ధురాలిని అప్పగిస్తున్న హెచ్‌ఎం నందకుమార్

రామసముద్రం: ఓ అనాథ వృద్ధురాలిని శనివారం అమ్మ ఒడి అక్కున చేర్చుకుంది. రెండు రోజుల క్రితం ఎక్కడి నుంచో గుర్తు తెలియని వృద్ధురాలు రామసముద్రం మండలం మట్లవారిపల్లెకు చేరుకుంది. రాత్రి వేళ గ్రామంలో తచ్చాడుతుండగా స్థానికులు రెడ్డెమ్మ, సుధాకర్, అఫ్రోజ్ ఆమెను చేరదీశారు. తన పేరు ఉమాదేవి అని మదనపల్లె గవర్నమెంటు ఆసుపత్రి ఎదురుగా అమ్మినేని వీధి అని చెబుతోంది. దీంతో మట్లవారిపల్లె హెచ్‌ఎం నందకుమార్ ద్వారా గ్రామస్తులు చిత్తూరు అమ్మఒడికి సమాచారమిచ్చారు. అమ్మఒడి వ్యవస్థాపకుడు పద్మనాభనాయుడు మట్లవారిపల్లెకు చేరుకుని వృద్ధ మహిళను చిత్తూరుకు తీసుకెళ్లారు.

ఆటో బోల్తా: ఏడుగురికి గాయాలు

సోమల: మండలంలోని సూరయ్యగారిపల్లె సమీపంలో ఆటో బోల్తాపడిన ఘటనలో ఏడుగురికి తీవ్రగాయా లైనట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన కథనం మేరకు... శనివారం సాయంత్రం ఎం.వడ్డిపల్లె, పొదల గుంట్లపల్లెకు చెందిన 12మంది సదుం నుంచి స్వగ్రామా నికి వెళ్లేందుకు ఆటోలో బయలుదేరారు. సూరయ్యగారి పల్లె సమీపంలో గొర్రెలగుట్ట వద్ద ఆటో అదుపుతప్పింది బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎం.వడ్డిపల్లెకు చెందిన భారతి(30), పాపులమ్మ (59), దేవిక(55), వెంకటరమణ (54), భారతమ్మ(45), రత్నమ్మ(40), సావిత్రమ్మ(55) గాయపడ్డారు. క్షతగాత్రులను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కళ్లెదుటే ప్రాణాలు పోతుంటే కలిచివేసింది



పుంగనూరు: ప్రమాదం జరిగి కళ్లెదుటే ప్రాణాలు పోతుంటే మనస్సు కలిచివేసింది. శనివారం ఉదయం కంటైనర్ లారీ ఈడిగపల్లె దర్గా వద్ద టెంపో ట్రావెల్‌ను ఢీకొనడంతో పెద్దగా శబ్దం వచ్చింది. సమీపంలో డాబా వద్ద ఉన్న తాను వెంటనే అక్కడికి వెళ్లగా యాతాలవంక విద్యార్థులు పాఠశాలకెళ్లడానికి బస్సు కోసం ఉండగా శబ్దానికి వారు కూడా పరుగులు తీశారు. ఐదు నిమిషాల్లోనే బస్సు రాగా పుంగనూరు సర్వేయర్ శ్రీనివాసులు, ప్రయాణికులు, గ్రామస్తులు అక్కడకొచ్చారు. దిక్కూమొక్కూ లేకుండా వాహనంలో చెల్లాచెదురుగా పడివున్న వారిని కాపాడాలని ఎంత ప్రయత్నించినా డోర్‌లు తెరుచుకోకపోవడంతో గడ్డపార్లతో పగులగొట్టి వారిని బయటకు తీశాం. తమతోపాటు పుంగనూరు సీఐ, ఎస్ఐలు కూడా కాపాడేందుకు ప్రయత్నించారు. దేశంగాని దేశానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో దారుణంగా చనిపోవడం, బాగా చదువుకుని మనదేశం చూడాలని వచ్చిన వారు గాయపడటం చాలా బాధగా ఉంది. మృతదేహాలను పుంగనూరు సన్నీ అంజుమన్ అంబులెన్స్ ఆసుపత్రికి చేర్చింది. కలెక్టర్, ఎస్పీలు రావడంతో కార్యక్రమాలన్నీ త్వరగా పూర్తైయ్యాయి. ప్రమాద మలుపును ఇకనైనా అధికారులు విస్తరణ పనులు చేస్తే ప్రమాదాలు జరగవు. **- ప్రత్యక్ష సాక్షి రవి, ఈడిగపల్లె**



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని







స్పెయిన్ దేశస్తుల నుంచి ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ హరిప్రసాద్ - ప్రమాదంలో గాయపడిన విదేశీ మహిళ -గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం